UNIVERSAL
LIBRARY
OU_204958
UNIVERSAL
LIBRARY

P—390—29-4-72—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

l No. T8/T27Y Accession No. T2287

thor [illegible]

le [illegible] 1930

his book should be returned on or before the date last marked belo

Student @ Rs 10 1 087

శ్రీరస్తు.

యయాతి చరిత్రము,

పొన్నికంటి తె

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1930

All Rights Reserved.

పీఠిక.

యయాతిచరిత్రము, అచ్చతెనుఁగు గ్రంథములలో మొదటిది యని యిందలి

క. "మున్నెవ్వరు నొడువని యీ, తెన్నిడి కడుమీఱి యచ్చతెనుఁగుఁ గబ్బం
బెన్నికమీఱఁగఁ జెప్పిన, నిన్నుం బొగడంగఁగలఁడె నెలతాల్పయనన్."

అను 1 ఆ. 11 పద్యము తెల్పుచున్నది. దీనిని రచించిన కవి పొన్నికంటి తెలగనార్యుఁడు, తండ్రిపేరు భావనామాత్యుఁడు, నని గ్రంథముగద్య చెప్పుచున్నది. కాని, సూత్ర గోత్రములు చెప్పటలేదు. నియోగిబ్రాహ్మణుఁడు, ఆపస్తంబ సూత్రుఁడు నని కం. వీరేశలింగముపంతులుగారు వ్రాయుట కాధారము కనఁబడదు. తాను తెలగనార్యుఁడు, తండ్రి భావ నామాత్యుఁడునఁట. ఇట్లు పూర్వకవులలోఁ గొందఱు వ్రాసికొనియున్నారు. ఈకవి తనగ్రంథమును అమీర్ఖానుఁ డను మహమ్మదీయప్రభువున కంకితముచేసెను. ఈయమీర్ఖానునకుఁ బతియైన మల్కిభరామునకు అద్దంకి గంగాధరకవి తన తపతీసంవరణోపాఖ్యానమును గృతియిచ్చెను. మల్కిభరాము ప్రభుత్వములో నమీనుఖానువంశస్థులు మూఁడుతరముల నుండి యుద్యోగులుగానున్నారఁట. (చూ. 1 ఆ 68 పద్యము) తెలగనార్యుఁడు యయాతిచరిత్రముకథ ప్రారంభించి యచ్చ తెనుంగుగ వ్రాయుచుండ నదితెలిసికొని యమీనుఖాను మఱింగంటి యప్పనగారిం బంపి చెప్పించి తనకుఁ గృతియిచ్చు నట్లు చేసికొనియెనని

మ. "తనకున్నిచ్చలు మ్రొక్కువారిని సిరుల్ దైవాఱఁగాఁ జల్లచూ
పున నెల్లప్పుడుఁ జూచి మన్నఁగల పెన్ప్రోడన్ మఱింగంటి య
ప్పనగారిన్ మదిలోనిమాట దెలియం బాటించుచుం గాంచినన్
గని యామేటి తలాం పెఱింగి పొసఁగంగా నన్ను మన్నించుచున్ (1-9)

ఆ. పిలిచి పొన్నిగంటి తెలగన్న నీ చేయు,నచ్చ తెనుఁగుఁగబ్బ మన్నియెడల
మించి వెలయఁగా నమీనుఖానున కిచ్చి, పుడమిలోన సిరులఁబొగడుగనుము.
(1-10)

అనుపద్యములవలనఁ దెలియవచ్చుచున్నది. తెలగన్నకుఁ బరిచయముగల యమీనుఖానుకొద్ది యుద్యోగియగు అప్పన్నగారే యీకబ్బమును అమీనుఖానునకుఁ గృతియిప్పించి కవికి ధనాదిక మిప్పించియైనయుండవచ్చును. సాధారణముగాఁ గావ్యములన్నియు నిట్లే యంకితమీయఁబడుచుండియుండును.

ఇక్కవి యచ్చతెనుఁగుకవిత్వము, "శ్రుతికటువుగాక మృదువుగాను బొందికగాను నున్నయది. ఇది యచ్చతెనుఁగు ప్రబంధములలో మేలైనదని తోఁచెడిని." అని శ్రీబహుజనపల్లి సీతారామాచార్యులువారు తమశబ్దరత్నాకరములోఁ జెప్పియున్నారు. కం. వీరేశలింగముపంతులుగారు, "ఈకవికిఁ బూర్వమం దెవ్వరునుశుద్ధాంధ్రభాషలో ప్రబంధముచేయుటకు ప్రయత్నించినవారైనను లేదు. ఇట్టిగ్రంథరచన కితఁడు మొట్టమొదటివాఁడే యైనను ఈకవి రచించినయయాతిచరిత్రము సర్వవిధములచేతను కూచిమంచి తిమ్మకవి రచించిన యచ్చతెనుఁగు పుస్తకములకంటె శ్రేష్ఠతరముగా నున్నదని నాయభిప్రాయము" అని వ్రాసిరి. కూచిమంచి తిమ్మకవి యీతెలగన్నగ్రంథమును జూచియే తనరామాయణము ప్రారంభించెను. చూడుఁడు.

క. "తెనుఁగుననను మాఱుపేళ్లిడి, పెనచిన వినఁగూడ దనుచు బిరుదులఁ జేర్లన్
మును వేల్పుబాస వెంబడి,నుని చెదఁ గాదనకుఁడయ్య"(యయా.1ఆ.14ప.)

తే. "ఒనరఁ బేరులు బిరుదులుఁ దెనుఁగుసేయఁ
బోలదని మున్ను పెద్దలు పూని త్రోవ
యిడిరి గావునఁ గూరుపు మిదియు నట్లు." (అచ్చ తెనుఁగు రామాయణము.)

తెలగన్న ను గాంచి రచియించినను దిమ్మకవికవిత్వము వీరేశలింగముపంతులుగారికి శ్రేష్ఠముగాఁ గనఁబడలేదు. కవి యొక్క వాగ్విలాసాతిశయమే ముఖ్యముగాని మొదటికవిత్వము చక్కఁగా నుండదు తర్వాతికవిత్వము చక్కఁగానుండు ననుకొనుటలో సారము లేదు. తెలగన్నయుఁ బూర్వకవులపద్యములు నూహాలు వర్ణనములుం దీసికొని యనేకవిధముల నచ్చ తెనుఁగు చేసికొని తనగ్రంథములోఁ జేర్చుకొనియున్నాఁడు. పింగళిసూరనార్యుఁడు, "రెండర్థంబులపద్య మొక్కటియు నిర్మింపంగ శక్యంబు గాకుండుఁ" ఇత్యాదిగా ద్వ్యర్థికావ్యంబుం గూర్చి చెప్పియుండఁగాఁ దెలగన్న,

"అచ్చతెనుంగుఁబద్య మొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడుచుందు రది యెన్నుచు నేర్పునఁ బొత్తమెల్ల ని
ట్లచ్చతెనుంగునన్నొడువ నందులచంద మెఱుంగువారు నిన్ మెచ్చరె"

అని చెప్పికొనినాఁడు. అనేకపద్యములు పాఠకులకుఁ జదువునపుడు విదితమగునని యిందు వెలుగఁజూపలేదు.

యయాతిచరిత్రమను పేరేగాని కథ యంతయు నిందు లేదు. యయాతివివాహము దేవయాని శర్మిష్ఠలయందు సంతానము గనుట ఇంతవఱకే గ్రంథముగలదు యయాతికి శుక్రశాపాదు లిందుఁ దెల్పలేదు. మిగిలియున్న కథయే యొక్కుడని తోఁచుచున్నది. వేఁటవర్ణనము మనుచరిత్రములోవలె విశేషముగాఁ జేయఁబడియెను. వేఁటలో నొక్క లేడిని దఱుముకొని

యయాతి యొంటిగ జాబాలియాశ్రమమున కేగును. ఆజాబాలి "నీవొక్క మృగమునకై యిట్టియడవులకు రావచ్చునా? పూర్వము శ్రీరాముఁ డెంత మోసపోయినాఁడో యెఱుఁగవా" యని మందలించును.

"నావుడు నయ్యయాతి మదినాటినప్రేముడి ముజ్జగంబులం
బ్రోవఁగఁగావబీరమునఁ బొల్పగు రాముఁడు నట్టిబూమెచే
నేవగ మోసపోయె" (2 ఆ. 58 ప.)

అని రామకథ కొంత తెలిసియుఁ గొంత తెలియనివాని వలె నడుగును. ఇట్లే అనేకపర్యాయములు వేఁటలో వృషపర్వునిపట్టన సమీపమునకు వచ్చుచును, ప్రపంచజ్ఞానములేని వానివలె "అతివ వృషపర్వుఁ డన నెవ్వఁ డతని యనుఁగుఁ గూఁతుపేరేమి" యని (3 ఆ. 50ప) ఘూర్ణిక నడుగును. వృషపర్వుఁడును "కచుఁ డెవ్వఁ డని (3 ఆ. 105 ప) శుక్రు నడుగును. ఇవి యంత సరసముగాఁ గాన్పింపవు ఏది యెట్లున్నను బ్రస్తుతము మనకు యయాతిచరిత్రమువంటి కావ్యము లవసరమై యున్నవి.

ఆంధ్రభాషలో మన కిప్పుడు అచ్చతెనుఁగుఁగబ్బములు యయాతిచరిత్రముగాక కూచిమంచితిమ్మకవి అచ్చతెనుఁగు రామాయణము, నీలాసుందరీపరిణయమును, పాటిబండ పురుషోత్తమకవి కంసవిజయమును, అయ్యనకోట పార్థసారథిసెట్టిగారి సత్యవిజయము, రా. బ. కం. వీరేశలింగముపంతులుగారి శుద్ధాంధ్రభారతసంగ్రహమును, మచ్చ వెంకటకవి శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రము, కం. వీరేశలింగముపంతులుగారి శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచననైషధమును, శ్రీదేవులపల్లినరసింహ

శాస్త్రిగారి శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనసారంగధరచరిత్రమును, దాసు శ్రీరాములుపంతులుగారి శుద్ధాంధ్రశాకుంతలనాటక మును గానఁబడుచున్నవి. పెక్కు లింకను నముద్రితములు గలవు గాని వాని నాదరించువారు తక్కువ.

ఈ తెలగన్నకవిత్వము బహురసవంతమైనది. మనోహార మైనది. పద్యములు చాలవఱకుఁ జదువుచున్నపుడు సాధారణ ముగా నిది శుద్ధాంధ్రమనుమాట కెడములేకుండ ధారాళ ముగా నుండును. ఇందును సామెతలు జాతీయములును సంద ర్భానుసారముగ వాడియున్నాఁడు.

"పిచి ననిచి పూచి కాచి పండిన యమ్మి,న్నురము మేలితోఁట లరసి కాంచు
ముసలివారికైనఁ బసిబిడ్డలకునైనఁ, బండ్లువచ్చునలరుఁ బ్రాయ మొంది." 1-37

ఈరీతివి. 1. 42, 43, 45; 2 ఆ. 75-94, తృతీ. 15-101 పంచ. 14 మొదలగునవి గలవు. కవి యాంధ్రమహాభారతము లోని యయాతిచరిత్రమునుజక్కఁగాఁ జదివియున్నాఁడనుటకు దృష్టాంతములు కలవు. "అనుఁగుఁజెలియఁబోలె నలరుఁదీవియ నూఁది నూతిలో వెడలిచి" మున్నగునవి చూడఁదగును. కొన్ని కొన్ని విశేషములను పుటలయడుగుభాగమునఁ జూపి యున్నాము.

ఔర యవ్వింటికి నబ్బులల్లిబలువింటికిఁ గీలది యేమి గల్గెనో (1 ఆ. 59.) ఇట్టిపద్యమును బాలకు లింకొకగ్రంథము లోఁ జదివియున్నారు. తలంచినంతనే జ్ఞప్తికిరాఁగలదు.

తెలగన్న కవి అమీనుఖాను నొద్దివాఁడు. అమీనుఖాను మల్కిభరాము నొద్దియుద్యోగి. మల్కిభరాము గోలకొండ నవాబులలో మూఁడవవాఁడు. అతఁడు క్రీ. శ. 1550-1581 వఱకు రాజ్యముచేసెను. అమీనుఖానుకుమారుఁడుఫాజిలషా సిరంగరాయలకడ కేగినట్లు గ్రంథములోఁ దెల్పఁబడియున్నది. తిరుమలదేవరాయలకుమారుఁడు శ్రీరంగరాయలు క్రీ. 1574-1585-వ సంవత్సరమువఱకు రాజ్యముచేసినాఁడు. కావున, యుయాతిచరిత్రమును గవి యాకాలములో నెప్పుడో చేసియుండును. "శ్రీరంగరాయలు రాజ్యమునకు వచ్చినతర్వాతను ఇబ్రహీంషామరణము పొందకమునుపును (1574-1581 సం॥ మధ్యకాలమున) రచియింపఁబడినట్లు నిశ్చయముగాఁ దెలియవచ్చుచున్న"దని. వీరేశలింగముపంతులుగారు వ్రాసిరి

స్థాలీపులాకన్యాయమున మే మీగ్రంథముంగూర్చి ముచ్చటించినారము. విశేషములు వేత్తలు గ్రహింతురని యింతతో విరమించుచున్నాము.

ఈగ్రంథమును ముద్రించుటకు మాకు గోదావరిజిల్లా పిఠాపురముడివిజను చెందుర్తిగ్రామములోని క్రొత్తపల్లి గంగయ్యగారువ్రాసికొనిన తాళపత్రగ్రంథమునుండి ఆంధ్రసాహిత్యపరిషద్వారమునవచ్చిన కాగితపుఁబ్రతియుఁ బూర్వము రాజమహేంద్రవరములో ముద్రింపఁబడిన ప్రాఁతయచ్చుపుస్తకమును నాధారములయినవి. అనివార్యములగుతప్పు లక్కడక్కడ ముద్రణములో దొరలినవి. పాఠకులు తప్పొప్పుల పట్టికం జూచి సవరించుకొనఁదగును.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

శ్రీ ర స్తు.

య యా తి చ రి త్ర ము

ప్ర థ మా శ్వా స ము.

చ. సిరులనొసంగుబోఁడి తన చెక్కులు సిబ్బెపుగబ్బిగుబ్బలున్
బరువడి నాల్గుచేతులను బట్టుఁగ నల్వఁ దలంచి కేలుఁదా
మరఁ గుదికిన్ను మాయుటను మాటికి నవ్వెడు వెన్నుఁ
డింపుతోఁ, గనముగఁ బ్రోచుఁగావుత మదిం జెలరేఁగి
యమీనుఖానునిన్. 1

వ. అని యిచ్చం జెలంగు జేజేదొరం దలంచి యచ్చతెనుంగుఁ
గబ్బం బొక్కటి యొనరింపం దలంచి యున్నయెడ. 2

సీ. తెఱగంటిదొరరాల తెగలఁ దీటైనకోట
నిగనిగల్ నలుగడల్ నిండియుండఁ
దమ్ములవిందు రాకొమ్మల దగదగల్
వేలుపుఁబ్రోలిర్లు విరియఁజేయఁ
గొత్తడంబుల కెంపుక్రొత్తడంబులరంగు
నింగికిఁ దోపు వన్నియలు నింపఁ.
గడలి యాసని చిల్వఱేఁడఁతి చాలగడితె
తెలినీటి నేప్రొద్దుఁ గలసియుండ

తే. మిసిమిబంగారుమేడలమీఁదియెడల
నిడినముత్యాలుఁ జెక్కులుఁ దడఁబడంగఁ
దెలియ కెల్లరు వెఱఁగంద నలరు నెప్పుడు
మేలువజ్ర్రగమికొండ గోలకొండ. 3

క. ఆవీడేలున్ సొబగుల
పూవిల్తుఁడు నిచ్చ చాగపుంబులి యనఁగా
దీవులకుఁ బాదుసాలకు
దేవర యిభరాముశాహు తే జడరంగన్. 4

చ. దురమున నోడిపోయి మఱి త్రోవలుగానక మార్తు రెంత
నే,ర్పరు లిభరాముశాహువు తిరం బగునండను జేరి
తోఁటయు, చ్చెరువగుసొమ్ము రంగొమరుచేఁ గడు మ్రొ
క్కులఁ గాంతు రౌఁగదా, వెరవరు లైనవారలకు వింత
యె యాసిరు లెందు నుండినన్. 5

సీ. తెలివిసింగంపుగద్దియల రాతెఱగంటి
దొర యెల్ల మోడ్పుఁజేతులనె కొల్వఁ
బూని యేఁబదియాఱుమానిసినెలవుల
పుడమితేం డ్లాడిగంబులకుఁ జొరఁగ
శీవి మున్నీటిలో దీవు లన్నియు నేలు
మన్నీలు మెట్టుఁదామరల కెరఁగఁ
దనతేజు సుడిగట్టువెనుకచీఁకటి నెల
విరియించు తమ్ములవిందుగాఁగ
తే. వెలయు మలికిభరామునుఁ గొలిచి మనుచుఁ
గలనఁ దనచెయ్యి మీఁదుగాఁ గడిమి మెఱసి

మేలు సిరులందునట్టి యమీనుఖాన
యొడయఁ డొకనాఁడు నిండుపేరోలగమున. 6

చ. పొలఁతుల్ చుట్టలు రాయబారులు దొరల్ ప్రోడల్ చె
లుల్ మన్నె వా, రలు మావంతులు దీవులేలుబలియుల్
రౌతుల్ మొదల్గాఁదనుం, గొలువన్ సంతసమంది కబ్బములు
పేర్కొ వించుఁ బిల్పించి న, న్నలరంగాఁ దనదండ నుంచు
కొని నెయ్యంబొప్ప మన్నించుచున్. 7

క. కలపము చేసిన గంధం
బలఁదించిన వెనుక వన్నియలపచ్చడముల్
పలుమానికములసొమ్ములు
బలుతేజీలిచ్చి కూర్మిస్మై పైఁ బర్వన్. 8

మ. తనకున్నిచ్చలు మ్రొక్కువారిని సిరుల్ దైవాఱఁగాఁ జల్ల
చూపున నెల్లప్పుడుఁ జూచి మస్పగలఁ బెన్ప్రోడన్ మరిం
గటియప్పనగారిన్ మదిలోనిమాట దెలియం బాటించుచుం
గాంచినన్, గని యామేటి తలం పెఱింగి పొసఁగంగా
నన్ను మన్నించుచున్. 9

ఆ. పిలిచి పొన్నికంటి తెలగన్న నీచేయు
నచ్చతెనుఁగుఁగబ్బ మన్నియెడల
మించి వెలయఁగా నమీనుఖానున కిచ్చి
పుడమిలోన సిరులఁ బొగడు గనుము. 10

క. మున్నెవ్వరు నొడువని యీ
తెన్నిడి కడుమీఱి యచ్చతెనుఁగుంగబ్బం
బెన్నిక మీఱఁగఁ జెప్పిన
నిన్నుం బొగడంగఁగలఁడె నెలతాల్పయినన్. 11

ఉ. అచ్చ తెనుంగునం బద్దె మొకండైన నను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడుచుందు రని యెన్నుచు నేర్పునఁ బొత్తె
మెల్ల ని, ట్లచ్చతెనుంగున న్నొడువ నందుల చంద
మెఱుంగువారు నిన్, మెచ్చరొ యబ్బురం బనరొ మే
లనరో కొనియాడరో నినున్. 12

క. అనవుడు బళి నాకబ్బం
బునకున్ తేఁ టబ్బెఁ దావి పుత్తడికిం గ
ల్గినటివి యనుచు మదిలో
నను సంతసమంది కూర్మి నన లెత్తంగన్. 13

క. తెనుఁగునను మాఱుపేళ్విడి
పెనఁచిన వినఁగూడ దనుచు బిరుదులుఁ బేళ్ళన్
మును వేల్పుబాస వెంబడి
నునిచెదఁ గా దనకుఁ డయ్య యుల్లములందున్. 14

వ. అని పలికి లాలపరిగజాంకుశుండును రాయకటీసాళ్వుం
డును సతకాసింహాసనాధీశ్వరుండును సింగిణీసురత్రాణుం
డును దురగారోహణరేవంతుండును సింహతలాటరాయం
డును నగు మలికిభరాముపాదుశాహునకు నితవరియై చదు
వులకుం గుదురై మన్ననల కెన్నికయై చెన్నొందు నమీను
ఖానసింగంబు వంగడంబు నేర్పఱించెద నది యె ట్లనిన. 15

సీ. మున్నీటిరాణి యూ విన్నెత్తె యేవేల్పు
నడుగుఁ గెందామర నలరు తేనె
బాసవాల్గము లెన్ను బ్రామినుక లేవేల్పు
చెలువంపుఁబావాలగిలుకురవలు

కడిఁదిరక్కసిమూఁక మెడచాల్పు లేవేల్పు
చేనున్న సుడివాలు చికిలికళుకుఁ
గమ్మఁ దెమ్మెరపూఁపదిమ్ము దా నేవేల్పు
మంచుమించుల పాను పాచదూది

తే. యతఁడు దానైన కస్తూరుఁ డలమి కూర్మిఁ
బ్రోవ సత్యచింతామణి పొట్లచెఱువు
నందుఁ దెందేపలుగ సిరుల్ గ్రందుకొనఁగఁ
బుడమి వెలసె హనుమానిమ్యాప్రశమితేఁడు. 16

క. కలిమిని బలిమిని విడిముడిఁ
బలుకులపస నీవిశీవి బంటుఁదనమునన్
వెలయు హనుమానిమ్యా అం
పిలు సొంపుల జాదుబీబిఁ బెండిలి యయ్యెన్. 17

క. ఆనుగువయందు నతఁడు బ
డేమియ్యాఁ గనియె సంతసించుచు సిరులెం
తో మెఱయఁగ వెన్నుఁడు సిరి
చాముపలన మునిఁ గన్నచందము మీఱన్. 18

సీ. పూవింటివాఁడు నేర్పున సోయగంబున
వినువాఁకబిడ్డండు వింటకడిమిఁ
దామరచెలిచూలి తగునీగి నానచే
రాముండు ప్రతినబీరంబునందుఁ
బుడమితాల్పరియె నిల్కడఁ బల్కునేర్పున
రాజు సొంపున నిబ్బరంపుఁ దెలిపి
వేనుమోములమేటి హెచ్చగుబలిమిచే
రారాజు సొమ్ములరవణమునను

తే. నెట్టివజ్జీర్లు నెన్నంగ నీడుగారు
కొమరుమీఱు హలుమామియాకొమరుఁ డగుచుఁ
బొలుపుగనిన బడేమియాపుడమిఱేని
కహహా! ముజ్జగములయందు నరసిచూడ. 19

తరల. పలుకుఱేజవరాలివేనలిఁ బోలసంద్రములోని యా
కలిమితొయ్యలిగేస్తునెమ్మెయి గాలి మేపరిఱేని చూ
పుల బెడంగును బాసవాల్కనుపూపకందుఁ దలంచు బా
గులయసంబు బడేమియా తనకున్ సతంబుగఁ దాలిచెన్.

వ. అతండు. 21

క. కలిమిచెలి వెన్నుఁడుం బలు
కులఱేజవరాలు నాలుగుమొగములతఁడున్
బలెఁ దగు సిలారుబీబిం
గొల మలరఁగఁ బెండ్లియయ్యెఁ గూరిమిమీఱన్. 22

ఉ. చుట్టపువారి రాసిరులచూపులకోపులకైపులాని చే
పట్టి యనుంగుగా నపుడు ప్రాపగుకూరిమి నాబడేమియా
పట్టపురాణి యై కలిమిఁ బాటిలుచుండు సిలారుబీబి యొ
ప్పట్టున నానెలంతకును బాటయొయొన్నఁగ గట్టుచూలియున్.

ఆ. ఆసిలారుబీబియందు బడేమియా
పుడమిఱేఁడు సిరులఁ బొందునట్టి
కడఁకతో నమీనుఖాను వేల్పులఱేనిఁ
గనియె మదిని గూర్మి గడలుకొనఁగ. 24

క. అనువుగ మఱియునతఁడు సర
బనబీబిం బెండ్లియాడె బలువేడుకతోఁ

గనియెం దగ నాయమయం
దును బాబనుమియ్యా నీవితోవ చెలికానిన్. 25

మ. కలనం బాబనుమియ్యసింగము కడంకన్ మార్గుటేనుంగు
జం, గిలిఁ జెక్కైదువ నొంచి వానితలలం గీల్కొన్న ముత్తెం
బు లే, తలఁబ్రాల్గా ననినేల పెంపొరఁగుగా దా సొంపుతో
మీఱుచున్, గెలుపుంబైఁడినెలంతఁ గైకొనియె నగ్గింపన్
జగం బంతయున్. 26

సీ. పట్టుంగనీఁడు సంబళికలు కలనిలోఁ
చేరవచ్చినమార్గుచేతఁ గాని
పూననీఁ డుడుపంబు పొగడుతో బవరంబు
సేయవచ్చినవానిచేతఁ గాని
తేనీఁడు గొడుగు మత్తిల్లి యాలంబులోఁ
జేఁడ్డమన్నీనిచేతఁ గాని
తాల్పంగనీఁడు కుందనపుఝారీ చివ్వఁ
జెనకవచ్చినజేనిచేతఁ గాని

తే. యతనిఁ గొనియాడ నలవియే గ్రొదుతలల
వేల్పురాయనికైనను వేయితలల
ప్రోడ కేనియు నని చాల బొగడ నెగడె
నిండువేడ్క నమీనుఖానుండు పుడమి. 27

ఉ. మించి యమీనుఖానుఁ డెలమిం గలబట్టుకు నెల్ల నిచ్చెఁ బ
ట్టుంచులపచ్చడాలు వరహాలు సరాలు గుఱాలు పల్లకీల్
కుంచెలయందలాలు గొడుగుల్ పడగల్ కడుఁ దోరహ
త్తుగా, నెంచఁగ నెవ్వరీ డతని కీగిపసం బరికించి చూచినన్.

సీ. పలపలనై మ్రానుపడి పండ్లుమూపెడు
పుడుకుఁ జెట్లను వేఁడఁబోవ నేల
మించుచూపుచునె నమ్మించి నిల్కడయేది
విస మొసంగెడుమబ్బుఁ గొసర నేల
యొలివోయి యీలేక యొకపూఁటవెట్టెడు
తామరచెలిఁ బట్టఁ దడవ నేల
పొరలంగఁబడుచుఁ దాఁ దెరమఱుంగున నుండి
కసరెడుమున్నీటఁ బొసఁగ నేల
తే. తెలివి గురిగొల్పి నిచ్చలుపలుకుఁ దియ్యఁ
దనము గాన్పింప నొసఁగెడు దారిచేత
మిగులఁ బొలుపొందునట్టి యమీనుఖాన
గొడయఁ డొప్పులకుప్పయై యొనరుచుండ. 29

సీ. దురములో వ్రేఁటాఱుతునుకలుగా వ్రేయు
నట్టి రౌతులకెల్ల నాటపట్టు
తొడరి బెబ్బులినైనఁ బెడకేలఁ బడఁద్రోయు
పూపు గట్టినబంట్ల పుట్టినిల్లు
వట్టిమ్రాఁకుల నిగుర్కొల్పెడు పాటలఁ
బాటిల్లు గాణల పట్టుఁగొమ్మ
పుట్టఁబుట్టినప్రోడ వొల్పునఁ జెప్పఁగాఁ
గలుగుజాణలమొత్తములకు నెలవు
తే. నైన తనపేరఁ గల్గు నమీనుపురము
నందు మున్నీటిజోక చేయంగఁ జాలు
చెలువు త్రవ్వించె మిగుల నచ్చెరువుగాఁగ
నిండువేడ్క నమీనుఖానుండు మెఱసి. 30

ఉ. తామరతంపరై సిరులఁ దార్కొను కోసలనాఁట సత్యచిం
తామణి పొట్లచెట్లను సతంబగుచుండ నమీనుఖానుఁ డిం
పామతిలంగ నిల్పఁ బొడవై బెడఁగైన మసీదుఁ గాంచి యం
దే మను వెండికొండయయి కేగఁదలంపక జేసికంటియున్. 31

చ. పొడవుల కెల్లనుం బొడవు ప్రోడలు నెమ్మదిలోనఁ గాంచు
ని,ల్కడ కడలేని తేజున జగంబున కవ్వలయైన వెల్గు నె,
య్యెడలను బొందువారలకు నెక్కఁగ నిచ్చెన యామసీదు
నిం,డర నమీనుఖానయొసయందు తిరంబుగ నిల్పెఁ
బొల్పుగన్. 32

చ. కడక నమీనుఖానుఁడు జగంబు తనుం బొగడంగ వేడ్క
తో, విసువక యెప్పుడుం బుడమివేల్పులబిడ్డల పెండ్లి చేయఁ
గా, నడరెడుబీదు లోఁబొడచు నందుకతంబునఁ గాదె
దూఱుఁ బే,రడవులలోపలన్ నబిసిగ్గై కనుపట్టుడు గాలి
చూలియున్. 33

ఉ. దొమ్మి నమీనుఖానుఁ డని దూకొని గెల్పులఁగొన్న
సొమ్ముఁ దానిమ్ముల లిబ్బులున్న నవి యెప్పడుఁ జక్కలతేఁడు
గాంచి నా,తొమ్మికిబ్బులున్ బలిమితోఁ గొనునో యను
చుం దలంపులలో, నస్మక కాచియుండు జతసంబున రేలుఁ
బగళ్లు నెంతయున్. 34

క. అబ్బురమై పొలుపొందెడు
కబ్బంబులు చాల సంచి కనిగొ నసంబుల్
నిబ్బరముగఁ బొడమెడు పే
రుబ్బున నల్లడల జాణ లోహా యనఁగన్. 35

సీ. మారేళ్లు నేరేళ్లు మామిళ్లు జిన్నులు
మాదీఫలంబులు దూదినిమ్మ
లీఁడెలు మేడులు జీడులు దాడింబ
లనఁటులు పనసలు చనుపకములు
పొగడలు పొన్నలు పోఁకమ్రాఁకులు కమ్మ
రేనులు నిమ్మలు రేగు లిప్ప
లంబాళములు కజ్జూరంబు లనాసలు
నారికడంబులు నారదబ్బ
తే. లగరు లేలకి విరవాది యాకుఁదీఁగె
మల్లియలు గొజ్జఁగులు దాక మొల్ల మొగిలి
మొదలుగా నివి యెప్పుడుఁ బూచి కాచి
యుండుతోఁట లమీనుఖానుండు నిలిపె. 36

ఆ. ఏచి సనిచి పూచి కాచి పండిన యమీ
న్పురము మేలితోఁట లరసి కాంచు
ముసలివారికైనఁ బసిబిడ్డలకు నైనఁ
బండ్లువచ్చు నలరుఁ బ్రాయ మొదవి. 37

క. చలిపందిరులును సత్తరు
వులు నూతులు బావులుం బువుందోఁటలుఁ జె
ర్వులు నల్లిండ్లను మొదలుగ
నిలిపి యమీర్ఖానుఁ డసము నించెం బుడమిన్. 38

క. ఇట్టి గొనంబులచే నె
ప్పట్టున నెన్నంగఁదగిన బలియుఁడు సొంపుల్
నెట్టుకొనఁ దనకుఁ దగియెడు
పట్టపురాణులను గూర్చి పైపైఁ బర్వెన్. 39

క. గరిత బడేఁ బీబిన్ సె
క్కరబీబిన్ సెమ్మబీబిఁ గనుపట్టెడు రా
మరుఁ డగునమీానుఖానుఁడు
సిరు లొందవఁగఁ బెండ్లియాడెఁ జెలు వలరంగన్. 40

వ. వారియందు. 41

చ. కొడుకులకోట పాల్కడలికూఁతురితో నెనవచ్చులేమ
యె, ప్పుడుఁ గడుఁబేదలాదరువు ప్రోచును జుట్టలఁ గన్న
తల్లి యై,యడుగిడ దావలం బెనిమిటాడినమాటను మాట
వాసి జెం,దెడు బడెబీబి సాటి గలదే మఱియొక్క పొలంతి
యయ్యెడన్. 42

సీ. అత్తవారిండ్లకు నరుగుకన్నియలకుఁ
గట్నంబె లిచ్చుచు గారవించుఁ
బ్రొద్దు ప్రొద్దునవె యెప్పుడు లేచి వాడల
పసిబిడ్డలకు నెల్లఁ బాలుపోయు
నాఁకొన్న వారల కద్దమురేయైన
నారగించఁగఁ బెట్టు నరసి యరసి
పాలునీ రెనసిన బాగునఁ బెనిమిటి
తలఁపులో మెలఁకువ మెలఁగనేర్చు

తే. నౌర తనపుట్టినింటికి నత్తవారి
యింటికిని వన్నెఁదెచ్చిన తుంటవిల్తు
తల్లివంటి బడేబీబిఁ దరమె పొగడఁ
దమ్మిపూవింట నెలకొన్నదంటకైన 43

క. కలిమిపొలఁతిఁ బోలిన యా
చెలువకును నమీానుఖానుసింగంబునకుం

గలిగిరి గతాతఖానుఁడు
బలియుఁడు ఫాజీలఖాను పట్టపుదొరయున్. 44

క. అనిలో గతాతఖానుఁడు
తనతేజీ నెక్కినట్టితటి నదరుం గ్ర
క్కున నెడమకన్ను సెకవెలుఁ
గునకుం దెఱగంటిదంటకొమ్మలగమికిన్. 45

సీ. నెఱపల్కు నెఱపులునే చాల మెప్పించి
యక్బరుచే మెప్పు లందుకొనియెఁ
జని విశ్వనాథదేవుని చేత మస్తున
వెలయునేన్గులఁ దెచ్చె వేనవేలు
పూనికి నేదులాఖానువీటికి నేగి
పలుమఱు మించుకప్పములు గొనియె
మాదనమల్కుబరీదు నిజాంశాహుఁ
దనయేలికకుఁ బన్నుఁ బనుప నడఁచె

తే. మఱియుఁ గన్నడరాజులు మెఱసి పొగడి
నెనరు దళుకొత్తఁ గ్రొత్తకానుకలు వనుప
మనియె మల్కిభరాముమన్ననఁ గతాత
ఖానరాయఁడు రెండవ కలువతేఁడు. 46

సీ. తలిదండ్రు లేమాట తన కానతిచ్చినఁ
దలమోచి నడుచుఁ గతాతఖానుఁ
డిభరాముపాదుసా యేలెడుపుడమిలోఁ
దగవులరాజు గతాతఖానుఁ
డల చిన్నిపాయంబునందు రాజులచేతఁ
దగునిమ్మపండు గతాతఖానుఁ

డేప్రొద్దుఁ గూరిమి హెచ్చఁ గ[illegible]యునిఁ
దలఁపులో నిలుపు గణాతఖానుఁ

తే. దరభి పారసి గుజరాతి యారె మచ్చ
తెనుఁగు కన్నోజి మొదలుగాఁ దెలిసి వ్రాయ
దారి గన్నట్టివాఁడు గణాతఖానుఁ
డహహా యతనికి నెవ్వరి దరసి చూడ 47

ఉ. లాలపరిగజాంకుశుఁడు లావున నాఁగ[illegible]జోదున్నైనఁ గెం
గేలనెగి టడంచి బలుగెల్పుఁబడయుండి నెలంత నేలుకోఁ
జాలినవాఁడు సొంపులను జందురుఁ డొంచ గణాతఖానునిం
బోలినవారు గల్గుదురె పుట్టినవారలఁ బుట్టువారలన్. 48

వ. అతని తమ్ముఁడు 49

మ. అనిలో మారొల్కను మార్తుతేంట్రఁగడు నెయ్యంబొప్పఁగా
వేల్పుక్రొ, న్ననబోంట్రం గలయంగఁ జేసి మరి కాసల్ గట్టు
లున్ వాఁడె లే, చుచుకల్ గాఁనొనరించెఁ గొందఱికి నోహో
మేలు ఫాజీలుఖాఁ,నురకున్ సా[illegible] దలంప నెవ్వరిఁక
నెందున్ గ్రందుగా నెన్నినన్. 50

చ. కని తనరాజు లెన్నుకొనఁగాఁ బెనుపాఁజులతో సిరంగరా
యని కడకేగిమాటలనె యాయనఁ దేఱిచి తెచ్చిమల్కకున్
మనుకువనంటుచేసి యొరిమం గడువెచ్చులు గొన్న మేటి నే
మని పొగడంగవచ్చు నవు నౌ నిఁక ఫాజిలుఖానరాయనిన్.

సీ. తగువేల్పు దొరరాణి మగమానికపుసొమ్ము
సెగతేనిచాన గొజ్జఁగులబంతి
జముగేస్తు రాలిమై నమరుక ప్రపుఁబూఁత
పొలడిండి రాతేని నెలఁతనగవు

నీటి రాయనికల్కి నిద్దంపుదువ్వల్వ
 తెమ్మెరకొమ్మచే తెల్లదమ్మి
ముక్కంటిచెలి లేమ ముత్తెంపుఁ జేర్చుక్క
 నెలతాల్పుపడఁతి పన్నీటిజలక

తే. మగుచుఁ జెలువలగమి కాని దొగలరేనిఁ
గ్రిందుమీఁద నడంచి యేకందు లేక
యలమి ఫాజీలుఖానునియసము లెపుడు
నెలమి జగములఁ బండువెన్నెలలు గాయు. 52

సీ. మదిలోఁగి యలనిజామనమల్క పెట్టిన
 పల్లకీ లొకవంక బాగుమీఱ
నుదిరి యేదులఖానుఁ డొసఁగిన పైగోవ
 గుఱ్ఱముల్ బడివాఁగె గొల్చి రాఁగ
వేడుకతో నేడుమాడెలవారలు కా
 నుక లంపినట్టి యేనుఁగులు బెరయ
కన్నడరాయఁడు మన్నించి యంపిన
 ముత్తేలపెట్టెలు హత్తి మెఱయ

తే. నచ్చి తెచ్చిన సొమ్ములు మచ్చి కలర
నిచ్చి యిభరాముశాహుచే మెచ్చు గనియె
నట్టిఫాజీలుఖానరాయనికి సాటి
గలరె నేర్పరు లెల్లజగంబులందు. 53

వ. మఱియు నమీనుఖానుని రెండవదేవేరి యెట్టి దనిన. 54

తే. కలికి నిజమరి జాణ బంగారుకుండ
వన్నెవాసిగ మెలఁగెడిపిన్న పెద్ద

చుట్టములపాలిటం గల్పకుజ మన్ననంగఁ
పేర్మిఁ జెలువొందు సెక్కరబీబి యెప్పుడు. 55

క. ఒఱపరి సెక్కరబీబీ
తెఱవందు సమీనుఖాను దేవర గనియెన్
నెఱజాణ యబ్దులల్లిని
మఱియును షేకీభ్రాముమునిం బెరిమన్. 56

సీ. తనరూపువలయందుఁ దలిరాకుబోఁడుల
కనుఁదళ్కు బెడిసగములు దగులఁ
దనచాగ మనుమబ్బు మొన వేఁడువా రను
చినుకు మేపుడుపుల్గు లెనసిపొదలఁ
దనయడుగుందమ్ములను రాచనెత్తొంపుఁ
బలుదిండిరాతుమ్మెదలు మెలంగఁ
దనపరంజీచిల్వకును మార్గులాత్రొక్క
యుసుఱుగాడుపు లింపు లొసఁగుచుండ

తే. నొనరునిభరాముపాదుశాహుజురునందు
బొందుగా వ్రాయనేర్చిన ప్రౌఢ యైన
యబ్దులల్లీకి నీడెవ్వ రరసిచూడ
నహహా గొనముల నతనికి నతఁడె తగును. 57

క. అరబీ పారసి కన్నడ
ము రుమీ కన్నోజి తెనుఁగు మొదలగు బాసల్
పరికించి కుతుబుశాతలఁ
పరయుచుఁ బొలుపొందు నబ్దులల్లీ పుడమిన్. 58

ఉ. కంటిని వింటినేర్పునను గావక కయ్యమునందు నొంచినన్
వింటికి నేఁగి వేలుపులవీటను జూపుకటారికత్తెలా

దంటలగుబ్బచన్నులతుద న్నెలకొందుచు మూర్తు రౌర యు
వ్వింటికి నబ్బులల్లి బలువింటికిఁ గీలది యేమి గల్గెనో. 59

క. అతనికిఁ గూరిమితమ్ముఁడు
సతముగ షేకీఫరాముచదురుఁడు పగరం
దతిఁ గూడుకోక లరయని
ప్రతినలు వట్టించి మలలఁజ్జల కనిచెన్. 60

మ. అరయన్ షేకిఫరాము రానెలకుఁ బ్రాపైనట్టి లోఁగూర్మిచే
సిరియుం బల్కులతమ్మికంటియుఁ గడుం జేదోడు వాదో
డునై, వరుసన్ ద్రిష్టుపుమందు రన్న మజీకై వారంబుఁ
గావింపఁగాఁ, దరమే యామునచాగముం జదువులుం దా
నొక్కముక్కంటికిన్. 61

వ. ఇంక నమీనుఖానుమూఁడవదేవేరి యొట్టి దనిన. 62

క. వీడదు తనచుట్టంబులఁ
జూడదు పెఱవారి మగనివో ప్పరయక మా
టాడదు పలువేల్పులఁగొని
యాడ దహహా సెమ్మెబీబి నలవియె పొగడన్. 63

క. తగునట్టిసెమ్మెబీబీ
మగువయును నమీనుఖానమగసింగము సొం
పుగఁ గాంచి రబ్బులకరీ
ము గొనంబులప్రోకఁ జాగములతోఁ గతేనిన్. 64

సీ. మాటనేర్పున రాజు మదిఁ గూర్మి నింపఁగా
నలరించు నెప్పు డబ్బులకరీము
వలతేనికై వడిఁ దలిరాకుఁబోఁడుల
వలపించుజాణఁ డబ్బులకరీము

పారసి యరబు లేర్పడ వ్రాయఁ జదువంగ
నలువ తలంప నబ్దులకరీము
అడుగువారలకు లే దనుమాట తనమదిఁ
దలఁపఁ డెన్నఁడును నబ్దులకరీము
తే. మించి యిభరాముశాహు మెప్పించి మేలు
తగటుదట్టీ లుక్కాబాయీలు పొగరుమిగులు
గుఱ్ఱములు నందలమ్ములు గొడుగుఁ గాంచి
కలిమి పొగడొందెఁ బుడమి నబ్దులకరీము. 65

చ. చదువులప్రోడ నేరుపరి జాణలు మెచ్చఁ గడంగి దాయలన్
గడిమి యడంచి గెల్పుసిరిఁ గైకొని మించినమేటి యొప్పు
దున్, మదిఁ దనవేలుపు న్నిలిపి మల్కిభరాముశహాను
గొల్చుఁ గూర్మి దయలువాఱ నబ్దులకరీమునకున్ సరి
యెవ్వ రిచ్చటన్. 66

వ. మఱియు మెఱుఁగుసిరులకు నెలవై తమఫేరుండైన హాజ
రతిమోఖి దుంజిఖాదిరి యడుగుందమ్ములు తలంపులో నెల
కొల్పు గతాతఖానుండును ఫాజీలుఖానయొడయండును
నబ్దులల్లీరాయండును నబ్దులకరీమును వీరలకుఁ గూరిమి
తమ్ముం డైనతసీరునిహాజరతి శేఖుబుదురుదిఖాదిరిని మదిం
దలంచు శేఖిభరాముండును దనర్చిరి. 67

ఉ. ఇట్టి కొమాళ్లు రాసిరుల హెచ్చుఁగ మించినప్రోడ యేలికై
పట్టపుతేండ్ల మ్రొక్కఁ గని పాటిలు నాయిభరాము
శాహు చే, పట్టి యనుంగుగా నడుపఁ బాయక మూఁడు
తరాలనుండి క్రొవ్వట్టు నమీనుఖానుఁడు రపంబున మించె
నసంబు కల్మిచేన్. 68

షష్ఠ్యంతములు.

క. ఈఁగోనములఁ గడు మీఱుచుఁ
జాగపు మెఱవడిని వేల్పుజన్నియను నెలన్
వేగన్నులదొరమ్రాఁకుల
చేగం గైకొననియీఁగి చెలువపుశిబికిన్. 69

క. నిగనిగ మను*నెలకలుబలు
దెగలను వెలిపులుఁగుఁబదువుఁ దెలిమొగిలుగమిన్
దొగలన్ వగలం దగులన్
మిగులన్వడి నవ్వ్వనసపుమిసుములగమికిన్. 70

క. తనవారి మనుప మూర్తురఁ
బనిపంపఁ గొలంబు నిలుప బలిమిని బుడమిం
దనరఁగ మానిసితన మూ
నిన కఱివేల్పునను రాచనెలతాల్పునకున్. 71

క. గమకమున నెదురుపగతురఁ
గొమరుం బాయముల వేల్పుకొమ్మలఁ గడుఁజు
ట్టములఁగఁ గూర్చెడు నేరుపు
సమకూరిన రాయపతిసాళ్వంబునకున్. 72

క. పలుతలఁపులఁ బొలుపగు తన
తలవాకిట నెపుడుఁ బలుకుతలిరుంబోఁడిం
బొలుపుగఁ గాఁపురముంచిన
మెలఁకువ గలనేరుపరి కమీర్‌ఖానునకున్. 73

వ. సిరులుం గడు నమరు కొమరులుం గలిగి మనునట్లుగా నా

* నెలకలు=చంద్రకాంతశిల.

యొనర్పం బూనిన యబ్బురం బగునిబ్బలుకబ్బంబునకుం
బ్రావ యగుత్రోవ యొట్టి దనిన. 74

సీ. తగఁ గోటఁ దాచిన మగమానికంబుల
తెలిరంగు లెప్పుడు వెన్నెలలు గాయ
మేడలపై నాడు మెలఁతలుఁ దెఱగంటి
కొమ్మలు నెప్పుడుఁ గూడితిరుగఁ
జిలువచాము లగడ్తవలినీటిపైఁ దేలి
యొరిమతో నసయంబు నోలలాడ
మేలిమిబంగారు మేలిపచ్చలడాలు
మిసిమి మింటికి నెల్లఁ బసిమి యొసఁగఁ

తే. జదలఁ గాసినకొమ్మలచాలు కతన
మీఁద రారాక యలప్రొద్దు మెఱుఁగుఁదేలు
గవనులనె రాకపోకలుగా మెలంగఁ
దనరుఁ బుడమిఁ బ్రతిష్ఠాన మనఁగ వీడు. 75

క. పొడవగుబంగరుమేడలఁ
గడువేడుక నాడుపడఁతుకలమొగములతోఁ
దడఁబడుదు రంచు రేలం
గడకడఁ జనుఁ జందురుండు కందుచు నచటన్. 76

చ. కనఁదగు తెల్లమానికపుఁగప్పుల నొప్పెడు చప్పరాలలోఁ
దనపొడవైన నీడఁ గని తాళక యేనుఁగటంచుఁ గొమ్ము
లం, జెనకఁగ వచ్చి కోటపయిఁ జేసిన ముత్తెపుసింగపుం
గమిం, గనుఁగొని పాఱు వేల్పు దొరగారతఁ డొఁదల
మస్తరింపఁగన్. 77

మ. తళుకుల్ గుల్కెడు నందు మేడలతుదం దార్కొన్న బం
గారుకుం,డలు మిన్నేటను గానిపించుచును విన్నాణంపుఁ
దెల్విం గడున్, విలసిల్లం గని పైఁడితమ్ము లనుచున్
వేల్పుంబువుంబోండ్లు చే,తులఁ దేరంజనఁ జూచి నవ్వుదురు
రంతు ల్గాఁగ జేజేదొరల్. 78

చ. దళముగ నందుఁ గోటలతుదం దవిలించిన మించుపైఁడివ్రాఁ
తలకఱిటెక్కెముల్ గని యెద న్మెఱుఁగు ల్గల మబ్బులంచు
ఱం,పిలి తగ నాడ నన్నెమలిపిండుఁ గనుంగొని చిన్కుఁ
గూటియ, ప్పులుఁగులు సంతసిల్లుఁ గడుపు ల్గడునిండఁగ
నానుఁగోర్కులన్. 79

క. అగడితలోఁ గెంబామార
మొగడలు గనుపట్టుఁ జాల మూఁకై చూడం
దగి మున్నీటం దేలుచు
బెగడని వార్వంపుటగ్గిపిల్లలు వోలెన్ 80

సీ. మెఱసి పోవక నిల్చి మెలఁతలై యొఱపుచేఁ
దిలకించు క్రొమ్మించు తీవె లనఁగఁ
గప్పారుతొంగలిఱెప్ప లల్లార్చక
న్గవల నొప్పెడు వేల్పుటువిద లనఁగఁ
గడుసోయగంబుచేఁ బుడమిపై
నడయాటఁ బొలుచు మేలిమిపైఁడిబొమ్మ లనఁగ
సింగార మమరంగఁ జికిలిచేయించిన
వలరాచవానిపూములుకు లనఁగ
తే నలువ కాఁ జేయఁగలిగినపొలుపుఁ గూర్చి
కరముఁ జేతులఁ బట్టినఁ గందు నంచుఁ

దలఁచెఁ గొమ్మలుగా నన నలరునట్టి
పువ్వుఁబోండ్లు దనర్తు రా ప్రోలిలోన. 81

ఉ. ఇంచుక కేల వాగె గుదియించిన సంభ్రముదాఁటుచుం
జూమా, యించిన నేల గ్రక్కదల నిట్టటుగా వడిఁ ద్రొక్కు
చుం దువా, ళించిన గట్టు గు ట్టవక లెక్కకు మిక్కిలి
దవ్వు వాఱుచుం, మించినవారువంబు లట మీఱుచుఁ
ద్రిమ్మరు నెన్ని యేనియున్. 82

చ. ఎనిమిది తావులం దొడరి యెప్పుగ నెప్పుడు నాము జాఱఁగా
నెనయుచుఁ గెంపురేకలు పయిం బొలుపొందఁగ నందు
నేనుఁగుల్, తనరుచునుండు నాకసము దాఁకెడు నిక్కునఁ
జూప ఱబ్బురం, బన నెలయేళ్లతోడ నడయాడెడు జేఁగు
ఱుఁగొండలో యనన్. 83

సీ. చెళుకులై తళుకులు గులుకుకన్నులచెన్ను
కలువల కొకవింతచెలువు గొలుప
గొప్పలై యొప్పులకుప్పలై పాలిండ్లు
విరిబంతులకు వింతసరవిఁ గఱపఁ
బొలుపులై వలరాచబలుపులై పలుమొనల్
మొల్లల కొకవింతమురువు నింపఁ
దళుకులై తేనెలు చిలుకుమోవులరంగు
చెందొవలకు వింతసిరులఁ జేయ
తే. సొలపు వలపును గొలుపు నిచ్చలపుఁదెలుపు
నగవు మల్లెల కొక వింత నయముఁ దెలుపఁ
గోడెకాండ్రకు విరు లమ్ముకొందు రెపుడుఁ
బువ్వు లమ్మెడుచెల్వ లా ప్రోలిలోన. 84

సీ. నగఁగల్గిననుఁ జాలు మొగసాలవాకిలి
కాపించు నట్టేసికంటి నైనఁ
జని చూడఁగల్గినఁ జాలుఁ జేయును నన్ను
కానిగాఁ బూవిలుకాని నైనఁ
బలుకఁ గల్గినఁజాలుఁ బనులు సేయించును
వెట్టిమోఁ జదలేటిపట్టి నైనఁ
జెనకఁగల్గినఁ జాలుఁ జేయును దనయింటి
చుట్టుఁ ద్రిమ్మర గాలిచూలి నైన
తే. నంటఁ గలిగిన నవ్వానకయ్య నైన
గోఁచి విడిపించి వలపులు గొల్పి నిచ్చ
వెంటఁ దిరుగాడఁజేయు నవ్వీటిలోనఁ
గలుగు వెలయాండ్రగమి పొల్పువలకుఁ దిగిచి. 85

క. పలుకుల చిలువలదొర లన
నలుమొగములు పూని [illegible]నినలువ లనంగాఁ
దొలుమినుకులప్రోవు లన
న్వెలయుదు రవ్వీట పుడమివేలుపు లెప్పుడున్. 86

సీ. వరుసవెంబడిఁ గాని పోరిగొనలేఁ డయ్యె
మార్తుర నారాముమనికి యెంత
దురములో సిరిగేస్తు నెరసొచ్చి పగవారి
గెలిచిన కవ్వడియలవ దెంత
మూఁడుపాలెములు తెంపున గెల్చి పొదలు జా
బిల్లితాలుపువేల్పు బీర మెంత
కోమటినై దోడుఁ గూడి త్రిమ్మరి పేర్మిఁ
దగువిక్రమార్కుని తెగువ యెంత

తే. నేలపై నిల్చి తమయేపు నిలుపలేక
బెడిదమునఁ బర్వు పిడుగులకడిమి యెంత
యనుచుఁ గేలిగ రచ్చల నాడుకొనుచు
నేచి పచరింతు రచ్చటి రాచవారు. 87

క. తడవఁగ వసనూ యందుల
నెడపనిసిరు లేరికైన నెఱుఁగఁగవచ్చున్
నొడువక కోటికి నెత్తిన
పడగలచేఁ గోమటిండ్ల బంగరుమళిగల్. 88

క. గడితపుఁబిడుగుల నైనను
బెడిదపుసింగముల నైనఁ బెడచేఁ బుడమిం
బడనడుచు బంటు లెన్నఁగఁ
గడలేక తనర్తు రచటఁ గడుబీరమునన్. 89

వ. ఇట్లు కడలికడగాఁ గలుగు పుడమిపడఁతికిఁ దొడవనం
గడునొప్పు నవ్వీడేలు నేలతేఁ డెట్టివాఁ డనిన. 90

సీ. విన్నేరు తలఁగల్గు వేల్పునొఁదలపువ్వు
తలఁప నెవ్వని తాతతాతతండ్రి
కలువలచెలికాని గారాపుఁబట్టి యై
తనరారు నేతని తాతతాత
దీవులు పదునెన్మిదింటితో నేలయం
తయు నేలె నేతని తాతతండ్రి
తనయాన సుడిగట్టు వెనుకఁ బర్వఁగఁ జాలఁ
దేజునమించె నేరాజుతాత
తే. చేరి జేజేలు మఱి జడదారిగములు
నచ్చరలు గొల్వ వేగన్నులతని మొదలి

రాచనెల వేలెఁ బేర్మి నేరాజుతండ్రి
యతఁడు గొనియాడ నెగడె యయాతి పుడమి. 91

సీ. తనవాలుముక్కంటికిని మార్తు రగు రాచ
గములెల్లఁ బూవిలుకాండ్రు గాఁగఁ
దనరూపువలకుఁ బైదలులనెమ్మదులెల్ల
మేలైనబేడిసమీలు గాఁగఁ
దనయీగితోఁగతేనికిని వేఁడువా రెల్లఁ
దులకించుకల్వలతుటుము గాఁగఁ
దనగెల్పుకట్లవ్రాఁతలకు మున్నీటియ
వ్వల నున్నసుడిగట్టు పలక గాఁగఁ
తే. దనదు తేజు జగంబునఁ దగినతెమ్మి
కొలకునకుఁ గోర్కులిడు వేఁడివెలుఁగు గాఁగఁ
గడలి లోఁగొనఁగల్గిన పుడమియెల్ల
నానకును లోనుగా నేలె నయ్యయాతి. 92

చ. అనికి నెదుర్పఁ జాలు నొర నారసి కానక యయ్యయాతి
దాఁ, బెనఁకువ మేటిజన్నములు పెక్కులు చేసి పసిండిఁ బా
ఉులం, దనుపఁగ దాని నిచ్చునని దయ్యపుమూఁకలు పైడి
కొండపై, ననయము గాఁపురంబులుగ నన్నియుఁ గాచుచు
నుండు నెంతయున్. 93

చ. తోఁటలు లేని త్రోవలును దోరపుజన్నపుఁగంబముల్గదు
న్నాటని యేటిపెందరులు నాడెపుఁబాఁటుల కీనియాళ్లు నీ
ఱాఁటనిగాటపుంజెఱువు లారయ నబ్బుర మెంచి చూడ న
మ్మేటియయాతి యేలుపుడమిం దగునబ్బలియుం దలంపఁగన్.

సీ. తలఁపఁడు జేజేలుఁ బొలసుఁదిండ్లును గొండఁ
గలఁచిననాఁటియంకిలి యొకింత
యొఱుఁగఁడు తనలోన నేప్రొద్దుఁ బాయక
యేర్చువార్వపుటగ్గియొగ్గు మదిని
మఱచెఁ జాల్పేరింటిమగువ నేలినవేల్పు
చిలుకువేఁడిమి నింకి కలఁగఁబడుట
యొఱుఁగఁడు మత్తిల్లి పరఁటిపుట్టువు గ్రుక్క-
గొనినయప్పుడు గలకుతిలపాటు
తే. నయ్యయాతి గడంగి నెయ్యమునఁ బుడమి
వేల్పులకుఁ బైఁడి యొసఁగెడువిడుపునీట
నిండి కొంద వేమియును లేక యుండెఁ గడలి
యతనిచాగంబు లిఁక నెన్న నలవి యగునె. 95
క. ఆరాచవేల్పురాయఁడు
వేరపుఁజే రెండు నైన వినఁబడకుండం
దోరముగఁ జిల్వజేనికి
నూరటగాఁ బుడమిఁ దాల్చి యొకనాఁ డంతఁట. 96
సీ. పదియాఱువన్నెలపసిఁడిగోడల *చెంతఁ
దిరమైన కస్తురితీనియలును
బాఁపమేఁపరిపచ్చపలకలఁ జెంగల్వ
దొరతాలఁ దీర్చిన దూలములును
మగమానికంబుల తెగల బోదెలచేత
పగడంబుగొప్పకంబములగములుఁ
బెద్దతామరకెంపుబిగిపట్టియలచేత
సొబగైన ముత్తాలసోరనమ్ములు

*గోడలచేత-పాఠాంతరము.

తే. వాసి యేనుంగుకొమ్ములఁ జేసినట్టి
బోరుతలుపులచేతఁ గప్పురపుఁబనుల
యొరఁగులును మించుకొల్వునుప్పరిగెలోనఁ
బరఁగు గొజ్జంగిచల్వచప్పరమునందు. 97

సీ. అలవేల్పుదొర పంపినట్టి తలంపుటా
పనియడపం బొక్కపడఁతి దాల్పఁ
జెలిమితోఁ దామరచెలిపట్టి యనిచిన
బలునరంజీ యొక్కచెలువ పూనఁ
గడఁగి గాడుపుఱేఁడు కానుకంపిన తెల్ల
వీచోపు లిద్దఱువెలఁదు లిడఁగఁ
బైఁడిరాయఁడు కూర్మిఁ బనిచిన నెత్తమ్మి
కెంపుగిండి యొకర్తు కేల నలమ
తే. వెండియును నేలచెఱఁగుల నుండు రాజు
లరికి నిచ్చినకన్నియ లడఁకువలను
గదిసి కట్టడ యగునూడిగములు సేయఁ
బచ్చసింగంపుగద్దియపైఁ జెలంగె. 98

క. మానికపుసొమ్ము రంగులు
పూనిక నరుదైన మేనిపొలుపునకుఁ గడుం
మానని యారతులై తగఁ
దా నొకమరుఁ డనఁగ నెఱపుఁదనమున నొఱపై. 99

సీ. ఆహాపరాకు విదేహునికాను కీ
సొబగైనయట్టి కస్తురిమెకంబు
లెచ్చరికయ్య మాహిష్మతియేలువాఁ
డనిచినాఁ డీచిన్నియలరుఁబోండ్ల

నవధారు కుంతలుం డంపిన వీయాము
పొగరుచే మీఱు నేనుఁగులగములు
చిత్తగింపుము సామి సింధురా జంపెను
వడిమీఱు నీమేటి వారువముల
తే. ననుచుఁ బేర్కొని కటకవాం ద్రగ్గలంపు
రవళిగాఁ జూపి తెలుపఁగాఁ దవిలి వాని
నల్లనల్లనఁ గనుఁగొంచు నుల్లసిల్లి
యపుడు పేరోలగం బుండె నయ్యయాతి. 100

వ. అంత. 101

సీ. గురివెందపట్టెళ్లకును దోడు సందిళ్ల
బిలిదండలు గూర్చి చాలఁ దొడిఁగి
యెడనెడఁ బికిలిపూ లిడినసంకులపేర్లు
కోరెందపూసలఁ గూడఁ డాల్చి
గుఱుతుగా మెఱయు జేగురుబొట్లమీఁదఁ దం
గేటిపూఁబొరలు రాగిల్లఁ దాల్చి
బరువైన పాఱులాకులబొట్టదట్టీల
దిండుగాఁ దీఁగెలపండు చుట్టి
తే. కుఱుచచేతులు మిడిగ్రుడ్లు కఱకుమీస
లిరులు గ్రమ్మెడు మేనులు నిరుకుచోర
లేఁచమాటలు జడగొన్న పీఁచుఁగురులుఁ
గలుగ నెఱుకులు దగఁ బోడఁగనఁగ వచ్చి 102

ఆ. పికిలిపూలు బూతపెల్లు లేనికకొమ్ము
లలరుఁదేనె పెద్దవెలగపండ్లు

వెదురుఁబ్రాలు జాతివదనికల్ గసగసాల్
జల్లిమెకపుఁజాలుఁ జాఱపప్పు. 103

మ. పులికూనల్ సవరాలుఁ గస్తురిమెకంబు ల్లేళ్లుఁ గుందేళ్లుఁ
బందులుఁ గార్పోతు లెలుంగు లేదులును మన్నుంబిళ్లుఁ
జివ్వంగిపిల్లలమొత్తంబు జవాదిపిల్లులు మొదల్గాఁ గానలో
వానిగుం,పులఁ గైకానుకచేసి యాఁదలల మోడ్పుంజేతు
లం గూర్పుచున్. 104

వ. చాగి మ్రొక్కి లేచి యిట్లనిరి. 105

సీ. కొండమల్లయ్యచే నుండు నందురు గాని
జింకను గాన మేవంక నైన
నొకటియాజమునకు నున్న దందురు గాని
కాఱెనుపోతును గాన మెచట
నలకంబమయ్య తానైన దేమో కాని
సింగ మొక్కటి యైన సెలల లేదు
గాలిదేవరకును గల దటందురు గాని
యిఱ్ఱి నొక్కటిఁ జూచి యెఱుఁగ మెందు

తే. వాలి నేఁటేఁట మీరు వేఁటాడుకతన
నిప్పు డేఁడాదిగోల్ సామి యేగుదేమి
నేలయీనిన తెఱఁగున నోలి నెపుడుఁ
గడమి నెడయాక తిరుగు మెకంబు లడవి. 106

తే. చేలుఁ బోళ్లును బీళ్లును జేరి చొచ్చి
పైరుపచ్చలు మేసి యప్పాటఁ బోక
పల్లియలు సొచ్చి తోఁటలు పాడుచేసి
కావరంబునఁ గదుపులై గాసి చేయు. 107

క. ఏటికిఁ జెప్పఁగ సామీ
మీటనఁ జము రోలుకున్నట్టి మెఁగములు మిఁగులన్
గాటమ్ము లైనయమ్ములు
నాటక తిరుగాడుఁ బోలము లన్నియుఁ దామై. 108

వ. అని విన్నవించు చెంచులవిన్నపం బాలించి సంతసంబున
వారికి నుడుగర లిచ్చి నేఁడు వేఁట యని వీటం జాటఁ
బడవాళ్లం బంచి పేరోలగంబు విచ్చి కొలువువారల ననిచి
ననుచుసంతసంబునఁ దననగరికింజని తగుపనులు దీర్చి
వేఁటను వంగగు సింగారంబునం బొంగి బెరులు మొద
లుగాఁ గలుగు నిద్దంబులగు వాయిదంబుల పెన్రవలి దవిలి
నేలచెఱంగుల మేనుంగుల చెవులకుం జెవుడు గొలుపఁ
బొఁజులునడువం బుడమిం బొడము దుమ్మునం గ్రమ్ము చిమ్మ
చీఁకట్లునడిదంబుల బెడిదంపుఁజాయలు విరియింప నొక్క వారు
వంబు నెక్కి వెడలె నప్పుడు వేఁటకాండ్రు నాయితం బై.

తే. వేటవలలును మేటికుందేటివలలు
నెలుకవలలును పవదండవలలు దొడ్డి
వలలుఁ బందిటివలలును బలువు పకిల
వలలు మొదలుగఁ గలిగిన వలలు మఱియు. 110

క. ఉద్దవిడిఁ గవియుకుక్కలు
గద్దఱి సివ్వంగులిర్లుఁ గడునేచిన మే
లెద్దులు మొదలుగ వేఁటకు
దిద్దినయవి ప్రోఁగుఁ ద్రాళ్లుఁ దెరచీరగముల్. 111

క. బలువైన వేసడంబులు
జలకట్టెలు నోరణములు సాళ్వంబులు గి

ద్దులు మొదలుగఁ గలవిడివేఁ
టలపులుఁగులు పదనుతో మిటారింపంగ౯. 112

ఆ. కాఱుకోడి కౌఁజు కక్కెర పూరేడు
కేరజములు మఱియుఁ బేరుగలుగు
చిందమొదలుగాఁగఁ బొంది వేఁటకు **మీఱు**
పిట్టలెల్ల గూళ్ల బిట్టు చెలఁగ. 113

క. *మఱితెరలుఁ జిక్కములు వం
కరబోనులుఁ ద్రాళ్లు నురులుఁ గాలురులును జే
గురుగండెలుఁ దలముళ్ల౯
గరిచిలుకులు విండ్లులోనుగాఁ గొంచు వెస౯. 114

వ. వేఁటకాండ్రు కొలిచి నడువ సంతసంబునం గొంతద వ్వరిగి యంతట బలుమూఁకల మెకంబుల నిలుచునట్లుగా నేమించి వేఁటకుం దగినపాఁజులతోఁ జని ముందట. 115

సీ. నింగి బీటలువాఱఁ బొంగు సింగంబుల
రవలిచే దెసలెల్లఁ జెవుడుపడఁగఁ
బొలసుదొబ్బల నుబ్బుపులుల పెన్బొబ్బలఁ
గడలియుఁ బలుమాఱుఁ గలఁగి పొరల
వీఁక నేనికమూఁక విఱుచు మ్రాఁకుల మ్రోఁత
పెటపెటల్ మలల నిట్టటుగఁ జేయ
మీఱుచు నేట్లాడు కాఱుపోతుల కొమ్ము
చప్పళ్లఁ బులుఁగులు కుప్పఁగూలఁ

తే. గొరగొరం జను పందుల ఘుర్ఘురంబు
బెడిదములఁ బుడమియు వడవడ వడంక

---

* ఈ పద్యమొక్కప్రతిలో లేదు.

నెపుడు నెడయాని చీఁకట్ల నివముగొనుచు
నొంటిఁ జొరరానియట్లుగా నుండె మఱియు. 116

తే. ప్రొద్దుచాయలు దూఱక పొళ్ళుచేసి
యిసుము చల్లిన రాలక యిరులు గ్రమ్మి
నడువఁగా రానియొక్క కారడవి నప్పుడు
కాంచి వెఱఁగందె నారాచకలువతేఁడు. 117

వ. ఇట్లు కాంచి వెఱఁగందుడెందంబున నయ్యడవిం గొంతద
వ్వరిగి ముందట. 118

సీ. అలరుకస్తురిఁ దీనె లలికి వాకిళ్ల చెం
తలవ్రైచిపోయిన తట్టుపునుఁగు
గోడలు పూయంగగ్రుమ్మి గందంబున
మేదించినట్టి జవ్వాదియడుసు
నాడాడ సరిబేసు లాడి పోవిడిచిన
ముదురువెదుళ్లలో ముత్తియములు
బలుపుకేనికకొమ్మటలవలఫ్రైఁద్రోవఁ
దవిలించి కట్టిన సవరములును

తే. వంటకట్టెల కని తెచ్చి వాము లిడిన
యగరుమ్రాఁకులపై సిండ నాఱఁబెట్టు
కప్పురంపుటనంటులు గలిగి మెఱయు
నెఱకుపల్లియ లొకకొన్ని యెదుటఁగాంచి. 119

సీ. చెవుల కీతెల్లయుచ్ఛితకాయ లెంతేసి
పారుటాకులది కుప్పసమి దప్ప
అయ్యకుఁ గట్ట నెంతరఁటాకు గట్టెరా
యీపచ్చుతాడిబి ళ్లేడదొక్క

వ్రేళ్ల జుట్టిన వెట్టివేళ్లకో చేతులఁ
బండుదీఁగెలవి గొప్పలు కడేలు
తలకు వేనీకలో తాల్చిరి యీలాగు
నీయుచ్చగురిజపే రెండుఁ గలిగె

తే. రాజు కాఁ డన్న కంబము రాయఁ డితని
వేసమును మేలు బాగెము నేసియుంట
నిపుడు గనుఁగొంటి మనిపల్కు నెఱుకుదొరల
ముగుదమాటలు విని చాల నగుచు నలరి. 120

వ. చనుచున్న డ నిచ్చోటు వేఁటకు వాటం బని వేటకాండ్రు విన్నవించుమాట లాలించి వేఁట వెట్టు మని పుడమిఱేఁ డానతిచ్చిన. 121

చ. దురమున వారువంపుగమి ద్రొక్కఁగ లేచిన దుమ్ము గ్రమ్మినన్, బురదయి యుండునాకడలిఁ బూనిక నేనిక మూఁక రేసి వేమఱు బుసకొట్టఁగా నెగయు మవ్వపుఁదుంపురు నీటిచేత రా, సిరిపయిఁ గూరిమిన్ మగుడఁ జెల్వుగనించిన యాభగీరథా. 122

క. తెలివిం బుడమిం దగుక
ల్వలరాయా మైఁదనర్చు వలరాయ కడుం
గలనైన వీఁ గెఱుంగక
కల నైన న్నెఱయు పెంపుగల ముక్కంటీ. 123

మత్తకోకిల. పోరులం దెగి నీదుమార్తురు ప్రొద్దు నెన్నడు మొక్కటం, జేరి బల్విడిఁ దూఱి బంగరుచేలయు న్నిరితోడి సిం,గారము న్నుడివాలుఁ జిందముఁ గల్గి సొంపుల మీఱుచున్, రారు వేలుపుఁజాన లింక్లకు రాసిరిందగు నేర్పరీ.

గద్యము. ఇది శ్రీమదనగోపాలమంత్రప్రసాదలబ్ధసారస్వత సుక
విజనవర్ణనీయవచోవిభవ భావనామాత్యతనూభవ పాన్ని
కంటివంశ్య తెలగనార్యప్రణీతంబైన యయాతిచరిత్రం
బనునచ్చతెనుఁగుకబ్బంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క. సిరివంటి బడేబీబీ
విరిఁబోఁడికి వెన్నుఁ డనఁగ వెలయుచు మిగులన్
గరగరికలఁ దనరెడు రా
సిరులందు నమీనుఖాన చెలువములగమీ. 1

వ. అటమీఁది తెఱంగు వినుండు. 2

సీ. కంబమయ్యరో మేలు గలిగించు నీకొక్క
గరుటాలమంతుని గాను కిత్తుఁ
గాప్రేడ మేకములకదుపు రాఁజేయుమీ
జింక నొక్కటి నీకుఁ జేతి కిత్తు
మలలమ్మ వేటలో మూపాలఁ గల్గుమీ
సింగంపుఁగోదమఁ దెచ్చెదము నీకు
దుగ్గమ్మ కాఱుపోతుల లోను జేయుమీ
తొలిముద్దగా నిత్తు దుంత నొకటి
తే. యనుచుఁ దమవేలుపుల నెల్ల మును దలంచి
వేఁడుకొని మ్రొక్కి వాకట్టువ్రేళ్లఁ గొనుచుఁ

వలను లెస్సైన మిక్కిలి నలరుకొనుచు
వచ్చి యెలుకలు వేఁటాడఁ జొచ్చి రపుడు. 3

క. మునువడిన మెకముఁ గొని చని
కనుగ్రుడ్లు పెకల్చి నెత్తి గడిగి కటారిం
గొని తోఁక పొడిచి యొకఁ డా
ననఁగ సురాళించె నయ్యయాతికిఁ గడఁకన్. 4

వ. అంత నెలుకలు కలుకుంబలుకులు చెలంగఁ జేర్చి యార్చిన.

తే. తొలుతబ్రుంగిన కోఱనెలల్ సెలవులందుఁ
గడఁగి వెడలించు నెలవిండిగాము లనఁగఁ
గొమ్ము పందులు వెడలె ఘుర్ఘురము లడరఁ
బొదలలోనుండి యప్పు డార్పులకుఁ గాఁక. 6

క. పొద లట్లు వెడలు పందుల
కదుపులఁ బట్టెడలు డిగిచి కవియించిన బె
ట్టిద మైనజాగిలంబులు
చెదరక డాయంగఁ జూచి చెంచులు కడఁకన్. 7

క. వడి నుసికొలుపుటయును నిరు
గడల న్వేనువంకఁ జేరి కఱవఁగఁ గినుకం
గుడియెడమఁ దిరుగు నెడమం
గుడిదిరుగున్ సాగి పోక గుటగుట లడరన్. 8

ఉ. అంతట నొక్కచెంచు కడు నగ్గలికం జని పందిపోటుమై
చెంతకుఁ బోవఁ జూచుటయుఁ జిందఱఁ గొమ్ముల నెత్తఁ
బంది నిం,తింతలు చెక్కలై పడఁ బయిం బడి నొంచెఁ
బిడేన దాని క్రొ, వ్వంతయుఁ గాఱి కాఱి యచటాఱక
నేతను దోఁగునట్లుగన్. 9

ఉ. కుక్కల నొంపఁ జూచి మఱికొందఱు కొన్నిటిఁ
వాలునఁ, బ్రక్కలు చించిరం గదిసి పైఁబడి కొమ్ముల వారి
సందఱుం, జెక్కలు చేసిరం గడలఁ జెంచులు వేఁజముదాళ్లఁ
బందులఁ, బ్రక్కలువాపి రన్నిటిని వండఁగఁ జెండిన
మాడ్కి నుండఁగన్. 10

చ. ఎదురుగఁ బీఁటవెట్టుకొని యెవ్వరు జేరఁగ నీక నల్గడం,గది
సిన కుక్కలం దునుమ గద్దఱిపెంది నొకండు వెన్ను చే,యద
రక ముప్పిడిం బొడిచి యంటఁగఁ బట్టుచుఁ గోలఁగొట్టిన,
నెదలఁగనీక తెచ్చినను మెచ్చుబొసంగెను రాజు వానికిన్.

సీ. వేల్పుమున్నికై వెఱచి పెన్బొదలలో
నొదుఁగు కాటుకకొండకోదమ లనఁగఁ
బొద్దునకై లోఁగి పోయి సందుల దాఁగి
బెదరి వెడలు నిక్కపిల్ల లనఁగ
నచటఁ బల్లఁదముచాయ నంటినట్టుగ నుండఁ
దిరుగులాడెడు నీలితిన్నె లనఁగ
నడవిమున్నీరంచు నరుదెంచి పోలేక
పూని త్రిమ్మరు మబ్బుకూన లనఁగఁ

తే. దావిగుబ్బలిదెస యేలుదేవ రలిగి
పుడమిఁజూపిన తనబంట్లపూఁప లనఁగఁ
జూడ మేనులు గరుదాల్చు చొప్పు గలుగు
నెలుఁగులను జూచి మది నుబ్బి యెఱుక లెదిరి. 12

క. వడి నొక్కయెలుఁగు చెంచులఁ
గడచి తనుం బొదువ వచ్చుగద్దఱియెఱుకున్

మెడ వట్టికొన్నఁ గ్రిందను
బడి ముప్పిడి నతఁడు బోరఁ బగిలిచి నొంచెన్. 13

క. దానిఁ గని వచ్చి పైఁబడు
వానిని బల్లెములఁ గొంగవాలుల సురెలన్
మేనులు వ్రాలిచి పెంపున
ఱేనికి సంతసము చేసి ఱేసిరి కడఁకన్. 14

వ. అప్పు డొకకొందఱు. 15

ఉ. చెంగటఁ బాఱులేళ్లఁ గని చేతులసన్నల నెడ్ల నిల్పి సి,వ్వం
గులబండ్లు డించి తగ వానికిఁ గన్మఱుఁగు ల్దైరల్చి యా
ముంగలఁ బాఱఁ జూపుటయు మున్పుగ నాయుచుఁబోయి
చేరువం,జంగున దాఁటి పై కుఱికి చంపి కలంచెను వాని
నన్నిటిన్. 16

తే. పెంపుటిఱ్ఱులు కినుకలు పెచచి పోయి
కొమ్మునుమ్ములఁ దగిలించుకొన్న నరిగి
రాజు చూడఁగఁ జెప్పంగరాని కడిమి
నీఁటియలఁ గ్రుమ్మి నొంచిరి లేఁటిమగల. 17

క. ఎద్దులు మఱుఁగులుగాఁ జని
గద్దరులై చేరుపెన్మైకంబుల నాలో
నుద్దవిడి నొంచి రలవున
నద్దిరయని యయ్యయాతి యబ్బురపడఁగన్. 18

క. మిడి బోనులఁ గాలుచ్చులఁ
బడఁదోలియుఁ బోఁగులోను పఱిచియు లేళ్లన్
వడిగల జింకల నెల్లం
బొడిచిరి కడుఁ జెంచు లాఱుపులఁ జద లదరన్. 19

వ. అప్పుడు. 20

ఆ. పాడివేఁటఁ జూడఁ బదరెడు రాఱేని
మది యొఱింగి తడవు మనిన వెలిచె
కౌఁజు కారుకోడి కక్కెర పూరేడు
చింద లున్నగూళ్లు చేరఁదెచ్చి. 21

క. ఎడఁ గలుగఁ బెట్టి తలుపు
ల్వడ నవి గావించు రవలి విని చని గూళ్లం
బడుపులుఁగుల నుసులుతోఁ
గడు వేడుకఁ దెచ్చి యొకఁడు కానుక చేసెఁ. 22

తే. అపుడు నిడివేఁట యిడుమని యానతిచ్చు
రాజుముంగలికడఁకుఁ జేరంగవచ్చి
లగుడు సాళ్వంబు డేగ లోనుగను గల్గు
వేఁటపుల్గుల విడిచిన వింటి కెగసి. 23

సీ. కొక్కెరపూరేడు గోఱువంక లావుక
పొన్నంగి కోవెల కన్నలేడి
బెళగువ్వ బాతులావిల పూఁపతప్పుడు
గాఁడు నెమిలి పాలకాకి చిలుక
బలితపువెలిచె పావళము తీతువు చింద
కక్కెర యేట్రింత కారుకోడి
కౌఁజు బెగ్గురు నీరుకాకి కంకణమును
కొంగ దాబయగువ్వ వంగపండు
తే మొదలుగాఁ గల్గువానిని మెదలనీక
కదిసి నున్గోళ్లకొనలను గుదిచి పట్టి

పొదలుచును తేనిమదికి నింపొదవఁజేసె
నెలమి నప్పుడు విడివేఁటపులుఁగులెల్ల. 24

తే. అంత నారాచవేలుపుహాళి యొత్తిఁగి
కడిమితోడుత నవ్వేఁటకాండ్రు కదఁగి
పొదవులైయుండు తెఱలెత్తి పోఁగుదిర్చి
బలుమెకంబుల వలలందుఁ బడఁగ నార్చి. 25

క. పిడుగులచప్పుడువడువునఁ
గడురొప్పెడు మెకపుగద్దికల కలుకకయే
కడలవెడలంగ సీయక
పొడువఁగ నాచవలె నింగి బోరుకలంగెన్. 26

శా. రాజండెన్ బలుపైన వేఁటతమిచే రాగిల్లి కెంగేలిపై, నేజా
ద్రిప్పుచు లాగి వాగె బలిమిన్ దేయంచు నొక్కుమ్మడిం,
దేజీఁదోలిన ముందువెక్కరుగ కెంతే భీతులో బ్రుంగి తా,
మేజాడం జనఁగా నెఱుంగ కొడిఁగెన్ హెచ్చైచ్చి మెకంబు
లెవ్వసన్. 27

వ. ఇట్లు గాలిం గేలిగొను నురవడి మెఱవడి గారవంపు వారు
వంబు నదలించి తెరలోనికిం గదలించి. 28

క. పొడిచిన నేజావెంటనె
వడిఁ బైకొని చొకళించి వచ్చినపులుల
న్నెడ లెడలించెను బెడిదపు
టడిదంబున నేల గప్పినట్టుగ నుండన్. 29

క. ఆపగిది వ్రేసి యుడుగక
యేపున సింగిణికి నారి యెక్కించి వడిం

గోపుల బెబ్బులులం గని
తూపులకు న్వానినోళ్లు దొనలుగఁ జేసెన్. 30

మహాస్రగ్ధర. అనుకుంజాపు ల్దగం దా మదుగులు పుడమిన్
హస్తినీకేగు లెల్లం, గని తేజీఁ దోలి యంటం గదుముచు
మెఱుఁగుల్ గ్రమ్ముచుండంగ మున్నే, సినతూపు ల్వెండి
యొంటం జెలఁగుచుఁ దునుకల్ చేసి చేనేర్పుమీఱం, దన
వాలుంగంటికన్నుల్ దలఁపుచు మదిలో దాఁచియున్నట్టి
కూర్మిన్. 31

స్రగ్ధర. తుండించె స్మన్నుఁబిళ్లం దునిమెఁ గణుదులం ద్రుంచెఁ
జివ్వంగిమూఁకం, జెండాడెం గొండగొర్లం జెలిగ నెలుఁగులం
జించెఁ గార్పోతుల న్మై, కండల్గాఁ జేసె నిర్గం గలఁచెఁ జిఱు
తలన్ గండ్రికల్ చేసి నేల, న్నిండించెన్ దుప్పులం బన్నిద
మున శొకటి న్గాకయుండంగ నచ్చోన్. 32

క. ఇటువలె వేఁటాడెడుతఱిఁ
దటుకున నొకయిఱ్ఱి తెరలుదాఁటి వడిం జెం
గట నుఱుక నెఱుకుదొరలా
ర్చుటయున్ ఱేఁడలుక దానివొప్పున నొంటిన్. 33

వ. చనం జన ముందట. 34

సీ. చల్లనితలఁపుఱాబల్ల మీఁదటఁ జిల్ల
జీర్కులాడెడు వేల్పుఁజేడియలును
దమపాటఁ గరఁగు నిద్దపుఱాలునీటనం
దఱునోలలాడు కిన్నరులగములు
గవులజేజేనప్పుకాండ్రతో వలరాచ
మచ్చికఁ బెరలాడు నచ్చరలును

బచ్చలగనులపైఁ బసిమి పచ్చికయంచు
వడి మేయవచ్చిన పొదుకుఁబసులుఁ

తే. గెంపునెలవులుగాంచి యుంకించి తమ్మి
కొలఁకు లని వచ్చి కాకున్నఁ గలఁగి యపుడు
మగుడ నేగెడు నంచలఁ దగిలిపట్టి
మెలఁగు తెఱగంటి కొమిరెలుఁ గలిగి మఱియు. 35

సీ. బెట్టుగా నడివంకఁ జుట్టివచ్చిన మబ్బు
వెలయు నేనికతోలు వలువ గాఁగఁ
పైనుండి క్రిందికిఁ బర్వు జేగుఱు టేఱు
లోడలప్రేలెడు పల్లజడలుగాఁగ
నెత్తంబుక్రిందటి నెత్తమ్మికెంపుటా
గనిపెంపువేలిమికన్ను గాఁగ
ననయంబుఁ దొరఁగి పేరినమంచువెన్నెలల్
చిలికెడునెమ్మేని తెలుపుగాఁగ

తే. నెపుడుఁ బాయకయున్నమిన్నేఱు దనరఁ
బెర్మిగొండలఱేఁడను పేరుమెఱయ
వేల్పుమలవింటి దేవర పొల్పుదాల్చు
జన్నపుండిండివిడిమట్టు చలువగట్టు. 36

ఉ. మించినయామువేనుఁగుల మీఁదికిఁ జెంగున దాఁటి యా
దలల్, చించిన గోళ్లలోఁ దవిలి చింకిన ముత్తెములెల్లఁ
జట్లపై, మంచునఁ జేరి దాకొనిన మాటికి నమ్ములఁ ద్రవ్వి
త్రవ్వి య,చ్చెంచునెలంత లేఱుదురు సింగపుఁజాడ లెఱింగి
యచ్చటన్. 37

క. వలిగాలి నెలుకుబిడ్డలు
నెలవులకడ కెంపుటాకు నిప్పుక లనుచుం
జలిగ్రాఁగఁగ వత్తురు త
ల్లులచంకలు డిగ్గి నిచ్చలుం దగ నచటన్. 38

ఉ. విన్నన నేగుతామరలవిందుకిలాతపు నీడ లెప్పుడున్
వెన్నెలరాచటాలఁగని వెళ్లక నీళ్లమునింగి యున్న వీ
మన్న లటంచుఁ జెంచెతలు మాటికి నమ్ములనేసి నాటమిన్
మిన్నక సిగ్గునం గదలి మెల్లనఁబోవుదు రిండ్లపట్లకున్. 39

వ. మఱియు జూపఱ మరులుగొలుపుచు మరునియురులసరులై యిరులుకొను కఱకుఁజూలుకుఁజూపుల కోపులవలపులు గొలుపు నెలుకుటిలుకుగుబ్బెతల విప్పఁగప్పఁగొప్పులయొప్పులు గని తెమలి నెమలిపించంబులనుచు వెఱచి పఱచి యందపు గందపుమ్రాఁకులమోకలఁ బెట్టుఁ జుట్టుకొను చిలువలతలల మినుకులకునుకు లగుమానికంబుల రంజిలు కెంజాయ చిగురని పొగరున నెగిరి వచ్చు కోయిలలును వడివడి మీఁదికడ నడరుచు బీరపుఁగుప్పలై తిప్పలకుం గొప్పలగు దుప్పలకుం గాక బెగ్గిలి నేలకు డిగు పెంజిలువలుం బోలె మలల చఱుల మలకలై జాలుసెలయేఱులును జలువనెలవు లగు కలువరాచటాచలుకలపై వలపుతోఁ బడుకొలఁకుల కెలఁకులం దగు మొగిలు తెరల యొరలసుఱుంగునం గరంగుచు మగువల బిగువుగవుంగిళ్లఁ జొక్కు జక్కవల పెక్కువలును ముసవులై సింగంపు జంగిలి కరవులై విరువులగు నరవలం గరువలిమేపుడు దొరపడగలపై నిగుడు సొంపులగు కెంపుల రంగులు తొంగలించి మీఁదికిం బచరించె నన

మించు తలిరుమ్రాఁకులునుం గలుగు నగ్గుబ్బలి సోయగంపు
టుబ్బునకు మై నిబ్బరికింప నబ్బురపడి యబ్బలియుండు
తనలోన. 40

మత్తకోకిల. నీటి పుట్టుగుపట్టి యెన్నఁడు నెమ్మిఁ గానఁగ లేని
యమ్మేటివేలుపురాయఁ డామరుమేపుకందొర మామగా
నేటి నీటుతనంబు సేసెనొ యీవడంకువ లంచుఁ దా
మాటికిం గొనియాడుచుం జని మన్నుతేఁ డటనుండటన్.

సీ. ఉబ్బు బుగ్గలు గబ్బిగుబ్బలు గాఁగ బి
త్తర మైన తరగలు తరులు గాఁగ
జాలగు తొగలు ముత్యాలపేరులు గాఁగ
మురువగు వెలిదమ్మి మోముగాఁగఁ
దోరంపుఁదామరతూండ్లు చేతులు గాఁగ
నలతేఁటిచాల్పు నూగారు గాఁగఁ
బలులోఁతుసుడియె పొక్కిలి గాఁగ మిక్కిలి
కొమరైన చిందంబు కటిక గాఁగఁ
తే. గప్పు గల నాఁచు గొప్పైన కొప్పు గాఁగ
మేఁతలిడు నంచ లిరువంక మూఁతి గఱవ
రాణ దిలకించు పూఁదీఁగె వీణెగాఁగఁ
బలుకు దెలనాఁగయును బోలె నలరి మఱియు. 42

సీ. ఇసుమునఁ గావించి యెఱఁగి జాబిలితాల్పుఁ
దగఁ గొల్చు నజ్జడదారితుటుము
గాలి మోగిరముగాఁగను నీటిలోనఁ ద
బము లొనర్చెడు నిరాబారిగములు

నేచవు ల్మను మాని లోచూపుగా మిన్కు
కడలఁ దోఁచువెలుంగుఁ గాంచువారుఁ
గ్రుంకి యానీటికెలంకు లందును వన్నె
మ్రుగ్గువెట్టెడు వేల్పు ముద్దియలును
తే. బసిఁడి వేఁడెడువారికి నొసఁగ వచ్చి
దరుల నిల్చిన జేజేలదొరలుఁ గడల
నడవిపసుపులు మెదిచి పైనలఁదు తబిసి
కన్నియలపిండు నెంతయుఁ గలుగుదాని. 43.

సీ. తులకించు వేలుపుదొరలకేళాకూళి
పసిఁడికెందమ్ముల పంటచేను
జుట్టు నట్టువ తేజిజోదుఁ గాంచిన దంట
సగరు వెగిననాఁటి ముగితిత్రోవ
బెడిదంపుజడదారితోఁడఁ దూఱినవలంతి
నలువవారువములు చెలఁగుచోటు
జగములు మూఁటిపైఁ జంగజాఁచినతాఁగ
నుడుగుల చెలిమానుయడుగుఁ జెమరు
తే. సరగఁ దనుఁ జూచు వారి కెవ్వరికి నైన
మలబిడారును పులకల నలరు పేరుఁ
బంట తేరును వేలిమికంటి తీరు
నొసఁగుప్రోడయునై చాల నొనరుదాని. 44

క. రంగుగఁ జూపఱకోర్కు లొ
సంగఁ దోఁపంబు లడఁపఁ జనుదెంచిన యా
గంగం గని మై యొల్లను
బొంగం దగ మ్రొక్కె రాచపుట్టువు మదిలోన్. 45.

సరసిజవృత్తము. కప్పఁగఁ దోలుం గొప్పున పాలుం గనువిను
కులనోడికము లగుసరులుం, దిప్ప బిడారుం ద్రిప్పని తేరుం
దిరముగఁ జదువులు దెలిపెడి తెవెయుం, గప్పగుతూపున్
గొప్పగురూపుం గడలిని దఱదఁగఁ గలిగిన పువ్వుం, దప్పక
యిచ్చు న్విప్పుగ మెచ్చుం దను నటు పొడఁగనఁ దడవెవ్వ
రికిన్. 46

వ. అని యమ్మున్నీటిరాణిచెన్ను మాటికిం గొనియాడుచుఁ
గొంతద వ్వరిగి యచ్చట.

తోదకము. మావులుఁ జిన్నలు మాదిపలంబుల్
క్రోవులుఁ బొన్నలు గోఁగులు నిమ్మల్
మోవులు రోవులు మోదుగు లొద్దుల్
రావులు నిప్పలు రాణ దలిర్పన్. 47

సీ. మదిఁ గూర్ము లుప్పొంగ మొదవు బాలెంతల
పురుడోము ముదుసలిపులులకదుపు
బలుదాదులగుచు బెబ్బులబిడ్డలను నిచ్చ
విసువక పెంచు నాఁ బసులకదుపు
తెలమి ముంగిసపిల్ల లెండ దాఁకకయుండఁ
బడగ లడ్డముపట్టు పాఁపగములు
నెలికపూపల వీఁపు లెక్కించుకొని సారె
నలరించు జంగుపిల్లులతుటుములుఁ

తే. జేరి సింగంపుఁ *బిల్లల చెమటలాఱఁ
జెవుల విసరెడు నేనికచేడియలును
గొరు లాముస నోడ లెఱుంగమిని జూచి
మేఁత లందిచ్చు తెఱనోటిమొసము లడరు. 48

---

*కొదమల-పాఠాంతరము.

సీ. ఆఱుఁగట్టిన కావిచీరలకెంజాయ
చిగురుజొంపంబుల చెన్నుఁ బెంప
నోలి నిచ్చలుఁ జేయు వేలిమి పొగలు తు
మ్మెదదిమ్ములకు రంగు లొదవఁజేయఁ
దులకించు మూఁడవ తొలిపల్కు-రవలి కో
వెలకూఁతలకు నొక్కవింత నెఱప
ముంగిళ్ల బాసవా ల్బుద్ధియ లిడిన మ్ము
గ్గులు పువ్వులకు నిండు తెలివి నింపఁ

తే. గలుగుమ్రాఁకులు జన్నంపుఁగంబములును
దడఁబడంగను దగు నొక్కతబిసితోఁటఁ
గాంచి యబ్బురపడి కోర్కు-గడలు కొనఁగ
రాచవేలుపుతేఁడు చేరంగ వచ్చి. 49

సీ. పటికంపుమురువులు, పాఁపకొప్పు లటంచుఁ
జిలువలతేండ్లు చేతులఁ బెనంగ
జడలలో నిండ గూండ్లిడినపుల్గుల మ్రోఁత
చెలఁగుచు నల్గడల్ చెవుడు పఱుప
గమిగూడి నరపగడ్డము వట్టి వ్రేలుచుఁ
జింకిలీకంబులు చేరియుఱుక
బెట్టుగా మైనిండఁ బెట్టిన చెదలకై
గొఱవంక లెప్పుడు గోళ్లఁ ద్రవ్వఁ

తే. బ్రాఁతచదువులతుదల నేర్పడినమెఱుఁగు
మదిని గనుఁగొంచుఁ దా వెలి మఱచి కడిఁది
దబము గావించు జాబాలిదండ కరిగి
ముందఱికి నేఁగి సాఁగిలి మ్రొక్కుటయును. 50

వ. అప్పు డాచప్పు డాలించి. 51

తే. అల్లనల్లన కనువిచ్చి యతనిమేని
సోయగంబును బీరంబు దొప్పు మురువుఁ
దడవుగాఁ జూచి మదిని సంతసము గ్రమ్మ
నపుడు జడదారి రాయఁ డిట్లనుచుఁ బలికె. 52

క. అన్నా నీపే రెవ్వరు
నిన్నుం గనుఁగొన్న నహుషునిం జూచిన య
ట్లున్నది యారా వేలుపు
గన్నకొమారుఁడవె నీదు కైవడి దోఁచెన్. 53

చ. అనవిని రాచవేల్పు దొర యాయనఁ గన్గొని కూర్మి నెమ్మదిం
బెనఁగొన నయ్య నే నహుషుబిడ్డఁడఁ బేరు యయాతి
వేఁటకో, పున సవరించినం దెరలు బోనులు గైకొనకొక్క
యిట్టి వచ్చినఁ జనుదెంచినాఁడ నది చేపడునోయను హాళి
తోడుతన్ 54

వ. అనవుడుఁ జేరువం దగినయెడం బుషిమిత్రుం డాగ్రుండ
నేమించి గారవించి యి ట్లనియె 55

క. రక్కసులు వేదబంబుల
మిక్కిలి నాముకొని కొట్టుమిట్టాడంగా
నక్కట యొకమెకమునకై
యిక్కానలనొంటిఁ దిరుగు టిది తగవగునే. 56

క. మును పొకరక్కసి మెకమై
తన ముందటి కేగుదేర దాని వెనుకఁ దాఁ
జనుదెంచి కాదె రాముఁడు
నను వేదుచు మోసపోయి యలజడి పడియెన్. 57

ఉ. నావుడు నయ్యయాతి మదినాటినప్రేముడి ముజ్జగంబులం
బ్రోవఁగఁ గావ బీరమునఁ బొల్పగు రాముఁడు నట్టిబూ
మెచే, నేవగ మోసపోయె నతఁడేమిటఁ దాఁగడ తేత
నాకునో, దేవర యానతీవలయుఁ దేటపడ న్విన వేడుక
య్యెడుఁ. 58

వ. అని యడుగుటయును. 59

జాబాలి రామాయణకథ యయాతికిఁ జెప్పుట.

చ. అలరఁ బులస్త్యనుద్దుకొడు కైతగు విశ్రవసుండు రావణుం
బెలు చగుకుంభకర్ణుని విభీషణుఁ గాంచిన వారు మీఱిచే
బలువునఁ నెల్లెడ న్గెలిచి పైఁడిదొరం దెగి పాఱఁ ద్రోలి ని
చ్చలమునఁ దావిగట్టుకడ సంద్రములోపలిదీవి యేలుచుఁ.

క. ఎనలేనికడిమి పెంపున
ననిమీఱిన యింద్రజిత్తు నతికాయుని న
క్షుని ద్రిశిరుఁ గాంచె రావణుఁ
డనయంబును జగము లెల్ల నలజడిఁజెందఁ. 61

శా. ఇట్లట్లుండును బోవరాక వగతో నెల్లప్పుడు న్వేలుపుల్
వెట్టం గొట్టమునేయ మత్తిలి వడి న్వెన్నెటికాల్పున్నయా
గట్టుఁ బిట్టుపెకల్చి రావణుఁడనంగా మీఱి రాకాసి పెం
బట్టంబెలె నతండు తమ్ముగవ యెప్పట్లుం దనుం గొల్వఁగఁ.

వ. ఇట్లుండును నెదురులేక యతండు లెక్కకు మిక్కిలి యగు
రక్కసిమూఁకల ప్రేఁకంబులతో జగంబులు వగలం బొగుల
నెట్టికొని కుతిలవెట్టుచు నొక్కనాఁడు. 63

క. అలవోకయుఁ బలె జేజే
నెలవుపయిఁ దాడివెట్టునిగఁ దనబంట్లం

బిలిపించి సొంపు పెంపున
జెలఁగుచుఁ బయనంపుఁదముకు జేయించుటయున్. 64

శా. రాలెం జుక్కలు గుబ్బలు ల్వాగిలె సంద్రంబు ల్గలంగె న్వడి
న్నేలం గుమ్మరి సారి పోల్కిఁ దిరిగెన్ బ్రీలెన్ దెస ల్బీతుచేఁ
దూలె న్వేలుపు లింకి పాఁపనెలవుం దోడ్తో వెతంబొందె వే
జాలిం జెందిరి జేసికంటిదొరయున్ సైరింప కావెన్నఁడున్.

వ. ఇట్లు తముకు సేయించి కడిమిరక్కసుల పెక్కువల బెడిదం
పునడకం బుడమి గ్రక్కదలఁ గదలి చని వెండికొండ కెలం
కుల మొనలు విడియించె నప్పుడు. 66

సూర్యాస్తమయవర్ణనము.

తే. సరగ మిన్ననుకమ్మరి సంజకొలిమి
బెట్టుగాఁ గాల్చి బంగారుచుట్టువాలు
పదను వెట్టఁగఁ గొనిపోయి పట్టలేక
విడిచె ననఁ బ్రొద్దు పడమటికడలి మునిఁగె. 67

క. కడకడలి వేఁడివెలుఁగను
జడదారి వడి న్మునుంగఁ జని జేగుఱుప
చ్చడ మాఱఁగట్టెఁ దరి ననఁ
బడమట నెఱసంజ నిండె బలుపుగ మఱియున్ 68

సీ. పూనికఁ దగునీటితేనిపసిండియు
ప్పరిగె వాకిటి తోఁపు తెర యనంగఁ
గ్రుంకు మెట్టునవేల్పుఁ గొమ్మ లాడుచుఁ జల్లఁ
దులకించు చెంద్రపు దు మ్మనంగఁ
గడుసొంపుచే నొప్పు పడమటిమలమీఁది
టెఱులందుఁ గెంపులచాయ లనఁగఁ

దమినాడు తెలిగంటికొమరులు గావింపఁ
బొలుపొందు పగడంపుఁబలుక యనఁగఁ
తే. బ్రొద్దువాసినవంత లోఁ బొడముచుండ
మునుఁగు కెందమ్మిరేకులమూఁక యనఁగ
విరియుచెందొవననలకు వెన్న పెట్టి
నిండె నెఱసంజ కన్నులపండు వగుచు. 69

వ. అప్పుడు. 70

సీ. నింగిపేరింటి మున్నీటిలో నప్పుడ
పొడమిన బెడిదంపుబుగ్గ లనఁగ
నాకసం బనుమ్రానియందు నొక్కుమ్మడిఁ
బూచిన తెలిచాయపువ్వు లనఁగ
మిన్ను నుకొలనిలో మెఱుఁగెక్కి విరియుచుఁ
జిగినుల్లసిల్లెడు తొగ లనంగఁ
జద లను నల్లపచ్చడముపైఁ బచరింపఁ
దిలకించు నాణెముత్తెము లనంగఁ
తే. గదిసి వలరాచమేపుఁడుఁగంటివేల్పు
జడలలోనుండి వడియుచుఁ గడితపడిన
తేటవేలుపుటేటిపెన్నీటిబొట్టు
లనఁగఁ జుక్కలు గనుపట్టె నలరుఁదెలివి. 71

చ. తలఁప ననుంగు లైన యలతమ్ములలోపలి ఝాఁగెఁగాక తా
వెలికెట కేగఁగాఁ గలఁడు వేఁడివెలుం గని పేర్చి యార్పు
చుఁ, సిలుఁగులఁ బెట్టఁగా వెదకు చీఁకటి సోఁకుడు పిల్ల
లో యనం, గొలఁకులఁ ద్రిమ్మరం దొడఁగెఁ గూర్కుక
మ్రోయుచు గండుఁదుమ్మెదల్. 72

క. తమ్ములు మొగిడించినఁ దమ
కొమ్మలులోఁ జిక్కి నిక్కుకూరిమిఁ జుట్టుం
ద్రిమ్మరు మగతుమ్మెద లా
నెమ్మది వగ గాకయున్న నెలఁతలఁ బాయన్. 73

క ఇరులు బలియుచును వలకుల్
కరమరులై కరుడుకట్టి కదిసినకరణిం
బరఁగఁగఁ దోఁచుడుఁ గాటుక
కరవటముంబోలె నిజ్జగంబు దనర్చెన్. 74

తే. పూని పదిరెండుప్రొద్దులుఁ బొడిచెనేని
యిందులోఁ గానవచ్చునె యించుకైన
ననఁగఁ గలిగిన వన్నియ లలమి తనదు
రూపుగా మాఱి చీఁకటి యేపు చూపె. 75

తే. తనకుఁ బగయగు ప్రొద్దున వెనకి కనక
కనలు చీఁకటిరక్కసికన్నులందుఁ
దొరుఁగు కణకణమను నిప్పుతునుక లనఁగఁ
బొలిచె నెడనెడ మిణుఁగుఱుఁబుర్వు లంత. 76

క. వెలిచాయ దోఁచెఁ దూరుపు
వలనం దగఁ దమ్మివిరులు వాతులమూయన్
నెలచూలన వెలవెల నగు
తొలుకడ యను నెలఁతమొగము తోరపుజిగిగాన్. 77

క. కర మలరెఁ దూర్పుమలఁ
జందురుఁ డాదట నిర్గసోఁకుఁ దునుముటకై వే
గిర మాకసంపుఁగఱిదే
వర పంపిన కెంపుఁజొట్టువాలుం బోలెన్. 78

తే. వీణె యక్కున హత్తించి విన్ననాఁగ
వఱలువెన్నని గొలువంగ వచ్చు చివ్వ
కూటితబిసియు బలెఁ గందు గొనబుమీఱఁ
జందురుం డల్లనల్లనఁ జదలఁ బ్రాఁకె. 79

క. ఆతతి వెన్నెలదగు రు
జ్జాతా జాబిల్లి వెజ్జు జననున కెల్లన్
రాతిరి సోఁకిన చీఁకటి
బూతము విడువంగఁ జల్లు*బూతియుఁ బోలెన్. 80

సీ. †వేల్పురాయఁడు దన వెలిమావుఁ దెలిగారు
నీగిమూఁకులఁగాన కెవఁగలంగఁ
గఱిమేనివారు పాలకడలిఁ జిల్వలతేనిఁ
దెలిదీవిఁ గనలేక తిరుగుచుండ
ముక్కంటి వలిగట్టు నిక్కమెట్టును నాల
పోతుఁ గానక చాల బీతుకుడవ
నలుమొగంబులమేటి పలుకుఁదొయ్యలి నంచ
వెలిమేనిగొడుకును వెదకఁబోవ
తే. నన్ని రంగులు తనరంగు లై తలిర్ప
నిగిడి తెలిచాయ వెల్లియై నిండె ననఁగ
నిక్కి జగముల నెల్లను బిక్కటిల్లి
నిలిచి పొంగుచుఁ బండువెన్నెల దనర్చె. 81

వ. అప్పుడు. 82

---

* బూతియనంగన్—పా.

† ఈపద్యములో "మహారాజ శ్రీమాన్ జగతి యశసా తే ధవళితే" అను శ్లోకమునభిప్రాయము నిమిడ్చెను.

సీ. అనుకువెన్నెలఁ దాల్చి తునిచి సేవెలుచేసి
వెన్నెలపాలను జున్నొనర్చి
గట్టివెన్నెల పిండిగొట్టి వెన్నెలవెన్న
గలయ వెన్నప్పాలుగా సమర్చి
గడితంపువెన్నెల గండ్రికల్ సిగరిగాఁ
దియ్యవెన్నెలలోనఁ దెచ్చిపెట్టి
యెడల వెన్నెల చక్కెరిడి జోర్కు వెన్నెలఁ
బూనికనాళీలుగాను గూర్చి

తే. పండువెన్నెల యను వెండిపళ్లెరములఁ
జెలఁగి యిల్లాండ్రు వడ్డింపఁ జెలులుఁ దాము
వేడుకలు మీఱ బువ్వంపుఁగూఁడుఁ గుడిచి
పొదలు తమితోడ వెన్నెలపులుఁగు లమరె. 83

వ. అప్పుడు. 84

క. బలు నెనరైనవి గూర్పఁగఁ
బొలి వోవని లేఁతపాయపుం బొగరులతోఁ
దలిమను లెక్కిడి వెన్నెల
పులుఁగులఁ గని తనదుమదిని బొదలు విరాళిన్. 85

వ. వలరాజు పూఁదూపుల కులికి వేలంబు వెలికిం జని
రావణుండు భ్రమ్మరునట్టియెడ. 86

రావణుఁడు రంభను గాంచుట.

సీ. కస్తూరి మొదలుగాఁ గలపంబు చేసిన
గందంబు నునుపూఁతగాఁగఁ బూని
వెన్నెలపొరవంటి వెలిపట్టు వలిపంబు
జిలుఁగుఁబావడ మీఁద నలవరించి

వేలుడుగాఁ దీర్చి కీలుగంటునఁ గ్రొత్త
చనుపకంబుల సరుల్ పెనఁచిచుట్టి
పసిమి నుప్పొంగు మట్టసపుసొమ్ములతోడ
నాణెము త్తైపుఁ బేరు లనువుపఱచి
తే. యందియల మ్రోఁత చెవ్వులకు విందుసేయఁ
జదలనెకసక్కెమాడెడు సన్నగౌను
బిగువుఁజన్నుల వ్రేఁగున బెగడు గుడువ
మరుఁడు దోడుగఁ జనుదెంచు మగువఁ గాంచి. 87

తే. వడివడిం జని యాతఁడో వాలుగంటి
నీదుపే రేమి యెవ్వఁడు నీదుమగఁడు
పూని కాందారిమాందారిప్రొద్దుకడను
నెందుఁ బోయెదు తలిదండ్రు లెవ్వ రనిన. 88

ఉ. రక్కసిరాయ యే వినుము రంభను మిక్కిలి నవ్వుకత్తెనై
జక్కులతేనిపట్టికిని జవ్వన మంతయు జన్నెగట్టి రే
యొక్కతె నుండలేక తని యొద్దికిఁ బోవుచునున్నదాన నే
నక్కడలిం దగం గలుగు టంతయు విన్నదె చెప్పనేటికిన్.

క. తడవయ్యె నాకుఁ బోవలె
విడవయ్య తలంపు లోరుల వెలయాండ్రపయిం
బడిపట్టఁ దగవుగా దిది
సడిసేగియు వచ్చు వేల్పుసామికి నైనన్. 90

తే. అనుఁడు రక్కసిరాయఁడో యతివ జగము
లన్నియును బంపు సేయంగ నున్న నన్ను
రావణునిగా నెఱుంగవో నీవు తమిని
నెఱిఁగితేనియుఁ బలుకుదే యిత్తెఱఁగన. 91

క. <u>సిరి రా మోఁకా లొడ్డిన</u>
కరణిం బైకొనుచు నేన కదియఁగ ననునీ
వెరవుగ విడనాడుచు నొక
తిరిపెపుఁజెలిపట్టిఁ జేరఁ దివిరెద వేమీ. 92

వ. అని పలికి తలంపు నిలుపనోపక పయింబడం దమకించు నతని
తలంపెఱింగి రక్కసున కది యిట్లనియె. 93

ఉ. కోడిగ మేటికయ్య నలకూబరుఁ డంటినదానఁ గాన నేఁ
గోడల నీకు నావుడును గొంచక యాతఁడు కూర్మి హెచ్చఁగాఁ
జేడియ యేటిమాటలివి చెల్లనటే వెలయాలి కిచ్చటం
బాడియు వావియుం గలదె పల్కకుమట్లను గాక వెండియున్.

క. వెలయాలుఁ జెఱువుఁ దెరువుం
జలిపందిరి యొకరిసొమ్మె సమకూర్చి మదిన్
దలపోసి చూచి తెలిసినఁ
దలిరాకుంబోఁడి యింకఁ దరితీపేలా. 95

వ. అని పలికి. 96

తే. బలిమిఁ బైఁబడి వలరాచపని యొనర్చి
విడిచి రక్కసిదొర వోయె వేలమునకుఁ
దమ్మికంటియు నాతఁడు తగవుదొఱఁగి
తన్నుఁజేసినచేఁతకుఁ దలఁకుమదిని. 97

సీ. బలిమితో బిగ్గరఁ బదినోళ్ల నానఁగా
సొంపఱు జిగిమోవి కెంపుతోడఁ
సెలగ చేతుల గోళ్లఁ జీర నెత్తుటఁదోఁగి
నజ్జునజ్జయినచన్మలలతోడఁ

గదిసి మై కందంగఁ గౌఁగిట బిగియింపఁ
జొక్కి ళ్లువోయిన సొమ్ముతోడ
మొనసిన తమిఁ బోఁకముడి దివ్వఁ బెనఁగఁగాఁ
జినిఁగిన నుంజల్వచేలతోడ

తే. నొప్పి కెలుఁగక తనలావుఁజూపి కలయ
బడలి యదవదయైయున్న యొడలితోడఁ
గాఁక నీడ్చిన విడిన కీల్గంటుతోడ
వచ్చె నలకూబరుం డున్నవఁలని కలిన. 98

క. వచ్చి తనయడుగులం బడి
యచ్చరపూఁబోఁడి వానికంతయుఁ జెప్పెన్
హెచ్చగుచుఁ గినుక మనలోఁ
బిచ్చిల నప్పసిఁడితేనిబిడ్డఁడు గడిమిన్. 99

క. ఇదిమొదలుగాఁగ బలిమిన్
ముదితలఁ దాఁబట్టనేని ముదితలలువడిన్
బది వగిలి పొలియుఁ గా కని
యదరుచు రావణునిఁగూర్చి యలుకం బలికెన్. 100

వ. అంత. 101

చ. పొదలెడునట్టి చుక్క లనుపువ్వులు చాల విదుర్వ నొప్పన
చ్చదలను సజ్జ రే యనెడుచానయుఁ దాఁ దెలిరంగుగంద
మొప్పిదముగఁ జిల్గఁగాఁ బెనఁగె చట్టగు నాయలఁతం
గలంగుచున్, నిదురకుఁ బోలెఁ గ్రుంకుమలనెత్తము చేరెను
జందురుం డొగిన్. 102

క. తెగి యపుడ నిగిడి మగుడం
జిగిరించిన పగటివేరిచెట్టును బోలెం

దగదగ మనియొడు కెంపనఁ
దగి సంజ దనర్చె మిగులఁ దార్కొను తెలివిన్. 103

సీ. అరయ వెన్నుఁడె దేవ రని వేల్పుగమి చాటఁ
గా నెత్తుపైఁడిజేగంట యనఁగఁ
దొలుకడ కడలిలోఁ దిలకించు సిరిగేస్తు
నక్కునఁదగు నీటియిక్క యనఁగఁ
జేజేలరాయని తేజీతలాట మై
పరఁగెడుపికిలిపూబంతి యనఁగఁ
దూరుపునాఁడేలుదొరపట్టి నీటుతోఁ
గేలఁబూనినకెంపుగేడె మనఁగ
తే. నిట్టపుట్టగు గట్టునినెట్టమునను
సొంపుచేనొప్పు తామరకెంపనంగ
మొదలిమువ్వురతేజువెన్నుద్దయైన
ప్రొద్దుకెంజాయ నెంతయుఁ బొడమి యొప్పె. 104

వ. అట్టియెడ రావణుండు. 105

సీ. చని యింగలము వేఁడి చల్లార్చి యల్కతో
జమునిబీరంబెల్లఁ జక్కఁబెట్టి
కొలముపాఁగెమున నప్పొలసుదిండిని నిల్పి
తెగినీటిఱేనిపెంపిగుఱఁజేసి
గాడుపు నెందేని కదలిపోఁ దూలించి
యలక నేలెడువాని కలిమినాఁచి
తివిరి జాబిలితాల్పుఁ దిరిపంబు గావించి
వేల్పురాయనిసొంపు ప్రేలఁగెల్చి

తే. బలువు చే వారినెలవులు పాడుచేసి
చెలఁగి జేజేలకొమ్మలఁ జెఱలువట్టి
కలన నెదిరింప నెవ్వరిఁ గాన కపుడు
కదలెఁ దనదీవి కలరి రక్కసులఱేఁడు. 106

క. ఈకరణిం బదిమొగముల
రాకాసి యొనర్చినట్టి రాయిడి చేతం
జీకాకగుచును వేలుపు
లాకటిదేవరకు నుడువ నరుగుచు నెదుటన్. 107

సీ. కరువలి నెగయు తుంపరుల ముమ్మర మెల్లఁ
గ్రమ్మెడు పుష్పాళి దుమ్ము గాఁగ
గరము పై గదలెడు తరగల మొత్తముల్
సమకొన్న కొమ్మలగములు గాఁగఁ
దనలోన నెలమిని దరిఁ జేరి యున్నము
త్యాలెల్లఁ దెలిచాయపూలు గాఁగ
గొప్పలై వెన్నెలకుప్పలో యననొప్పు
బలితంపునురుగులు పండ్లుగాఁగ
తే. జాలుకొను తెల్లరంగునఁ జాగమునను
జెలువుమీఱుచు వేలుపుఁజెట్టు వోలెఁ
బరఁగి యెంతయు నుప్పొంగు పాలకడలిఁ
జేరి పలుమాఱు మది సంతసిలుచునుండు. 108

సీ. జగములు గలిగింపఁ జాలునల్వకుఁ బుట్ట
నిల్లైన పొక్కిలితమ్మివానిఁ
దొలుకారుమొగులుపై నలరుమించినమేనఁ
గడునొప్పు పసిఁడిపచ్చడము వానిఁ

గలిమి దేవేరి నక్కలికితోఁబుట్టిన
కెంపు నక్కునఁ దాల్చుసొంపువానిఁ
గొలువవచ్చినప్రొద్దు నెలయు నాఁ జేదోయిఁ
జొట్టల్గుఁ జిందంబు సొగయువాని
తే. నాలిఁ గన్నయ్యఁ దనయంపకోలములిక్కఁ
గట్టకడనొంచి మించినకడిమివానిఁ
బ్రాఁతచదువులతుదల నేర్పడుచు నొప్పు
నడకగలవానిఁ దమబారి నడఁచువాని. 109

చ. చిలువలతేనిమ్మై యనెడుసెజ్జను మించినమంచుగొండ పై,
నలిఁ బొలుపొందు కార్మొగులు నాఁ దగు చామనమేని
నిద్దపుం, జెలువున మీఱు కుందనపుఁజేల మెఱుంగున
నొప్పువెన్నునిం, గలుములచానగేస్తుఁ గని కన్నులనీ రొలు
కంగ మ్రొక్కుచున్ 110

వ పలుదెఱంగులం బొగడి వగలుమిగుల నొగిలి పొగులుచు
నెలుంగు రాలుపడ వేలుపులిట్లనిరి 111

ఉ. కంటికి ఱెప్పచందమునఁ గైకొని దేవర ప్రోవ నిన్నినా,
ళ్లుంటిమి గాక మీదుమది నొప్పరికించిన నొక్కపూఁట
యున్, మంటిమె యొండుచోటు మఱిమాకును గల్గునొ
చూచి మాసిరుల్, గెంటక యుండఁ గావు మదిఁ గీల్కొ
నుప్రేమఁడి మమ్ము నందఱున్. 112

సీ. తునిసి కూఁకటివేళ్లకును బెల్లగిల్లఁగాఁ
బుడుకుమ్రాఁకులు నేలఁ బడఁగఁ ద్రోచి
వాడవాడలఁ గెంపుమేడ లెల్లను జాల
మొదలిమట్లు గలంగఁ జదియఁ దాఁచి

యంగళ్లతావు లెఱుంగ రాకుండంగ
బంగారుగోడల రంగు జెఱిచి
నెలఱాలఁ దీరిన యిలమాళిగలలోని
మేలిమచ్చులు ప్రీలఁ గూలనూకి
తే. యంతఁ బోవక సోఁకుమావంతు లేచి
కొలువ జేజేల రాయనికొలువు మేడ
వైజయంతంబు పుడమిపైఁ వ్రాల ద్రొబ్బె
నుగ్గునుగ్గుగ నతనియేనుఁగులు జేసి. 113

సీ. ఉలుప చాల దటంచు నలుగు వేలుపుఱేని
నంటగా దని యగ్గినంటఁ గట్టుఁ
బోలసుదేఁ డని వేఁడివెలుఁగుపట్టిని గొట్టుఁ
గనికొల్వుఁ డనుచు రక్కసుని నొంచు
నీళ్లు చల్లఁ డటంచు నీటిఱేనిఁ గలంచుఁ
గడువీచి తని గాలి గాసిఁ బెట్టు
నదలించుఁ గానుకకై పైఁడిరాయనిఁ
గడకొత్తి ముక్కంటిజడలు పెఱుకు
తే. సగర వరపుడుఁబనుల కచ్చరలఁబనుచు
నేమి చెప్పుదు మయ్య నూయిడుమపాటుఁ
తలఁచుకొన్నను గుండియల్ తల్లడిల్లు
జియ్య యిఁకనైనఁ బ్రోవలె చిత్తగించి
వ. అని వగచి బలుకు వేలుపులమాట లాలించి వారికి వెన్నుం
డిట్లనియె 114

చ. వెఱవకుఁడయ్య రక్కసుఁడు వేమఱుఁ బెట్టినబాము లెల్లనే
నెఱుఁగనె వానికిన్నలువ యిచ్చినమాట దలంచి దానికిఁ

దఱి యగునంతకున్ మదిని దాళితి నిప్పని వేగఁదీర్తునే
మఱిఁ జనుఁడన్న వారు వగమానుచువచ్చిరి యింకిపట్లకున్.

తే. అంతఁ బ్రొద్దుకాలంబున నలరుమేటి
దశరథుఁడు పెండ్లియయ్యెను దగినసొంపు
మెఱయఁ గౌసల్య కైక సుమిత్ర యనఁగ
వెలసి యొప్పెడు మువ్వురుతలిరుబోండ్ల. 116

వ. అందు. 117

తే. తమ్మిపొక్కిటివేలుపు దశరథునకు
నలరుకౌసల్యకును రాముఁ డనఁగఁ బుట్టెఁ
గైక భరతు సుమిత్ర లక్ష్మణునిఁ జాలఁ
గడిమిమించిన శత్రుఘ్నుఁ గాంచి రలరి. 118

తే. ఎలమి నప్పువుఁబోండ్లకు నిట్లు గలిగి
రాముఁ డన లక్ష్మణుండన రహిని భరతుఁ
డనఁగ శత్రుఘ్నుఁ డనఁగ నెయ్యమున మెఱసి
యిద్ద ఱిద్దఱు కవగూడి యొనసి రెపుడు. 119

వ. ఇట్లు గూడి కందుపొం దెఱుంగని విదియచందురునియందం
బున నానాఁటికి నీటుగలిగి పెరుఁగుచు. 120

క. నెలపూఁదాలుపుపగిదిన్
విలునేర్పున సాటిలేక వెలయుకొమరులన్
లలిఁ జూచి పొంగుదశరథు
కొలువున కరుదెంచె గాధికొడుకు కడంకన్. 121

చ. వెరవున లావునన్ గడిమి బీరమునం బొలుపొందు రాచదే
వర మెఱయంగ నేర్చినకు వాళపుమన్నియుమూఁకనేలతా

ల్పరిబలుగాడ్పు తమ్మిచెలిపట్టిని సంద్రము వేల్పుమ్రానిఁ జం
దురు బలిఁ జాగపున్ మొదవునున్న ఱపించిన యీగినేర్పరి.

క. కలుములకు బేర యనిగెలు
పులవేలుపు రఁ గొమ్మార పుడమిన్ మెయితో
మెలఁగువలరాయ పలుకుల
చిలువలరాయా దురంపుసెకకస్నేటీ. 123

మానిని. కలుములచెలి చాలంగ్గె పుతోఁ బాలవెల్లిం
గలిగి చెలఁగుచుం జాగంబుతో మించు తేవన్
వెలయఁ గొలములోనన్ బీరమున్ లావు మీఱం
గలిగి పొలుచుమైతోఁ గమ్మవిల్వానుమేటీ. 124

గద్య. ఇది శ్రీమదనగోపాలమంత్రప్రసాదలబ్ధ సారస్వత సుకవి
వర్ణనీయ వచోవిభవ భావనామాత్యతనూభవ పొన్ని
కంటివంశవర్య తెలగనార్యప్రణీతంబైన యయాతిచరిత్రం
బనుసచ్చతెనుఁగుఁగబ్బంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

క. సిరిగుబ్బచన్నుఁగొండల
దరులం గఱిమొగులుపగిదిఁ దవిలితిరుగు న
ష్మరుతండ్రి మనుపునసముల
నెరయునమీర్ఖాన సింగిణీసుల్తానా. 1

వ. అటమీఁది తెఱంగు వినుండు. 2

తే. ఇట్లు వచ్చినజడదారి కెదురుగాఁగ
నరిగి సాఁగిలి మ్రొక్కి తా నతఁ డొసంగు
నట్టిదీవనఁ గైకొని యలరి తబిసి
నప్పుడు బంగరుగద్దియయందు నునిచి. 3

క. అడుగుందమ్ములు గూరిమిఁ
గడిగి తగం గారవించి కర మలరుచు న
ప్పుడు వచ్చినపని యే మని
యడిగిన రాతబిసిఁ జూచి యాయనతోడన్. 4

క. వెన్నునిమాఱటరూపై
యెన్నఁగఁ దగినట్టి రాము నీకుఁ బాయమునం
బిన్నని చూడకమఱి నాఁ
జన్నముఁ గావంగఁ బనుపఁజను మనిపలుకన్. 5

వ. ప్రేముడిం గొడుకు ననుపంజాలకుండియు నతనిపరుసఁదనంబునకు వెఱచి యనిచిన ననుచుసంతసంబున నెంతయు రాముఁ డనుఁగుఁదమ్మునితోడ రాజడదారిపజ్జం జనునప్పుడు. 6

చ. పెలుచగురూపుతోఁ బునుకపేరులు దూల వెడందనాలుకన్
నెలవులు నాకికొంచు నిరుసేతులఁ గేడెము వాలుఁ బూని
మై, పొలసుగవు ల్కడుం గదురఁ బొట్టకుఁ గ్గై నటంచు
నార్చుచున్, సొలవక వచ్చుతాటకిఁ గనుంగొని రాజడ
దారి రాముతోన్. 7

క. అదె తాటకి యనురక్కసి
గొదగొని యేతెంచె దీనిఁ గూల్పుము కడు బె

ట్టిద మగుతూపుల నిది యాఁ
డది యని చూడకుము మిగుల డాయఁగవచ్చెన్. 8

క. అని పల్కిన రాముఁడు గ్ర
క్కున లక్ష్మణుచేతివిల్లు గొని యెక్కిడి తూ
పున దానిఁ బుడమిఁ గూల్చెం
దనతమ్మునితోడ రాచతబిసిచెలంగన్. 9

వ. ఇట్లు తాటకిం గూల్చిన. 10

మ. మదిలోఁ గిన్కను బండ్లుగీఁటుకొనుచున్ మారీచుఁ డేతేర బ్రబల్లిదపుందూపున సంద్రమవ్వలికి నోలి న్వానిఁ బోనేసి వే కదియన్వచ్చు సుబాహునిం దునిమి వేడ్కన్ జన్నముం గాచి యా, పిదపన్ రాజడదారివెంట జనకుం బేర్కొంచు రా నర్మిలిన్. 11

క. తవరుచు మిథిలకుఁ జని పెం
పున విల్లెక్కించుపందెమున గెలిచి జగం
బున మించు చాలుపేరిటి
నవఁబోఁడిం బెండ్లియై తనర్చె న్మిగులన్. 12

ఆ. ఇట్లు చాలుపేరియెలనాగఁ బెండ్లియై
గాధిపట్టి ననిచి కదలి చనుచుఁ
దెగి యెదుర్చు రాచపగనేలవేలుపు
బీరమెల్లఁ జక్కఁబెట్టి యంత. 13

సీ. తగఁ బ్రోలికేగిన దశరథుఁ డర్మిలి
రాముఁ బట్టముగట్టురహిఁ యెఱింగి
కైక మానుపఁ దండ్రి కట్టడచేసినఁ
దోన తమ్ముఁడు నాలుఁ దోడురాఁగఁ

ధనవీడు వెడలి కొందలముతో వెనువెంటఁ
జనుదెంచువారల ననిచి పిదపఁ
దొడవు లొల్లక మేటిజడదారిచందము
ల్సవరించుకొని గంగయవలి కరిగి
తే. గుహుని మన్నించి యమ్మేటికోర్కె లొసఁగి
నిలుపుచును జిత్రకూటపుమలకు నేగి
కాంచి తబుసులు తమ్మును గారవింపఁ
నచట నొకకొన్నినాళ్లుండె నంత నిచట. 14

మ. కొడుకుం బాసినవంతఁ దండ్రి తెగినం గోర్కె న్వసిష్ఠుండు
వెన్వడి రాఁగాఁ జని చిత్రకూటమున నన్నం గాంచి రమ్మం
చు వేయడుగుందమ్ములమీఁద వ్రాలుభరతున్ హాళింగడు
న్రాముఁ డప్పు డొడంబాటుగఁ జెప్పి వీటి కతనిం
బుత్తెంచి యాపిమ్మటన్. 15

క. దండక మను కానకుఁ జని
యుండఁగ రావణుని చెలియ లొగిఁ గలయిక కై
దండకు రా లక్ష్మణుఁ డది
మండాడగ ముక్కు సెవుల మనుకువ మాన్పెన్. 16

ఉ. గాసిలుదానిసూఁడునకుఁ గాఁ ద్రిశిరుండుఖరుఁడుదూషణుం
డీసున రాఁగ వారి నని నేపఱఁ ద్రుంచిన రావణుండు దా
తేసి యనుంగురక్కసుల తేనిఁ బసిండి మెకంబురూపుగాఁ
జేసి యలంపఁ బంపుటయు సీత కనుంగొని దానిఁ దెమ్మనన్.

మ. తమ్ముని నాలిఁ గావ నిడి దానిబడిం జని వేడబంబు చె
య్యిమ్ములఁగానలేక యలయించు చుఁబోవఁగఁ గిన్కతోఁడఁదా
నమ్మరివోసి యేయుటయునా మెకమప్పుడు ద్రెళ్లుచుండియో

తమ్ముఁడు లక్ష్మణాఖ్యుఁడు నెదం దురపిల్లుచు సీత పంపినన్. 18

తే ఒరులపని యేమి చేఁజేల దొరలనైనఁ
బోడముకడిమిని గలనిలోఁ బొలియఁజేయు
నన్న బలిమి యెఱింగియు నతివమాట
కులికి లక్ష్మణుఁ డంతంత నొడ్డుకేగ. 19

క ఆతనిఁ గనుఁగొని రాముం
డో తమ్ముఁడ నేలమూల నొక్కతె నిడి యి
ట్లేతెంతు రె యని దూఱుచు
నా తెగిన మొగంబుఁ గొనుచు నపుడేనంగన్. 20

సీ జటదారి గ్రొమ్మెచ్చి తనయొక్క బావమున్
దెలియఁ గొంపోయిన నాఁడు వంటఁ
[illegible] పుండును
లక్ష్మణుం ... నోలసుల వెదకి
పనవఁ గా సీతను గొనిపోవు రక్కసుఁ
గని పోరి మడిసిన కడిఁది పులుఁగు
నకుఁ దగునట్లు చందము దీర్చి యరుగుచుఁ
బంపచేరువ గాలిపట్టిఁ గాంచి

తే. యతఁడు దెలుపంగ సుగ్రీవు నలరఁజేసి
తమ్ముఁ గొలిపించుకొని వానిదాయదైన
వాలిదునుమాడి మఱి తనవాఁడనని
యంగదుని నిల్పికొన్ని నాళ్ళటనుండి. 21

ఆ. నేలచూలి వెదక గాలిబిడ్డఁడు లోను
గాను గలిగినట్టి కడిఁదికొమ్మ

మెకపుగముల నసుప మించి యందఱిలోన
ననుమఁ డుప్పుకడలి యవలి కరిగె. 22

ఆ. సీతఁ గాంచి యల్లఁ జేరి యారావేలు
పానవాలుగాఁగ ననిపినట్టి
యుంగరం బొసంగి యువిదనెమ్మదిలోని
వగపు కొంత కొంత నొగులఁ జేసి. 23

వ. అట్లు రాముఁ డనిపినయానవా లిచ్చి యచ్చెలువం గనిన
యుబ్బునం గొబ్బునం బొంగి సింగారపుఁదోఁట లోనుగాఁ
దోఁపులు వెకలించి కాపు లున్న రక్కసుల వెక్కసంబుగా
నొక్కుమ్మడి నక్షుఁడు మొదలుగాఁ బలువురఁ బొలసుమే
పరుల జముని నెలవున కనిచి పెనఁకువఁ బట్టువడ బెట్టు వేడుక
పడు గాడుపుఁబట్టిమీఁద రాకాసిమొనలు గనలి. 24

క. పట్టికొని కట్టి రావణు
కట్టెదుటను బెట్టి తోఁకఁ గ్రందుగఁ గోకల్
చుట్టించి యింగలంబున
ముట్టించిన ననుమఁ డలిగి మొగ మిగురింపన్. 25

క. ఉలికిపడి యతనివీటం
గలతావులనెల్లఁ గలయఁగాఁ ద్రిస్సరి కో
వెలచాయఁ జేసి మిక్కిలి
యలరుచుఁ బలుమాఱుఁ దుళ్లి నాడుచుఁ గినుకన్. 26

వ. ఇట్లు గావించి యక్కరువలిపట్టి క్రమ్మఱి యక్కొమ్మచేతి
గుఱుతు గొనివచ్చి ముద్దియసుద్ది యుద్దవిడి నెఱిఁగించినం
బొంగి రాముం డతనిం గౌఁగిటం జేర్చి గారవించి యుడు
గర లిచ్చి యనిచినపిమ్మట వేఁడివెలుంగునునుంగుఁజూలిం

బిలిపించి కపిలి దాఁటి చనవలయుం జాటింపు మనవుడు
నతం డట్లచేసిన మఱునాఁడు. 27

ఉ. కొమ్మ మెకంపు వెల్లువలు గొల్వఁగ వేగిర మేగు దెంచి సం
భ్రమ్ముకడం దగన్విడిసి రాజుతమ్ముఁడు చేరవచ్చినన్, రమ్య
నివానికి స్మును పె రక్కసిపట్టు మొసంగి యేటి తేఁ, దమ్మెయిఁ
ద్రోవయిామి మది నల్గుచుఁ దా విలుకేలఁ బూనుచున్. 28

క. కడు నలిగి పుడసిలించియు
బడలింపఁగ లేని కడవపట్టియె మఱినా
బెడిదపుఁదూ పని నారిం
దొడిగిన బలుచిలుకుఁ జూచి తొలఁగుటుడుగుచున్. 29

క. అప్పుడు చూచిన నే మని
చెప్పుదు రక్కసులి కాకిచిప్పలు నిసుమం
గుప్పలు దెప్పలు తెప్పలు
కప్పలు చిక్కంగ దుమ్ము గ్రమ్ముచు నుండెన్. 30

తే. కడలి యప్పు డొడలు గైకొని చను దెంచి
కడిఁది మానికములు కాను కిచ్చి
తప్పు చేసినాఁడఁ దగఁ బ్రోవు మని రాము
నడుగుఁదమ్ములందుఁ బడి వడకుచు. 31

వ. తొలుమినుకులకడలనుం గానరాని యాతేనిం బలుతెఱం
గులం బొగడ. 32

ఉ. తెన్నున కేను గా దనను దేవర మాయన మిజ్జగంబునం
దెన్నటికిం దిరంబగుచు నెన్నిక కెక్కుచు నిల్చునట్టుగాఁ
దిన్నఁగఁ గట్టఁ గట్టఁ జను దెమ్మనినన్ సిరిగన్నతండ్రిఁ దా
మన్నన చేసిపంపి తనమంద గనుంగొని రాముఁ డిట్లనున్.

క. మనవాఁడై సంద్రుఁడు చె
ప్పినమాటలు వింటి రింకఁ బిలుతివకె మల
ల్గొని వచ్చి కట్టఁ గట్టుఁడు
చనవలయుం గడలి దాఁటి పరగున మనకన్. 34

సీ. నెలతాల్పుదేవర యలిగినఁ బనిగాదు
వెండిగుబ్బలి చేక యుండనిండు
నేల గ్రక్కునఁ గ్రుంగ నిల్వరాదేరికిఁ
దెగి యేడుగొండలుఁ దివకరండు
నలి రేయుఁ బగలును నడక గానఁగరాదు
పుట్టుగ్రుంకడుగట్లు [illegible]రండు
దేవళ్లటంకులఁ దివియాట గాదు
లలిఁ బైఁడిమలఁ జేక నిలిపి రండు
తే. మఱియుఁ గడుపేస గలిగిన మలల నరసి
యున్నతావులు గదలింప కునిచి రండు
మీఁరలంచును బిలిచి నేమించి పనుప
నరిగి కొమ్మమెకంబులు నట్లచేసి. 35

తే. వెదకి మఱి కల్లు మల లెల్లఁ గదియఁ జెర్చి
కట్టఁ గట్టినఁ గౌసల్యపట్టి మల్లు
వెల్లువల మున్ను నడిపించి వెనుకఁ గదలి
తమ్ముఁడును దాను మున్నీరు దాఁటి యవల. 36

వ. వేలంబు విడియించి మిడిమేలంబుగా నాలంబునకు వెడలు
రక్కసి యొడయని బెడిదంబున కోర్చి యతనిప్రేకంబులైన
మూఁకల నేలం గూల్చి యంత. 37

సీ. అనిలోన మూలకన్న యతికాయుఁ జంపించి
కడిమి విద్యుజ్జిహ్వుఁ బడఁగవైచి
ఖర్వరోముని మేను కడికండలుగఁ జేసి
పేర్చి విరూపాక్షుఁ బెరడంచి
యింద్రజిత్తును జమునింటికి నంపించి
కుంభకర్ణుని నేలఁ గూలనేసి
బలగంబుతోఁ గూడ బలిమి రావణుఁ ద్రుంచి
మఱియు రక్కసుల సంహతులు నఱచి

తే. పిల్చి లంకాసిప్రోలు విభీషణునకుఁ
స్థిరముగా నిచ్చి సెకబాసఁ దేఱి
చాలు వేరింటి ఫ్రాఁబోఁడి నోలిఁ గూడి
తానుఁ దమ్ముఁడుఁ దగ నయోధ్యకును వచ్చె. 38

క. ఇట్లు వచ్చి రాముఁ డెల్లుతేనిని బ్రోద్దు
మూఁలి గాద్పుపట్టు వాలిబిట్టు
మును విభీషణుండు మొదలైనవారలఁ
గోర్కు లొసంగి యనిపెఁ బెరోకుఁజంగ. 39

వ. ఇప్పగిది సనిచి రాముండు కడలేని సిరులు దొరలరి కడలి కడగాఁగల పుడమిఁ దడవేలె నిక కనుపినుకలినెలవుపుట్టుచే విరివిగాఁ జెప్పంబడి జగంబు లెఱింగిన దగుటం జేసి నీకుం గొంచెంబుగాఁ జెప్పితి నట్లగుట మీవంటివారికి నొంటి నడవి నడ తేరం జన దని యజ్జడదారి గారవించి పంచిన నయ్యాయాతి మగిడి కాఱడవిలోఁ జనుదెంచున ప్పుడు దప్పిగొని నలుగడలుం బరికించి. 40

క. తనదండ మ్రాఁకులన్ లో
మును గట్టిన రాలసంది మొలచిన చెట్లుం
బెనఁగొని చీకటి గ్రమ్మం
గనఁదగు నొకపాడునూయి గనుఁగొని యందున్. 41

సీ. మాటమాత్రై యల్గి మఱుఁగువై డాఁగిన
నీటిరాయని కూర్మి నెలఁత యనఁగ
నామనితోడిసయ్యాటకై యచ్చోటి
కరుగుదెంచిన కానసిరి యనంగఁ
జెలువకన్నియలతోఁ జెలిమి గావింపఁగా
వచ్చిన వలరాచలచ్చి యనఁగ
నడవిసోయగమున కబ్బురమంది క
న్గొనఁగఁ జేరిన పాఁపకొమ్మ యనఁగ
ఆ. నసుఁగుఁజెలిని బోలె నలపుఁదీవియ నూఁది
నిగుడుమనములోని నెగులుచేతఁ
జప్పుడేమియైన సరగ నాలించుచు
నున్నదాని నొక్కయువిదఁ గాంచి. 42

వ. వెఱఁగుపడి వారువంబు డిగ్గి చేరం జనుదెంచిన సయ్య
యాతింగని ము న్నెఱింగినది గాన మదిలోనఁ బొంగునడలు
నిలుపలేక. 43

యయాతి నూతంబడిన దేవయాని నుద్ధరించుట.

క. వలిపెంబుచెఱఁగు మోమున
నెలఁజేరిన మంచుపగిది నెఱయంగాఁ గో
వెల క్రోల్బుచందమున నా
యొలనాఁగ కలంగి పెద్దయెలుఁగున నేడ్చెన్. 44

వ. ఇట్లు తెగి వగచు నమ్మగువం గనుంగొని మది గరంగం గది
య వచ్చి. 45

చ. అడలున నెంతయుం గలఁగి యగ్గలికం గుడిచేయి సాఁచి మై
వడఁకెడు కొమ్మకేలు చెలువంబుగఁ బట్టి యయాతి నూతిలో
వెడలిచి యప్పుడమ్మగువ వేనలిఁ గన్నులు మోముఁ జెక్కులు
న్నెడ చనుదోయి నెన్నడుము మేను పిఱుందును గాంచి
వేడుకన్ 46

క. కర మరుదుగ నప్పొలఁతుక
గరగరికకు వెఱఁగుపడుచుఁ గలికీ నీవె
వ్వరిదాన విందులో నే
కరణిం బడవలసెఁ జెప్పుము కలతెఱఁ గనుడున్. 47

క. తను వెదకవచ్చి యట ని
ల్చినఘూర్ణిక యనెడుదానిఁ జెలికత్తియఁ గ
న్గొన నది యత్తెఱఁ గెల్లను
మును పెఱుఁగుటఁ జేసి రాచముక్కంటిదొరన్. 48

చ. కనుఁగొని నెమ్మది న్నెగులు గ్రమ్మఁగ రక్కసిరొజ్జ యంచుఁ
బే, రొక్కనఁ దగునట్టి శుక్రునకుఁ గూరిమి కూఁతురు దేవ
యాని నాఁ, దనరిన యిన్నెలంత నొకతప్పునకై వృషపర్వు
పట్టి నూ,తను బడఁద్రోచి పోయె నని దానితెఱం గది
విన్నవించినన్. 49

తే. అతివ వృషపర్వుఁ డన నెవ్వఁ డతనియనుఁగుఁ
గూఁతు పేరేమి తనుఁ బట్టి నూతఁ ద్రోయ
నంతపని యేమి చేసె నీయలరుఁబోఁడి
యనుడు నవ్వాలుగంటి యయాతిఁ జూచి. 50

ఘూర్ణిక యయాతికి దేవయానివృత్తాంతము చెప్పుట.

క. విను వృషపర్వుఁ డనంగాఁ
దనరున్ రక్కసులఱేఁడు తన కనిలోనం
బెనఁగఁ దగు మార్తు నెందుం
గని యెఱుఁగక జగములేలుఁ గడలేనిసిరిన్. 51

తే. అతనికూఁతురు శర్మిష్ఠ యనఁగ నొప్పుఁ
గూర్మిసకియలు వేగురు గొల్వనెపుడు
నాచెలియఁ గూడి యాకొమ్మ యాడుకొనుచు
నరమరలులేని చెలుముల ననఁగి పెనఁగి. 52

వ. తిరుగుచు నొక్కనాఁడు 53

క. రంగగు తొడవులఁ బూఁతల
నంగుగఁ గై సేసి యందు నా డెడుతమిచేఁ
బొంగారెడు వేడుకతో
సింగారపుఁదోఁట కరిగెఁ జెలువలుఁ దానున్. 54

సీ. మొదలు తున్మొదడిమ్మురొదలచే నుప్పొంగి
తులకించు పూఁబోదల్ తూఁటిదూఁటి
పలుమాఱు విరులతావులతావు లగుతీవ
యుయ్యేలల్ తగనెక్కి యూఁగియూఁగి
వలిపపయ్యెదలకొంగులు దొలంగఁగ నిక్కి
కొమ్మ లందుచు నన ల్గోసికోసి
పైఁడి మెట్టిక లెక్కి పై కేగి చేతగ
ట్టుండు దాఁగురుమూఁత లాడియాడి

తే. పరువు లెత్తెడు నంచలఁ బట్టిపట్టి
గట్టి పుప్పొడి పెట్టలు మెట్టిమెట్టి

యలసి చెమటలు వాయ నోలాడఁ దలఁచి
యందఱును గూడి కొంతవ వ్వఁగి యచట. ౫౫

సీ. పసిఁడి సోపానములపైఁ గుందికట్టుకై
కడుసుద్దులైన జక్కవలకివలు
పరువంపుఁదోగలవెంబడిఁ గేరి యుప్పవ
[illegible] లాడెడు తేఁ[illegible] దుప్ప
తమకంబు లుప్పొంగఁ దొగగములయొల్ల లెక్క
కవమూఁగు [illegible] యంచ[illegible] ములును
మాఁపికి నె[illegible]ములువుఁ బింపిళ్లు
గుంయు బెగ్గు[illegible] చకోర[illegible]గములు

తే. మలసి చెలువంపుఁగలువలమాటునందు
మేఁత వలఁ[illegible] డాఁగి[illegible]మూఁతలాడు
నీ [illegible]పులుఁగులకొటుకులు నిగిడి [illegible]
సిరుల నీనెడుసొబగు చేఁ జెలఁగి మంటెఁ[illegible]. 6

సీ. నలువగు కలువమొగ్గలు జక్కవ నాఁచు
[illegible] బొందు[illegible] గాఁగఁ
గడు [illegible] సంగము [illegible] గాఁగఁ
దానవ[illegible] [illegible]ము మోము గాఁగఁ
గై[illegible] [illegible] [illegible]లగాఁగఁ బు
[illegible] [illegible] బూ[illegible] గాఁగ
సిరిమీఁవలే మూఁడు సి[illegible] గాఁగఁ
గలుగు లేదీ [illegible]ంబు గాఁగ

తే. [illegible] [illegible] కెర[illegible]ప్పు కెమ్మో[illegible] గాఁగఁ
[illegible] [illegible] గాలి [illegible] కొను[illegible]నవ్వు

జోగురాలును బోలెను సొబగు మీఱు
కొలను గాంచిరి మదిలోనికోర్కు లలర. 57

వ. ఇట్లు గాంచి దగ్గఱం జనునప్పుడు. 58

క. ఒడికపుఁ దనసొబగున కె
క్కుడు చెన్నులు గలుగఁ జూచి కొల నాయన్నుల్
నడకోలఁకు లంచు వారికిఁ
గడు వేడుకఁ దమ్మితావి కానుకఁ జేసెన్. 59

వ. చేసిన నచ్చెలువలు వలపుమించినసొంపునం బెంపుగని కలఁక దొఱంగి సిరిదొలంకుకొలంకు కెలంకునకుం జని నిల్చి. 60

జలక్రీడావర్ణము.

తే. పలుదెఱంగుల సొబగైన వలువ లూడ్చి
చెందిరపుఁగావిపావడల్ పొందు పఱిచి
చిగురుగరులను దగు మరుచిలుక లనఁగ
నెలఁత లెల్లను గొలనిలోఁ బలికిఁ జనఁగ. 61

తే. తరగచేతులఁ బరువంపువిరులముత్తి
యములు కానుకగాఁ జేసి యప్పుడు కొలఁకుఁ
జెలియ వారలయడుగులఁ జేర్చెఁ దనదు
నాఁచువేనలిపూఁదావి ననిచి నిగుడ. 62

వ. ఇట్లు కొలను సొచ్చి. 63

సీ. తమమోములకు నుల్కి తగ వడంకెడునట్లు
తళ్లుగొట్టెడునీటితమ్ము లలరఁ
దమచన్నుఁగవలయందముల కోడుటఁ బోలె
జక్కవ లొక్కమైఁ జదల నెగయఁ

దమకొప్పులకు లోఁగి తలఁగిపోయె ననంగఁ
గప్పు విప్పగునాచు కడకుఁ బోవఁ
దమకన్నులకు వీఁగి తలఁకుచందంబునఁ
బెల్లుగాఁ గల్వలు తల్లడిల్లఁ
తే. బూని తమచూపులకు నోడిపోవుకరణిఁ
బలుమొగంబులఁ దుమ్మెదల్ గలఁగి పఱవ
ముందుముందుగఁ జెలరేఁగి మూఁక లగుచు
నీటిలోనికిఁ జనుదెంచి నెలఁత లలరి. 64

తే. చల్లు లాడఁగ నప్పుడు చదలనెగసి
మగుడు తెలినీటితుంపరల్ దగియెఁ జూడ
వారి నీరాటకును మెచ్చి వలపురాయఁ
డాని కురియించుపువ్వులవాన లనఁగ. 65

తే. శిల విడి పట్టు వరిగిన నొయ్య నీట
మునిఁగి దవ్వుల లేతురు ముదిత లంతఁ
దెలిమొగులు సొచ్చి వెడలుచుఁ జెలువుమీఱు
మేలితుఱఁగలిగొనియెదుమించు లనఁగ. 66

క. మగువ వడి నీఁదుకొని తా
నొగి దవ్వగఁ బోవఁ జూచి యొక్కతె కలువం
దగ వైచిన రేకులు పైఁ
దగులుడు నది వేల్పుతేనిఁ దలఁపించెఁ గదుఁగా. 67

క. తమ్ములు నక్కొమ్మలకనుఁ
దమ్ములు గనుఁగొనుచు నన్నదమ్ము లటంచున్
జుమ్మని మ్రోయుచుఁ దుమ్మెద
దిమ్ములు నడి మూఁగ మునిఁగి తేలుదు రతివల్. 68

క. ఎలనాఁగలగుబ్బల మదిఁ
   జెలులని జక్కవలు వచ్చి చేరఁగఁ దమకా
   బలువున్నదొ యాబటువగు
   చెలువున్నదొ దాని కెఱుఁగఁ జెల్లునె యచటన్. 69

తరల. పలుదెఱంగులఁ బోవుచందురుఁ బట్టి నన్నిటి కన్నిరై
   యలిగి పే వెనువెంట నేగెడు నట్టి జాబిలిమేపలల్
   బలె జడ ల్గడునీటఁ దేలుచుఁ బైపయిం జనుదేరఁగా
   నిలువుటీఁతలవచ్చుకొమ్మలనెమ్మొగమ్ములు పొల్పగున్. 70

క. పొలతులనీడలు దగియెన్
   బలువై యచ్చెలులపొలుపుఁ బడయఁగఁ గోర్కిం
   జెలువనెలంతలు నీటం
   దల క్రిందయి తబసుసేయఁ దగిలి రనంగన్. 71

పంచచామరము ——
   దరిం గరంబు నిచ్చిపొల్చి దాఁటి నీటిలోఁ బొరిం
   బొరి స్మనింగి తేలి తేలి పొల్చుక ల్గలి ర్తు ర
   చ్చర ల్కలంగలంచ మించుసంద్రునందుఁ బుట్టుచున్
   దురీన లేచునట్టిజాడ దోఁపఁ జూప రెన్నఁగన్. 72

వ. ఇట్లు నీరాట సల్పునట్టియెడ. 73

క. సురకరువలి చను దెంచిన
   దరిఁబెట్టినకోక లెల్లఁ దడఁబడి పోఁగా
   నరిగి యవి దెచ్చి చెలు ల
   బ్బుర మగుతమచిర లెల్లఁ బూనిన నందున్. 74

క. లలి నీనెలఁతయుఁ దాను
   వలువలు వీడ్వడఁగఁ దాల్చి వైళమె చెలువల్

దలఁపింప నెఱిఁగి కినుకం
గులుకుచు రక్కసులఱేనికూఁతురు సెగువన్. 75

ఉ. నెట్టన రేయినిం బగలు నేరము వెట్టు చుటుంచు వేలుపు
లెవ్వటియుఁ గొట్టనము ల్చెలుప ర్వీలని చేబలువాళ్ళ పోఁడు
డుం, బట్టను గట్టుకొన్న వృషపర్వుని కూఁతుర నట్టనేను నీ
కట్టినవ్వెలఁ గట్టుదునె కావర మేటికి వచ్చె నీ కనన్. 76

వ విని యయ్యొలనాఁగకు దేవయాని యిట్లనియె. 77

క. ఉసు ఱొక్కటి గాయె బొందులు
వెస రెండుగ నుండి వల్వ విప్పుడుటకుఁ గాఁ
గసరెద విది తగ వగునా
నసిబట్టవె వాయి తెఱచి నల్కొ-డవు చ?) 78

క అపవ్వుడు నుడుగక మిక్కిలి
కినుకం గేసడము లాప గెలిగఁ గసుచు
న్వాని విని వేసరి యూర్వక
యొనసినవగతోఁడఁ గూంప నీపడు చనియెన్. 79

మ త్తకోకిల ఓలి రక్కసివంగడంబునకొజ్జ సూరిమి కూఁతుర
న్నేలవేలుపుఁగన్నియం దగ నీవుగట్టసపుట్టముం
దాలుపం దగు నమ్మ నా కని దాని కర్తిలిఁ బల్కఁ దా
నాలకింపక మూతఁ ద్రోచి గయాళి యై చనియెన్వడిన్. 80

వ. అని యక్కలికి తెఱం గెఱింగించిన విని కటకటం బడుచు
మగిడి పొఁగడంబగు తేజి నెక్కి మస్కవతో యయాతి తన
ప్రోలికిం జనియె నిట దేవయానియు శర్మిష్ఠ చేసినయొగ్గుఁ
దలంచుచుం జనిచని. 81

క. తనతోడ వచ్చుఘూర్ణిక
యనుచెలికత్తియను జూచి యయ్యింతి మదిం
బెనఁగొనువగలం బొగులుచుఁ
గనుఁగొనలం గినుక వొడమఁగాఁ దమకమునన్. 82

తే. చెలువ వృషపర్వువీడు నేఁ జేరనొల్ల
నయ్య కీజాడ నుడువు నీ వనుడుఁ నదియుఁ
జని యెఱింగించుటయు వంత పెనఁగొనంగ
నొంటిఁ గాల్నడ రక్కసియొజ్జ వచ్చి. 83

సీ. కలువలు ముత్యాలఁ గనియెడునో నాఁగఁ
బొరిఁబొరిఁ గన్నీటిబొట్లు జాఱ
నిరు లాఁకిట మెసంగి యొరవేయుచుక్కలో
నాఁ గప్పుఁగొప్పున ననలు ప్రేల
వలఁబడ్డ జక్కవల్వలె వెప్ప పయ్యెద
నిట్టూర్పులను జన్నుమిట్ట లదరఁ
గళుకుట్టె తమ్మిపైఁ గ్రమ్ముమంచును బోలె
మొగమునఁ జెమటతుంపురు లెలర్పఁ

తే. బండి వాడిన యలదొండపంటిపగిది
మొనసి వఱువట్టువట్టి కెమ్మోవి దనరఁ
జెన్ను దఱిగినసొగసుతో విన్ననైన
దేవయానిఁ గనుంగొని తెగచి వగచి. 84

క. మున ఘూర్ణికచే వినుటం
దనకూఁతుం గారవించి తలిరుంబోఁడీ
చను నే వగవఁగ నొక యెడ
ననయము నగు నలువకైన నవుగాము లోగిన్. 85

తే. కొమ్మ శర్మిష్ఠ తాఁ గాచనూఁతు రగుట
నెఱుఁగ కీలాగు నిచ్చోట నెగ్గొనర్చి
తప్పుచేసిన నది నీకుఁ దడవఁ దగునె
కొండికయుఁ గాదె నదియు నట్లుండె వినుము. 86

ఉ. చెన్నగు మానికంబులును జెల్వగు గుజ్జము లేనుఁగు ల్పదా
ర్వన్నె పసిండి కోర్కెగడువంగను బాలుల కిచ్చి యెన్నియేన్
జన్నము లెన్నఁ జేయుచు నసంబున మీ యెడు వారు సాటియే
కన్నియ యల్కలేక యొడికంబుగ నుండెడి ప్రౌఢ కెయ్యెడన్.

క. తట్టినఁ గొట్టినఁ బన్నము
ముట్టిన నలుకయును వగపు మును దొఱఁగుచు నె
ప్పట్టున నలరిన మరలం
బుట్టువు వారలకు లేదు పుష్పంబోఁడీ. 88

వ. కావున నలుక నలఁకువకు నిలుకడ యగుట దాని విడువ
వలయుఁ దెలియు మదియునుం గాక ప్రోచు వారియెడ నొక్క
కొదవ గలిగిన మది నిడం దగ దది యేమి రమ్మనవుడు దేవ
యాని యతని కిట్లనియె. 89

క. నిండుఁదలంపునఁ దగ రా
పొం డనుగారవము లేనిపారపొచ్చెమునం
గొండంతపసిఁడి యిచ్చిన
నుండంగాఁ దగునె వారియొద్దం దండ్రీ. 90

క. నెలకొను చుట్టఱికంబును
జెలికారము మునుపుఁ దనకుఁ జేసిన మేలుం
దలఁపక యొగ్గులు వలికెడు
ములుచలకడ నుండిరేని మోసము వచ్చున్. 91

వ. కావున నేను వృషపర్వునివీడు పోనొల్ల ననిన నతండు. 92

క. పట్టీ నినుఁబాసిన నా
కెట్టు మెయి న్నిలుచు నుసులు లేదుగడయు నె
ప్పట్టునను నీవ నీతో
నెట్టనఁ జనుదెంతు ననుచు నెగులునఁ బలికెన్. 93

వ. అత్తెఱంగున నుండ వృషపర్వుం డటకు వచ్చి వంతతో
నెంతయు విన్ననై యున్నకన్నియం దోడల్పై నిడుకొని
బడలికఁ గడలేక కడలుకొనునడలువం దగులు నొజ్జలం
గనుంగొని మ్రొక్కి యి ట్లనియె. 94

సీ. దూరములోఁ దెఱగంటిదొర నింగలపు వేల్పుఁ
గడిమి గెల్చినది నీకతనఁ గాదె
కలనిలో జముని రక్కసితేని నెఱించి
గాసిఁ బెట్టుటయు నీకతనఁ గాదె
యనిలోన నీరయని గాడ్పుఁ దోలించి
వెతమాలు టెల్ల నీకతనఁ గాదె
కయ్యాన జక్కులఁగమి గాని ముక్కంటికిఁ
గుతిలపెట్టుటయు నీకతనఁ గాదె

తే. తమ్మిచూలియు వెన్నుండుఁ దలఁకి మాకుఁ
గలఁగుచుండుట యెల్ల నీకతనఁ గాదె
కాకయుండినఁ దలఁప రక్కసులకెల్లఁ
బేరు నిల్చునె జేజేలపేర్మి కతన. 95

క. అని పలికి దేవయానిం
గనుఁగొని రక్కసులఱేఁడు కలఁగకు నీకీ
కిను కేమిటఁ దీఱెడు నది
వినిపింపు మొనర్తు నట్ల వేగిర మనుడున్. 96

వ. దేవయాని యి ట్లనియె. 97

క. అట్టేని నీదుకూరిమి
పట్టిని శర్మిష్ఠ నాకుఁ బనిసేయంగాఁ
గట్టడ సేయు మటన్నను
నెట్టన రక్కసులఱేఁడు నెమ్మదిలోనన్. 98

క. కర మలరి కూఁతు రను పెం
పరయక యాతండు దేవయాని కొసఁగె వే
వురువిరిబోఁడులతోడుత
వరుసను శర్మిష్ఠఁ దెచ్చి వరవుడు గాఁగన్. 99

వ. అప్పుడు వృషపర్వుండు తనకూఁతు నిచ్చుటకు నంతసిల్లు
దేవయానిం జూచి శుక్రున కి ట్లనియె. 100

క. ఏడ స్త్రీకొలమింటం
జూడము ముంగులులు గూడుచుం గొనబున ని
ట్టీడేఱి కట్టుదప్పిన
చేడియ నీకనైనఁ బెండ్లి సేయం దగదే. 101

ఆ. అనిన శుక్రుఁ డనియె నాసోఁకుతేనితోఁ
గలదు దీనికొకటి కచుఁడు దొల్లి
పెలుచ నేలవేల్పుఁ బెండ్లిగాకుండెడు
మనుచుఁ గినుకఁ బలికి యతఁడు చనియె. 102

తే. అందుకతమున నీయింతి కెందుఁ దగిన
చెలువు నెవ్వనిఁ గూర్చునో నలువ యనుచు
వంత నున్నాఁడఁగాక యీవాలుఁగంటి
పెండ్లి దూఁగించు టది యెంతపెద్ద మాకు. 103

వ. అనవుడు. 104

క. అయ్యా కచుఁ డన నెవ్వఁ
డయ్యా యీముద్దరాలి నట్లుఁగఁ గతం
బెయ్యది యనపుడు సత్త్రాలి
దయ్యంబులయొజ్జ పలికెఁ దగ నాతనితోఁ. 105

శుక్రుండు కచునివృత్తాంతము వృషపర్వునకుఁ జెప్పుట.

సీ. విను మనరక్కసులును వేలుపులుఁ దొల్లి
కలనిలోఁ బోరాడి పొలియుచుండఁ
దెగినసోఁకుడుమూఁక నుగుడ నాబలువిద్దె
పెంపుచే బ్రదికి ఱంపిల్లుచుండ
జేజేలు పొలివోయి చేయునట్టిది లేక
కింకతోఁ బొగిలి నాకీ లెఱింగి
యిది నేర్చినాఁ బ్రోడ యెవ్వఁడో యని చాలఁ
దలపోసి తమయొజ్జదండ కరిగి
తే. విన్నఁదనములచే సొంపు చెన్ను దఱిగి
యందఱును మ్రొక్కి ముందఱ కరుగుదెంచి
కలక డగ్గుత్తికలచేత నెలుఁగు రాలు
పడుచునుండంగ నిట్లని పలికి రపుడు. 106

తే. రాజు మగఁడైన వెనుకను గాజుఁగడియ
మన్నసామెత నిక్కంబె యయ్యొ మాకు
నీవు గల్గియు నిటువంటి నెగులు గల్గె
నింక మాచందమే మని యెన్నుకొనఁగ. 107

క. విను రక్కసులును వేల్పులు
ననియెడు నీరెండుదెగల నాశుక్రుఁడు నీ

పుసుఁ దగ నడిపెడివా రతఁ
డని నీల్గినపాలసుఁడింక నందఱ మనుపన్. 108

క. బలిసిరి రక్కసు లనిలోఁ
బొలిసినవా రెల్ల మనఁగఁ బోయిన పోకై
యలసిరి వేల్పులు మగుడం
దలకొను బ్రదు కాసలేమిఁ దలఁపవు దీనిన్. 109

క. అనయము నీతో సరివాఁ
డనిలో రక్కసులమొనల నన్నిఁటి మనుపం
దనవారిఁ బ్రోవఁ డితఁ డన
వినుచును నీనడికి నెట్లు వెఱవవు తండ్రీ. 110

తే. ఒరునిఁ బ్రోచుట కోఱుకుఁగా నరుగు దెంచి
చెనఁటినైనను వేఁడఁగాఁ జెల్లుఁ బుడమి
వెఱచు జేజేలగమిఁ బ్రోవ వెన్నుఁ డరిగి
రక్కసుని వేఁడె నతనికిఁ దక్కు వేమి. 111

ఉ. దేవరపట్టి నిక్కచు మదిం బసిబిడ్డఁడు నాక పేర్మి సం
జీవనిఁ దేరఁ బంపుఁ డది నేకుఱు నీతనిచేతఁ బెంపునుం
జేవయుఁ గల్గు వారలకుఁ జిన్నదనంబు దలంపవచ్చునే
కావున దీని కియ్యకొనఁగాఁదగు మాపయిఁ గల్గుప్రేముడిన్.

చ. అనవుడు నెట్టకేల కతఁ డర్మిలిఁ బంపఁ గచుండు వచ్చి మ
మ్మును బొడగన్న మే మతని ముద్దువొలంకెడూనూపుఁ
జూచి ర, మ్మని కడు గారవించి మది నారసి కూరిమిఁ జెప్పు
చుండఁగా, నొనరెడునేర్పుచేఁ జదువుచుండెను దెల్విని
దేవయానితోన్. 113

వ. ఇట్లు చదువుచు. 114

క. చట్టుఁదనంబునఁ గడు మా
పట్టునఁ గనికరముఁ గూర్చి బయలుపడంగా
నెట్టుకొని వేల్పుటొజ్జల
పట్టి కచుం డొరిమతోడఁ బను లొనరింపన్. 115

ఉ. ఎన్నఁడుఁ గంటలేదు విను మిత్తెఱఁ గెల్లను సోఁకురాయ
యీ, కన్నియ దేవయాని మదిఁ గ్రమ్మెఁడు ప్రేముడి నిచ్చలుం
గచుం, గన్నులఁ గానకుండిన వగం దుఱపిల్లి యొడ ల్లొఱం
గుఁ దా,నున్నవి యేమి చెప్ప నిఁక నుగ్మలికిం గలకూర్మి
యెట్టిదో. 116

క. ఇత్తెఱఁగునఁ దొయ్యలికి
న్నెత్తురుపొత్తగుచు నతఁడు నిచ్చలు మదిలో
హత్తినప్రేముడిఁ జదివెడు
నత్తఱి నొకనాఁడు ప్రేపటంతఁ గడంకన్. 117

క. తనకుఁ దగు నేలవేలుపుఁ
బను లెల్లను దీర్చి వేల్మిపసరముఁ గావన్
వెనుకొని యడవికి నరిగినఁ
గినుక ద్రక్కసులు వాని గీటడఁచి వెసన్. 118

తే. పట్టి యొకమ్రానితో నంటఁగట్టి వైచి
మరల వచ్చిరి యంతఁ దామరలవిందు
కచునియునికికి నడలుచుఁ గడకుఁ బోవు
కరణిఁ గనుపట్టి పడమటికడలి మునిఁగె. 119

వ. కచుండు రామికి దేవయాని తద్దయు దురపిల్లుచు నిట్లనియె.

తే. అకట ప్రొద్దుగ్రుంకె నావులు చనుదెంచెఁ
గచుఁడు రాఁ డిదేమి కతమొ నేఁడు

చిలువగములు రక్కసులుఁ గొట్టుమిట్టాడు
నడవిలోన నేమియయ్యె నొక్కొ. 121

క. అని వగచు దేవయానిం
గనుఁగొని లోఁజూపుచేతఁ గాంచి కచుం డేఁ
బనిచితి సంజీవని వది
యనువుగ మైసుసులు నించి యతనిం దెచ్చెన్. 122

వ. ఇట్లు పెక్కువరుసలు రక్కసులయుక్కివంబున మక్కువ
బ్రదికింపనుండి వెండియు నొక్కనాఁడు. 123

క. అడవికి వేలిమిపసరము
బడిఁ జన రక్కసు లెత్తింగి పట్టుకొని కచున్
వడి బూదిచేసి నాకుం
దోడిఁబడఁగాఁ గల్లునీటితో నిచ్చి రొగిన్. 124

ఉత్సాహ.—
గుట్టుతోడ నిట్లొసంగఁ గ్రోలి యేను నన్నుతో
గుట్టుపాటి యుండునంతఁ గ్రుంకు మెట్టనెత్తపుం
జట్టుమీఁద బ్రొద్దుచేరె సంజతోడ నీటిరా
పట్టుపయ్య కెంపుగోడపట్టు పైఁడిసాననాన్. 125

క. అక్కచుఁడు రామి నప్పుడు
పొక్కుచు నీదేవయాని పొడచువగ సమో
రక్కసులచేత మడిసెనె
యక్కట తనుఁగన్నతల్లి యటమటఁ గుడువన్. 126

ఉ. అక్కఱ లామొగంబుచెలు వాకనుదమ్ములసోయగంబు నా
యక్కను జేతు లానడుము నాపిఱుఁ దాతోడ లారయు

యారపుం, బిక్కలు మెట్టుఁదమ్ములును బ్రేముడి నామదిఁ
బాయకుండఁగా, నక్కచు నెట్టుగా మఱతు నాఱడిఁ
దయ్యమ యింత చేసితే. 127

క. మును నలువ యొఱిఁగి మదినా
కినుమునఁ గావింపఁబోలు నిమ్మెయిఁ గాకుం
డిన నింతతడవు కచునిం
గనుఁగొనకుండుటను నెట్లుగా నిటు లోర్తున్. 128

క. అని వాఁడు రాకయుండినఁ
దనమేను దొఱంగ మదిని దహాతహపడు దీ
నిని గాంచి చాల వేసరి
యొనసినవగ డిందుపఱుప నేనిట్లంటిన్. 129

క. విను వేల్పుటొజ్జకొడు కని
కినుకన్ రక్కసులు వాని గిటుఁడచెద రా
తని కింత వగవ నేటికిఁ
జనుఁగా కలపుట్టు వేదుచక్కికిఁ గడఁకన్. 130

వ. అనవుడు మిగుల వగల నొగిలి యిమ్మగువ యిట్లనియె. 131

చ. గొనముల ప్రోక యంగిరసుకూరిమిమన్మఁడు వేల్పుటొజ్జ
పేర్మినిగనుగొన్నబిడ్డ మఱి మీకును జట్టు కడిందిరూపు
నేర్పునుగడు నేమముంగలుగు ప్రోడవితాతొలు వేల్పుమూఁక
జనిన కచుం దలంప మది జాలిఁ గరంగదె యెట్టివారికిన్. [చేఁ

సీ. జగములఁ గలిగింపఁజాలు నల్మొగముల
దొరపట్టియైన యంగిరసుమన్మఁ
డరయ వెల్పులకెల్ల నయగారనందగు
నుడుగు తేనికిఁ గూర్మి కొడుకుఁగుఱ్ఱ

వేమాఱునోఁచిన నోములపంటయై
కనుపట్టఁగాఁ దార కన్నబిడ్డ
భృగువుమూఁడవయస్సు తగఁ దీర్పఁ గలిగిన
పెనులిబ్బి వగునీకు ననుఁగుఁజట్టు

తే. నేలవేలుపు మొదలిటి నేమములకు
నెలవు చెలువపుగమి కాఁడు పలుకుదూరి
రక్కసులచేతఁ బోయిన యక్కచునకు
వగవ కెట్లోర్తు మై యెల్ల నొగులఁ దండ్రి. 133

ఆ. అతనిఁ జూచికాని యారగింప నటంచు
వగచుచున్న దీని తెగువ యెఱిఁగి
చిదిమి కడుపులోన జేవెట్టకలఁచిన
యట్టులైన నోర్వ కడలి యేను. 134

మ. విను లోఁజూపున నేలపై నడవులు నీళ్ళు స్థలల్ సంద్ర
ముల్, పెనుదీపు ల్దగుహల్లియ ల్వెదకి పాళిం జిల్వతేం
డ్లిమ్ములుఁ, వినుద్రోవ ల్గడు వేలుపున్నెలవు లన్నిం జూచి
యేఁగానలేఁ, కనయంబు న్మదినబ్రము న్వగపు నాకంతం
తకుం గ్రమ్మఁగన్. 135

తే. మఱియు నట్లుచూడ మదిలోనఁ దోఁచినఁ
గంటి బూదియగుచుఁ గల్లుతోడఁ
గలసి నాదునిండుఁగడుపులోనన యున్న
కచుని సంతసంబు గడలుకొనఁగ. 136

క. కలుదోసంబున రాకా
సులు చేసినయట్టికానివొప్పును మదిలోఁ

దెలిసికొని యలుక వొడమిన
గలఁగుచు నిట్లంటి నిజ్జగంబుల నిల్వన్. 137

క. తొలుబాముల బలునేమం
బులతోడం బెక్కుజన్నములు సేయంగా
గలతెలివిఁ జెఱచు నెయ్యెడఁ
గలు ద్రావందగునె యెఱుకగలవారలకున్. 138

క. అని కలుద్రావుట యెవ్వరి
కిని గాదని పలికి వంతగించుచు సంజీ
వనిచేతఁ గడుపులోఁ గచు
ననువునఁ బ్రదికింపఁ దెలిసి యతఁ డిట్లనియెన్. 139

ఉ. లావుఁ గడంకయు న్మఱినలంగని మేనును బొందఁగల్గె నే
దేవరవిద్దచే బ్రదికితిం దగ నీకడు పింక వ్రెల్ల నే
త్రోవయొ యాన తీవలయుఁ దోఁచినలాగున నన్ను బ్రోవఁగా
నావుడు నోడకుండుమని నామది వీఁ డరుదెంచు నెట్లొకో.

వ. అని పలుదెఱంగులం దలపోసి. 141

క. విను కడుపు వ్రక్కలించుచుఁ
జనుదేరఁగ సోలిపడ్డ సరగనె కడక
న్నను బ్రదికింపఁగ సంజీ
వనిఁ జెప్పితిఁ గచున కపుడు వదలనికూర్మిన్. 142

తే. బ్రదుకుఁద్రోవ యిట్లు పరఁగ నేఁ జెప్పినఁ
గచుఁడు వెడలె నిండుఁగడుపు వ్రచ్చి
పుట్టుగట్టుచఱిని బొడముతమ్ములవిందు
కరణి మేనితెల్వి గడలుకొనఁగ. 143

చ. చెలఁగుచు నిట్లు దాఁ గడుపు చించుచు వెల్లిన మేనిలో
నుసు,ర్దొలఁగుట నేలపైఁ బడినఁ దోడనె నవ్బ్రిదికించి
నేర్పుతో, వెలసెను వానికిఁ బ్రదుకువిద్దియు మిక్కిలి
పెంపుతోడ వే,ల్పులుగొనియాడుచుం గురియు పువ్వుల
వానలు మీఁదఁ బర్వఁగన్. 144

వ. ఇట్లు సంజీవని వడసి కచుండు తాఁ దడవున్నవాఁ డయి
మాతో నొక్కనాఁ డిట్లనియె. 145

క. మీరును మీదేవేరియు
గారవమునఁ బ్రోవఁ దడవుగా నిట నుంటిం
గోరినది గల్గె నంపుఁడు
తారను మాతండ్రిఁ జూడఁ దలఁచితి ననుడున్. 146

ఉ. పిన్నవుగాన నీవు కడు బ్రేముడి ముంగిటిలోనఁ డిమ్మర
న్నిన్నబలెం దలంచఁబడు నీవిటనిల్చిన పెక్కులేండ్లు మా
కన్నులు వాఁచు నీమొగము గానక యెప్పుడుఁ జూడకున్నా
యన్న యిదేటికిం దమక మారసి చూచిన వింతవాఁడవే.

క. నీవనఁగ దేవయానన
గా వేతే మాకు వింతగాదే కద నీ
కీవేగిర మేటికి మది
నావుడు నతఁ డట్ల కొన్నినా ళ్లుండి వెసన్. 148

వ. తనవీటికిం బోయెద నని విన్నవించుటయు. 149

సీ. కరము పెద్దయిన యంగిరసుచెంతకుఁ బోయి
చక్కఁగాఁ జాగిలి మ్రొక్కనుము
జేజేల కొజ్జయై చెలఁగెడుమీతండ్రి
గ్రుచ్చికౌఁగిట జేర్చికొనియె నను ము

తనతోడఁబుట్టువుఁ దార నెమ్మదిలోన
నర్మిలి దై వాఱనడిగె నసుము
కడు జయంతుఁడు లోనుగాఁ గొమాళ్లను గూడ
వేల్పునున్నిని దీవించె నసుము

తే. మఱియుఁ దక్కినవారి నామాట గానె
తగినలాగునఁ బలుకు మందఱకుఁ జాల
నలరు నీవని చెప్పి నే ననుప నతఁడు
నరుగ సమకట్టి యున్నచో నప్పు డెఱఁగి. 150

సీ. ముదురువెన్నెలగాయు ముత్యాలతిన్నెపైఁ
బైఁడియచ్చనగండ్లు పాఱవైచి
మఱియాడియాడి తామర కెంపుఁబీఁటపై
నోమనగుంటల నుజ్జగించి
పాఁపమేఁపరిపచ్చఁ న్నారులోపులఁ
గులుకు గుజ్జనగూళ్లు గుడుచు టుడిగి
తనయీడువారైన తలిరాకుఁబోండ్లతో
సిరిబొమ్మపెండ్లిండ్లు సేయ కడలి

తే. తోఁడిచెలులెల్ల వెఱఁగుతోఁ గూడ రాఁగ
గొనబుఁగనుదమ్ములను నీళ్లు గ్రుక్కుకొనుచుఁ
జిన్ని వేనలి జాఱంగఁ జిన్నవోయి
తెగువ నచటికి నేతెంచె దేవయాని. 151

వ. ఇట్లు వచ్చిన నక్కచుం డి ట్లనియె. 152

మత్తకోకిల —

తోడఁబుట్టుగుకన్న నీ వొగిఁ దోడు నీడయిప్రోవఁగా,
నీడ నేకొద లేక యుండితి నింక మాతలివంద్రులం

జూడఁ బోయెద నయ్య వారలఁ జూచి రమ్మని పంపెనో
చేడియా మదిలోన నాదగు నేమ మూరయుచుండు మిా.

క. అని పలుకఁ గొమ్మ మిక్కిలి
తనమది గలఁగంగ నిష్ఠితలఁపులు గలవే
మును నీకు నాకుఁ దగులము
నొనరించెం దమ్మిచూలి యుల్లములందున్ 154

సీ. మునుగురువేల్పులు మెచ్చు భృగువున కర్మిలి
మనుమఁ డన్నది నీకుఁ జనువుగాదె
యనయంబుఁ దొలివేల్పుటయ్యగారికినిఁ గూర్మి
యల్లుఁడన్నది నీకు ననువుగాదె
పొగడు నీలువుచేతఁ దగు దేవయానికిఁ
బెనిమిటి యన నీకుఁ బెంపుగాదె
తుదవృషపర్వుండు మొదలైన రక్కసు
ల్మన్నించు టదీనకు వన్నెగాదె

తే. తొడఁగి యాఁగామి నీమదిఁ దోఁచకున్న
ననుఁగు లగు పెద్దవారల నడిగి చూడు
మేల విడనాడ నాలిగా నేలు నన్నుఁ
వినుము చెప్పెద మాటలు వేయు నేల. 155

క. అనఁ జెవులు మూసికొనుచుం
దనమదిలో నలిగి కచుఁడు దలిరుంబోఁడీ
వినఁ దగని పలుకు పలుకం
జనునే తలపోయ నిట్లు చాలు నుడుగు మిా. 156

క వినుచదువు చెప్పినతఁడుం
దనతండ్రియు నొక్కరూప తలఁపఁగ నదిగా

వున నీవు నాకుఁ జెల్లెల
వనువగునా యిట్టిమాట లాడఁగ నీకుఁ. 157

ఉ. నావుడు దేవయానిమదినాటినయల్కనటైన నీకు సం
జీవని పంపునేయ దని చేరికఁబల్కె నతండు మిక్కిలిం
దా వగ నొంది యోనెలఁత నాకదివమ్మయిపోయె నేనియు
న్నీవనినట్లు నావలన నేర్చినవారికిఁ బంపునేయదే. 158

క. అని కిన్కతోడ నిటువలెఁ
బనిమాలినపాట నన్నుఁ బలికితి వటుగా
వున నీకు నేలవేలుపు
పెనిమిటి గాకుండుననుచుఁ బెలుచ న్నొడివెఁ. 159

వ. ఇ ట్టిశాపం బలికి కచుండు తననెలవునకుం జనియె నని
పలికి శుక్రుండు వృషపర్వుండునుం దోడ నేగుదేర వీటికిం
దోడ్కొనివచ్చిన దేవయాని శర్మిష్ఠగొలువఁ బాటలం
దేటమాటలం దోఁటలం బ్రొద్దుగడపుచు నుండె నంత.

చ. కొఱలెడు తేజుచేఁ బసిఁడిగుబ్బలియు న్మఱి వెండికొండయుం
గరఁగునటంచు సంద్రములు కాఁకల నింకు నటంచు నెల్లెడఁ
నెఱయు నసంపుఁగప్పురము నించి జగంబులఁ గల్గువార లం
దఱుఁ గొనియాడుచుండఁగ సతంబుగ డాసిరిఁ గన్న నేర్పరీ.

క. పురుకుత్సు రంతిదేవు స
గరుని న్మాంధాతఁ బృథుని గయుని దిలీపుఁ
భరతు యయాతిం దెగడెడు
సరవిఁ జగములను మించు చాగపుఁగడలీ. 162

మాలిని. నలు మొగములచూలు న్నల్లనా మేనిడాలుం
జెలఁగు నడుగుజాలుం జిందముం జొట్టువాలు

న్వలచు కలిమియాలు న్వన్నెదువ్వల్వ మేలుం
గలుగు నతఁడు నీపైఁ గల్మితో నుండు మేటి. 163

గద్యము. ఇది శ్రీమదనగోపాల మంత్రప్రసాదలబ్ధ సారస్వత
సుకవిహితవచోవిభవ భావనామాత్యతనూభవ పొన్ని
గంటి తెలగనార్యప్రణీతం బైన యయాతిచరిత్రం బను
నచ్చతెలుఁగుఁగబ్బంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

క. సిరిమీఱినరాజుల దే
వర మానిసితనముపూని వచ్చిన సెకక
దొరవేలుప బలునిలుకడ
తఱికొండ యమీనుఖాన తలఁపులనెలవా! 1

వ. అటమీఁది తెఱంగు వినుము. 2

వసంతర్తువర్ణనము.

చ. కరువలి రక్కసు ల్కినుక గ్రమ్మి వడంకఁగ మ్రాఁకువేల్పు
లక్క, దొరకొని యాకురెంటెములు దోఁచఁగ గోవెలకూఁ
తఁ జెప్పఁగా, నరయుచు వారలం గడిమి నామని వెన్నుఁ
డు నొంపఁ జెందు నె, త్తురుబలె లేఁజిగుళ్లలరెఁ దోఁపులఁ
జూపఱచూడ్కి-పండు వై. 3

సీ. అల మింటఁ జెలఁగు రాచిలుకలచాలుపు
ల్వేలుపుమన్నినివిండ్లు గాఁగఁ
బూఁదేనియలఁ జాలఁ బొదలు తేఁటుల మ్రోఁత
రహిమించు నుఱుముల రవలి గాఁగ

మూఁకలై పొదవైన చీఁకటిమ్రాఁకుల
చాళ్లు గార్కొన్న మొగుళ్లు గాఁగ
వెలుతు రీయక జాలువిరి తేనియలసోన
వదలక కురియు పెన్వాన గాఁగ
తే. వేడుకలు మీఱఁ దోఁటల నాడుకొమరు
వెలఁదులెల్లను మెఱుఁగుఁదీవియలు గాఁగఁ
గ్రమ్మి యుప్పొంగుచును దోలుకారు వోలె
వలపు నెఱపుచు నామని పొలుపుమీఱె. 4

తే. ఎలమిమై జాజియీరంపు టేనుఁగులను
నొంచు నావని యను తెఱనోటి నెకము
గోళ్లనంగను దగు మోదుగులను మొగ్గ
లమరెఁ దమరంగు మిన్నెల్ల నలమికొనఁగ. 5

క. క్రందుకొను చిగురుజొంపము
లం దగె బలుమావు లంత లలి నెల్లెడలం
జెందిరపుఁగాలిఁ దగల
నందంబగు మరుని తేరు లనఁగాఁ బొలుపై. 6

మత్తకోకిల ఏచె మావులుఁ గ్రోవులుం దగు నిప్పలు న్గురివెం
దలుం, బూచె నిమ్మలు దాడినిమ్మలుఁ బొన్నలు న్సురపొన్న
లుం, గాచెఁ జిన్నులకన్న మున్నుగ గంగరావులు మోవు
లున్, రాచెఁ గొమ్మల నింగి గోఁగులు రావులుంగడుతీవులన్.

శా. వ్రేలుంగొమ్మలు నేలఁ దారసిలిన న్వ్రాళ్లంగ రాకుండఁగా
లోలోఁ ద్రిమ్మరు నాలిగాడ్పులు పగళ్లున్ రేలుఁ బూఁదా
వులం, జాల న్మ్రిచ్చిలి పోవఁ బట్టుకొని పజ్జం బచ్చు గం

డార్లలో, సోలం గావలిఁబెట్టి నామఁని యనం జూపట్టె
లేఁదోఁటలన్. 8

తే. అమరెఁ బుష్పాడికుప్పలై యంతనంత
మెట్టదామరపాకులమీఁద జాతి
పైఁడిచూలాలి వేవిళ్లు వాయఁ దోఁట
కలిమి చెలివెట్టు కలవంటకంబు లనఁగ. 9

చ. చలిమిరిగాడ్పుచే నెగసి సన్నపుసుళ్లగు చాకసంపుమం
దల విలసిల్లెఁ బుష్పొడులు దట్టముగా మదిఁ గ్రమ్మునూర్మిచేఁ
గలఁగి విరాలిఁ గుందు తెఱగంటినెలంతలమీఁదఁ జొన్ను
పూవిలుతునిపైఁడిచుట్టలుగు వేలములుం బలె సొంపు
పెంపునన్. 10

క. అగిసెవిరు ల్కురు వలిచే
నెగయం దోఁ దేఁటిచాల్పు వేగుం దఱు పై
తొగరాచవదువుల న్వాను
దగులుచు నెలదిండిపిండు దార్కొను పగిదిన్. 11

మ. ఎలమిం దుమ్మెదమ్రోఁత వానె రవళ్లై యింపొంద మత్తిల్లు
కో,వెలసీకాకుల కూఁకపాట లమర న్వేడ్కతో నాలిగా
డ్పులపేరం గలనట్టువు ల్గఱపఁ గోపుల్పూపు లేఁదీవపా
త్రల కయ్యాళమని పూవుముత్తెపుసరు ల్దాల్పంగ నిచ్చెం
గడున్. 12

వ. మఱియు విరితేనియలాని పూని మత్తిలి తత్తఱంబునం
దిరుగుతేఁటిమొత్తంబుల యొఱకలసన్నం గరువలి గట్టువ
నట్టువ గఱప నామని రాజేనికడ నాడు లేవపాతరలముందఱ
గ్రందుగా నెత్తిన మవ్వంపుదుప్పటంబుల తెరలమరువులనం

గ్రమ్ము పూదుమ్ములముమ్మరంబులం గొమ్మలం గానక త్రిమ్మరు
కలికిరాచిలుకల పలుకులరొదల నెదలు గలంగ మెలంగు
తెరువరుల నేయ బాసటంబు చిలికిన మరునిచిలుకులు
వోని తుమ్మెదదిమ్ముల నలరునలరుం గాంచి వలఱేని కాని
పనికిం గినుకం గొను తోఁటకలిమి చెలియచూపులసొంపునం
గెంపుపోసనంబు లగు దాసనంబులును దాసనంబులు
చీఁకటి మ్రాఁకుమూఁకలలోన నిరులుదొరలు తమదాయ
యగు వేఁడివెలుంగు నింగికి వెఱచి పఱచిన నతని మెయిపుట్టు
గులం బట్టి లోనిడుకొన్నవడువున నున్న గేకిసలుగొట్టు
నిర్లపట్టిపిండునుంబోలెఁ జెలంగు కోవెలలును గోవెల
లొగరుంజిగురు లుమియం గని మున్నీటితో నానిన
మానికంబులు వెడలించు నించుమొగులుం దెగ లని
బెట్టుగా నాడు జొట్టునట్టువపిట్టలు కఱచిలువతెఱవ లను
తలంపు పెంపున జడలకొడియ వడివడిం దీవ యుయ్యేల
లూఁగు మగువలనగవు వెన్నెలలోన దిక్కుల పెక్కువలుం
బోలె గానిపించు పొన్నమొగ్గలును బొన్న మొగ్గల
హత్తిన ముత్తెపుందొడవు లయ్యెడనిడి పూఁదేనియల
జలకం బాడుతోఁపు వేలుపుఁజానకు దిద్దిననిద్దంపుఁబసపు
ముద్దలయొద్దికం దగు పెద్దనిమ్మపండ్లును నిమ్మపండ్లయచ్చపుఁ
బచ్చడాలు చాలన్మిఱుచుం గారుగోఁగులపై బర్వఁజను
పకంబు లని కలంగి తొలంగి చేరక తిరుగు తత్తఱంబుల
తేటిమొత్తంబులం గేలిచేసి మించుతీవెచానల యొలుంగు
లనం గులుకుఁబలుకులు గలకలికిచిలుకలును జిలుక
ముక్కుల నొక్కంబడు మారేడుంబండ్ల చెన్నుఁ గని తమ

యన్నులచన్నులపోలిక లని విరాలిం జాలింబడు తెరు
వరులం జూచి వగచు మ్రాఁకులకన్నీరునుంబోలె జోరునం
జాఱు పూఁదేనియలును బూఁదేనియకాలువవాళ్ల సుళ్లం
బడి వడివడిందిరుగు మరునికెంపుబొంగరంబులుంబోని మెట్ట
దామరమొగడలును దామరమొగడలం దెగడు చిన్ని
చన్నులు గలకన్నియ లన్నుమాపం బూఁదేనియ లాని
తీనియలయందుం బాడునేర్పులకు మెచ్చి పచ్చవిల్కాఁడు
గురియించు విరివానలుం బోలెఁ గరువలిచేఁ దొరుఁగు పరు
వంబు ననలునుం గలిగి వలరాజులాయంబునుం బోలె మావు
లకుం దానకంబై చానలసోయగంబునుం బోలె మోవులం
బాపటల సొంపుమీఱి వెలయాంద్రచన్నులచెన్నున గోరం
టలం బొవలి తోఁపు మాఁటఱుకుం బేరామనిగా నామని
యొప్పె నంత. 13

చెలు లుద్యానవిహారము చేయుట.

క. తోరపుఁగన్నెల వేవుర
తో రహిం శర్మిష్ఠ కొలువఁ దులకింపుచు సిం
గారపుఁదోఁటకుఁ జనియెఁ
గారవమున దేవయాని కడునాటతమిఁ. 14

సీ. మొదలెడుగండుఁదుమ్మెదలపెన్రొదలచేఁ
బొదలెడు గురివెందపొదలుఁ దూఱి
కలకలఁ బల్కుచిల్కలకొలఁకులఁ జాల
నలరుపొన్నలమూఁగి యలరు లాగి
చెలఁగుచుఁ గిలకిల ల్గులుకుకోవెలలకు
నలఁకువల్గడపు జిన్నలకు నుఱికి

ననలచే మరునిమన్ననలచేఁ జెన్నైన
పొగడలకును దమ్ముఁ బొగడ నరిగి
తే. కలికి యొలదేఁటికదుపుల కలికి యులికి
పెనలుగొనియెడు చిన్నిగుంపెనల కేగి
మరల కొనట్టుమెట్టతామరలు చిదిమి
తోఁటనాడుచు నెలఁతుకల్ నీట మెఱసి. 15
ఉ. తొంగలిపూవుఁదేనియలఁ దూకొని మత్తిలి తుమ్మెదల్వయిం
బొంగుచు వ్రాల నొప్పెసఁగు పూవిదపొన్నఁ గడంగి కాంచి
మున్నిగ్రింగినయావిసంబు వెస మీఁదికిఁ బిచ్చిలు వేఁడికంటి
యాజంగ మటంచు మ్రొక్కె నొకచాన నెలంతలు చూచి
నవ్వఁగన్. 16
క. వడిఁ జనఁ దనయుడుగులఁ గల
కడుఁగెంపుఁదసంబు పుడమిఁ గ్రమ్మినఁ దమిచే
నొడితలిరు వడియె నని యటఁ
దడవఁగ నగి రొక్కకలికిఁ దారాడుచెలుల్. 17
చ. మును పొకచోటఁ దుమ్మెదలు మూఁగిన మల్లెలు గోయఁ
బోయినం, బెనకువఁ గుట్టినం గలుగుబీతు మదిం దొలఁకంగఁ
గ్రమ్ముచుం, దనకడకంటిచూపు పయిఁ దారొక్కన గొజ్జఁగు
లందుఁ దేంట్లు వ్రాలిన వని చేరనోడి యొకలేమ కడుం
గడఁ జోపుఁ దమ్మిచేన్. 18

పంచచామరము.—

సరుల్ పెనంగొనంగఁ జిల్లుఁ జన్నుఁగప్పుజాఱఁగాఁ
గురుల్వెసన్నొస లొప్పసంగఁ గూడి చాల మీఱఁగాఁ
దరుల్బెడంకుచుండ నాని తారసిల్లి యేగి క్రొ
వ్విరుల్గుఱించి కోసె నొర్తు వెంటఁ జానలంటఁగాన్. 19

సీ. బొట్టుగు లేమావిఁ బొదలించె నొక్కర్తు
చూచియుఁ జేసంతి సొబగు మీఱఁ
బొన్నఁ బ్రేంకణమును బూయించె నొక్కర్తు
చిఱునవ్వునునుఁ బాట దుఱఁగలింపఁ
బొగడను గంకేళిఁ దగ విసుల్గలిగించె
నెమ్మిఁ గల్లుమిసి తన్నియు నొకర్తు
కొంరి వావిలిఁ గొండగోఁగును ననిపించె
మూర్కొని మాటాడి ముదిత యోర్తు
తే. క్రోవిఁ బూవుల నిండించె గోష్ఠు రొకర్తు
కదసి కూరిమితోడుతఁ గౌఁగిలించి
చనుపకంబునఁ గ్రొన్ననల్ దనియ నించె
ముదిత యొక్కతె తనముద్దుమోమునుఁ జూపి. 20

సుగంధి. చాలుఁజాలు నెంతకైనఁ జాలు నున్నగన్నెరుల్
రేలపూల కేల గోల రేయ నిందులోనఁ బో
నేల తాళు మన్న నన్ను నెట్టు దిట్టె నక్కటా
మేలుమేలు ముద్దరాల మెచ్చువచ్చు నామదిన్. 21

వ. అని మఱియు నొక్కయెడ. 22

క. చెలి తీవయు య్యొలాఁగఁగ
నలరుం జడయు న్నాగంబు నలుక మెయిం జా
బిలిదిండి దగుల నెలయున్
దులదుల వెనుకకును గడిమి త్రోపాడురహిన్. 23

తోటకము.—
పొలుపు ల్గనుఁగో వలపు ల్గొలుపుం
దొలుకారు మెఱుంగులతో నెనయై

వలరాచసిరు ల్వాలె వా రొకచోఁ
బలుపొ గురివెందల పందిరిలోన్. 24

సీ. చిన్నారి పొన్నారి చిఱుతపాయంబులఁ
జెలఁగునంచలఁ బెండ్లి చేసిచేసి
యొలజవ్వనపుమంపు గలిగి పెంపున మించు
చిలుకలఁ బాన్పుపైఁ జేర్చిచేర్చి
పూలతేనియలందుఁ జూలాలిగోరువంక
పిండు గంట్లంబులఁ బెట్టిపెట్టి
కోవెలబాలెంతకొమ్మల కిమ్ముగా
నొనరించి తగఁ బురు డోమియోమి
తే. పల్లఱును దేఁటి చిన్నిపాపలకుఁ గులికి
పువ్వుఁదేనియ నుగ్గులు పోసి పోసి
కడలుకొను వేడుకలతోడఁ బడఁతు లందు
వెడలి వెండియు నొకచోట విరులు చిదిమి. 25

రగడ.—

మావులు దగుమరుమావుల కిరవులు
తావులకును గడుతావుల విరువులు
కోవులె మదిఁ గైకోవులె కన్నియ
మోవులు పగడపుమోవులు వన్నియ
గుంపెనలకుఁగా గుంపెన లేటికి
లంపుల విరులతలంపులు బోఁటికి
మానుపమోదుగ మానుప నేదగు
కానిక పూవిలుకానిక యీఁదగు
వేసలి పువ్వులు వే సలి జాతెడుఁ

గానవె యొప్పులుగా నవె మీాతెడుఁ
బొగడను మాటికిఁ బొగడను నెచ్చెలి
మొగలివిరు ల్పూవు మొగలివె నెచ్చెలి
రంతేటికి గోరంతే మల్లెల
వంతులకా సేవంతులఁ జెల్లెల
చనుపకములు గొనఁజనునే మాటికి
ననవిల్తుని మన్ననగల మేటికి
నెమ్మినుండి యానెమ్మికి వద రెడుఁ
గొమ్మా పొన్నలు గొమ్మా పద రెడుఁ
జాలుం జాలని జాలవి యీావిరి
గోలయిచ్చు బరిగోలదె వావిరి
మారేటికిఁ బలుమాతేటికిఁ జన
గోరంటలఁ గొనగోరంటవె నన
విరిగి పయింగడు విరిగిరి చానలు
విరులు గలుగు క్రొవ్విరిగా వానలు
దమ్ములు దగియెడుఁ దమ్ములపేరిట
నెమ్మెలఁ గొనఁ దగనెమ్మెల మీారిట
రాకు నెలంత పరాకున నిమ్మను
మాకు లదే మఱి మాకిఁకఁ జిమ్మను
మబ్బెందలె నూకబ్బెందలె చెలి
గుబ్బెత యది యాగుబ్బెత గన్నవి
కారనకే యొడికారపుఁగింకను
నేరము మాకిది నేరము బొంకను
నీడకుఁ జెలిరా కీడకుఁ గోయఁగ

నాడకురా విడనాడకు పాయఁగఁ
బనసలపైఁ బూఁబనసల్ గనుఁగొను
పనుపడ్డవి మరుపనులకు నవిమును
మరువము చెలి నామరువములో యను
కఱవో విధు లక్కఱవోఁ గోయను
మాటకు మారక మాటకు వత్తురె
బోఁటులు మఱి మీబోఁటులు మెత్తురె
యనుచుఁ దగిలి సయ్యాటలఁ బాడుచు
ననవిలుకాని విసం గొనియాడుచు. 26

వ. ఇట్లు నీటుమెఱసి తోఁటలనాఁడుబోటు లాట సాలించి. 27

క. కప్పుంగొప్పులఁ జన్నుం
గప్పుల మొగముల నొడళ్లఁ గప్పిన మెఱుఁగుం
బుప్పొడి విదిరిచికొని మఱి
యప్పడఁతుక లరిగి కప్రపనఁటుల చెంతన్. 28

సీ. పువ్వుఁదేనియకాల్వపొంతఁ బొన్నలలోన
బొలుపొందు చెంగల్వకొలనిదరిని
బూచిన చనుపకంబులఁ జుట్టవచ్చిన
గురివెందతీవపందిరులయందుఁ
జలువలనెలవులై యలరారు నెలఱాల
తిన్నియ లన్నిటితేట నలికి
విరివిల్తు నతని దేవేరిఁ గస్తురిఁ దమ్మి
రేకుపై వ్రాసి గుఱించి నిలిపి
తే. కమ్మవిరినీట జలకంబుగాను గూర్చి
నగవుముత్యాలతొడవులు దగ నమర్చి

కలికి క్రొన్ననపాదబాసికములు చేర్చి
సిరుల నెదిరించుచును బెండ్లి సేయుచుండ. 29

తే. నాలిగాడ్పను కాలరి యోలి నరిగి
వారివేసవి విరుల నింపారు తావు
లెల్లఁ గానుకగా నిచ్చి యెలమిఁ బిలువ
నచట వేఁటాడుచున్న యయాతి వచ్చి. 30

క. తెలిమొగులులోన వెలిఁగెడు
తొలుకారు మెఱుంగుఁ గిదిఁ దోరపుటొఱపుల్
తులకించు నాటతమిచే
నలరుంబోద వెడలివచ్చు నలశర్మిష్ఠ. 31

యయాతి శర్మిష్ఠం గాంచి వర్ణించుట.

వ. కాంచి యగ్గుబ్బెతసోయగంబున కబ్బురపడి యబ్బలియుండు
తనలోన. 32

సీ. *తమ్ములు చుక్కలు తాఁబేళ్లు మరుపోదు
ల్పసిఁడి యనంటులు నిసుకతిప్ప
సుడి చదల్ బంగారుకడవలు తీవియ
ల్చివురు చిందంబు పసిండి యద్ద
ములు తలిర్వెన్నెల మొల్ల మొగ్గలు నువ్వుఁ
బువ్వు మీలు నన దూపులును విండ్లు
నరతొగదోర సోఁగసిరివ్రాఁత చెలువముల్
రహిమించు జేజేల రాచఱాలు

తే. నివిగదా పోలికలు చూడ నింతులందు
నోడలియొప్పులు గొనియాడుచున్న యెడల

---

* ఇది ప్రభావతీప్రద్యుమ్నములోని పద్యమునకుఁ బోలిక.

నవి బెడంగుగ నీచానయందు సాటి
సేయవచ్చిన నేరికి సిగ్గుగాదె. 33

తే. మరునియురు లనఁ దగి తేఁటిసిరులవఱలు
తెఱవకురులకు సరిరామిఁ దీఱెఁగాక
కడిమిఁ దమపెంపువోఁ బూరి గఱవనేల
రహియఱ్ఱ వెలుఫ్రులరాచరాలకెల్ల. 34

క. మఱుఁ దరనెలకడ డాఁచిన
విరిదూపును నల్లచెఱకువిండ్లును బలె వే
మాఱు నలరుఁ జేరుచుక్కయు
నరుదగుకనుబొమలు మిగుల నతివకు నమరెన్. 35

క. నెలఁతుక కన్నులనంగాఁ
బొలుపగు నెలవెలుఁగుమేపుఁబులుఁగులు తమిచేఁ
గొలఁది యెఱుంగక తిని వె
న్నెల గ్రక్కెడుననఁగ నెసఁగు నెలకొను నగవుల్. 36

క. తమ్ములఁ బూవిల్తుని క్రొ
త్తమ్ములఁ జీరికిని గొనక యడకించుఁగడుం
గొమ్మనిడువాలుఁగన్నులఁ
గ్రొమ్మించులు గలిగి పొలుపుగులికెడు చూపుల్. 37

తే. పెలుచఁ దమదాయయైన సంపెంగవిరిని
గెలిచె నని ముక్కు నిరుగడఁ గొలిచి యుండి
త్రుళ్లియాడెడు తుమ్మెదపిల్ల లనఁగఁ
బొలుచు నెలఁతుకచూపులు చెలువ మమర. 38

తే. కప్పురముపాదులోపలఁ గరము సరది
నాటి వెన్నెలయను తేటనీటఁ దడుప

మొనలు చూపిన ముత్యాలమొలక లనఁగ
నారపుతోడుతఁ జెలిపలువరుస దనరె. 39

క. లలిఁ బంచశారలోపలఁ
దిలకింపఁగ నించి జంటితేనియలు కడుం
జిలుకఁగఁ బెరిఁగిన పగడపుఁ
దలి రనఁగా నతివ పెదవి తగుఁ గొనియాడన్. 40

తరల. చిలువటెంకి మెకంబు చెట్టని చెప్పుకొందురు కల్ల యీ
పొలఁతి నెమ్మొగముం గడంకను బోలఁజాలక నెమ్మదిం
గలఁగి చుక్కలఱాయఁ డెంతయుఁ గంది వెల్వెలఁబాఱెఁగా
కలరువిల్తుని మేనమామగు నయ్య కాకొద గల్గునే. 41

తే. చెలువమెడ తుంటవిల్తునిచింద మరయ
నందు నిరుగడ వైచినకుందనంపు
సరులు పూఁబోఁడిచేతులు చాలనరయఁ
గాక యుండిన నీగరగరిక గలదె. 42

చ. చెలినుదురుం గడుందొరయ నేనుముతో నెల కుండఁగ గ్లైన
వ్వలిమలయల్లువానితల వాడనిపువ్వయి నిచ్చ నేము నీ
నెలఁతుకచేతులం బడిన నేలరదంబగువేల్పుదాల్పు న
ర్మిలి నని చేరె నమ్మొగలి రేకులనందగు వాఁడిగోళ్లొగిన్. 43

తే. అతివచన్నులు జక్కవ లగుటకేమి
సందియం బింక దండలచాయ నిగిడి
తెక్కలై యుండ సొంపునఁ బిక్కటిల్లి
వలిపపయ్యెద యనుచిన్నివలను దగుల 44

క. గరగరిక నిచ్చగలుగక
బురుదం గలఁగుటయ కాక పొలుపఱఁగాఁ దా

మరమొగ్గలవేరిటి తా
మరమొగ్గలు పోలఁగలవె మగువచనుఁగవన్. 45

క. బంగారుఁదీవయుం బలె
నంగునఁ దగుపొలఁతిమేన నారు దనర్పుం
బొంగారు మెఱుఁగులోపలి
సింగారపుమిసిమి గ్రమ్ముజీరయ పోలెన్. 46

చ. మురువునఁదమ్మిచూలి మదిముందఱెఱింగినయట్లు నేర్పుతోఁ
దరులను పైఁడికట్టులను దానె తిరంబుగ నుంచెఁగాక యే
వెరవున నిల్చు దీనిదగు వ్రేఁకపుగుబ్బల వ్రేఁగునం జవల్
దొరసినయట్టి నెన్నడుము తోరపునల్వకడంక మెచ్చితిన్.

క. ఎన యిసుకతిప్ప యని చె
ప్పిన నేమనవచ్చుఁ జెలియపిఱుఁదుంబలెఁ దా
నునుపో యది యటువలెఁ గదుఁ
దనుపో కాదనరు దానిఁ దద్దయుఁ గడకన్. 48

క. పలుదెఱఁగులఁ దమనేరుపు
కొలఁదిన్నెఱజాణలెల్లఁ గొనియాడిన ని
య్యొలనాఁగ మెఱుఁగుఁదొడలం
దలక్రిందైనను నరంటితరమా పోలన్. 49

క. తలఁకకు మని యేకతమునఁ
బలికిన మొఱవెట్టునపుడె పరికింపంగాఁ
బొలఁతుకచిఱుదొడలం గా
శెలు వోలమి డాఁగె వెఱచి లెక్కింపంగాన్. 50

మ. తమకుంబోలికలైనవే యను మదిం దాఁబేళ్లఁదామల్కతో
నెమకన్నీళ్ల మునింగియున్నవన నెంతే నొప్పు నున్గోళ్ల నం

దములై మీఱెడు తెల్లడాలుగమిలోనం గొమ్మ మీగాల్గొచూ
చి మదిం జూడఁగ వీనిసాటి గలదే చెప్పంగ నెచ్చోనున్.

వ. అని యిట్లు నెమ్మది నక్కొమ్మసోయగంబులు కై వారంబులు
సేయుచున్నంత. 52

సీ. బలుమించు తలమించు నలిమించు సిరిఁబోల్చు
మేచాయ విరుల సంపెఁగలఁ జేయ
నెలతీరుఁ బలుమాఱు లలిఁ గేరు నెమ్మోము
చెలఁగి తమ్ములను దమ్ములను జేయ
జగడాలఁ బగడాల నగుడాలు గలమోవి
చెందమ్మి రేకులఁ జివురు సేయఁ
గరము చీఁకటి గప్పు కప్పు వేనలియొప్పు
తేఁటుల కొకనింత నీటుసేయ

తే. నలువ జగములఁ గలిగిన పొలుపు గరఁచి
యొంచి వెన్నెలకరువులో నించి యతివఁ
గాఁ దలంచఁగఁబోలు నీకలికి నవుర
యనఁగ నటవచ్చు నద్దేవయానిఁ గాంచి. 53

వ. మున్నన్నెలంత నెఱింగియు నెఱుంగనివాఁడ పోలెఁ జక్కం
దనంబునకు నిక్కయగు శర్మిష్ఠం దెలియవలసి యక్కొమ్మ
కిట్లనియె. 54

యయాతి మీ రెవ్వరని దేవయాని నడుగుట.

క. పలుమాఱు నిందువత్తును
దొలుత నినుం జూచి యెఱుఁగఁ దొయ్యలి నీకుం
గుల మెయ్యది పే రెయ్యది
యలకొమ్మయు నీవు నేమి యగుదురు వావిన్. 55

వ. అనవుడు. 56

సీ. మున్ను నన్నెఱుఁగుదు విన్నాతి వృషపర్వుఁ
డనుతోలువేల్పురాయనికొమార్తె
శర్మిష్ఠ నాఁగ నీచాన నన్నలనాఁడు
నీట ద్రొబ్బించిననెలఁత గాదె
నాఁటితప్పునకు నీననఁబోండ్లతో నాకు
వరవుదై యున్న దీవాలుఁగంటి
నను బెండ్లియాడి మన్నన దీనిలోనుగాఁ
గలనెలఁతుక లూడిగములు సేయఁ

తే. గడలి బుట్టిన పొలతుకల్ కదిసి కొలువ
వెలయు నలవేయిగన్నుల వేల్పువోలెఁ
బెంపుతో నిచ్చఁ గడలేని సొంపు మెఱయఁ
బుడమి నాతోడిసవతిగా నడుపవయ్య. 57

వ. నావుడు నతం డిట్లనియె. 58

ఆ. చెలియ రాచకన్నియల నేలవేలుపు
ల్తగిలి పెండ్లియాడఁ దగవు గాక
పుడమి నేల వేల్పుఁబువ్వుఁబోడుల రాజు
లెలమిఁ బెండ్లియాడఁ దలఁపఁదగునె. 59

క. అని పలుకు రాచవేలుపుఁ
గనుఁగొని చిఱునగవు మోముఁగ్రమ్మం దమ్మిం
దనరఁగ నచ్చేడియ యి
ట్లనియె న్మదిలోనఁ గోర్కు లనయముఁ బొదలన్. 60

తరల. కడఁగి విన్ను వెలుంగు దాఁగుఱిగాఁగ నబ్బలు కానలో
నడలుచున్న ననుం గనుంగొని యప్పు డర్మిలి నూతిలో

వెడలఁదీయుచుఁ గేలువట్టి వేసెదా యిఁకఁ బెండ్లికిం
గడమ లెల్లను సొంపు లింతియె కాక మీఁద లెఱుంగరే. 61

క. చదువులకు నొజ్జయె కదుఁ
బొదలిన నాయయ్య పాత్రపుంగవార్వరి చే
నిది తగ వనిపించెద నె
మ్మదిలోపల నీకు నింత మనికత మున్నన్. 62

వ. అనవుడు. 63

శుక్రాచార్యులు యయాతిదేవయాను లున్నకడకు వచ్చుట.

క. అట్టేని పెండ్లియయి చే
పట్టెద నిన్ననుఁడుఁ బొంగి పడఁతుక సోఁకుం
బట్టపుటొజ్జల నటకు
న్నెట్టనఁ బిలిపించె నతఁడు నెలదాల్పుబలెన్. 64

చ. *చనుదేరం గని మింటిమానికము నిచ్చల్ పోవు మజ్జారె
యా, విను త్రోవ నడయాడ కేలయిటకు న్వచ్చేసెనో యబ్బ
రం, బనఁ గన్ను ల్మిఱుమిట్లుగొల్పు మెయిచాయ ల్గాయ నీరెం
డలం, దనయున్నట్లుగఁ జేరవచ్చు నతనిన్ దొదవ్వులం
జూచుచున్. 65

క. వడిఁ బుడమిఱేఁడు వలెవా
టిడుకొన్న పసిండివ్రాఁత నెసఁగెడు వలువ
న్నడుము బిగియించికొని మఱి
యడుగులపై వ్రాలి లేచి యతఁడును దానున్. 66

క. చనుదెంచి యువముగ్రమ్మెడు
చనుపకములలోని మామిచక్కిఁం దగుక్రొ

* నీరజపుత్త్రుఁ డేల ధరణీగతుఁ డయ్యెనొ. అను పద్యమువంటిది.

న్న నచప్పరంబులోపలఁ
దనరెడు కప్పురపుజగతిఁ దమి నున్న యెడన్. 67

క. నెమ్మదిఁ గూరిమి చెలులగు
కొమ్మలు వేవురును గొలువఁ గ్రొమ్మించులలో
నిమ్మగు లేనెలయుంబలె
నమ్మెయిఁ గని వచ్చి దేవయాని కడంకన్. 68

ఆ. మ్రొక్కి లేచి కేలు మోడ్చుచుఁ దనచంద
మల్లఁ జెప్పి యయ్యయాతిఁ జూపి
తలఁచిచూడ మున్నె తగులైతిఁ గావునఁ
బెనిమిటితఁడె నాకు వినుము తండ్రి. 69

ఉ. ఈపిరిఁబోఁడిఁ గైకొను మిదేటికి సందియమంచుఁ గూరిమిన్
దేవర యానతిచ్చిన మనం బుళకించుచుఁ బెండ్లియాడెదన్
రావల రాజు నన్నును గరంబుగ సొంపునఁ బెంపుమీఱఁగాఁ
గావునఁ గూఁతుఁ గావలసి కాదన కీచను వీయఁగాఁదగున్.

తే. ఇతని కీయక మదిలోన నెంచ నన్ను
నొరుల కొసఁగఁ దలంచిన నొకటి వినుము
తగనిపనియన కెన్ని చందములనైన
నొడలు దొఱఁగుదు నిపుడు నీయడుగులాన. 71

క. అని తెగువఁ బలుకుకూఁతును
గనుఁగొని మదిలోనఁ గూర్మి గడలుకొనంగాఁ
దనరి యతఁ డియ్యకొనియెం
దనతలఁపున గచునిమాటఁ దలపోసి వెసన్. 72

యయాతి దేవయానిం బెండ్లియాడుటకు శుక్రాచార్యులు సమ్మతించుట.

వ. ఇట్లియ్యకొని రాకాసియొజ్జ తనపజ్జనున్న యయాతిం జూచి

నీకు నిర్దేవయానిం జేకొనవచ్చునని యొడంబఱిచి యారా
జునుం గుంతును ద్రోడ్కొని వీటికిం జనుదెంచునప్పుడు
వృషపర్వుం డెదురు వచ్చి తననగర విడిది సేయుటయు
నతండు. 73

సీ. పదియాఱువన్నెల బంగారునునుజీని
పనిగడియారఁ ముప్పరిగ గడచి
దురములోఁ దెలుగంటిదొరను గెల్చిననాఁటి
కతలువ్రాసిన తొట్టికట్టు దాఁటి
రేరాచతాలఁ గూర్చిన కచ్చుకట్టులో
రహిఁబాడు పాటల రవలి యరసి
తలపురానేల సంతనచేసినట్టి పెక్కు
జగతిపై ముత్యాలచవికె యెదుటఁ
తే. దమ్మికెంపులుగట్టిన తావులందు
వారువము నిల్పి తనవెంట వచ్చినట్టి
మన్నెవారల ననుపుచు నున్నయెడను
జెంత వృషపర్వుఁ డప్పుడు చేర నరిగి. 74

మ. పొలుపొం గప్రపుసంట్లు కస్తురికుంకంబుల్ మేలి జవ్వాది పి
ల్లులు రాచిల్కలు మానికంబులును జిల్గుల్ మంచిముత్యాల
పేరులు మేల్ బోగపురెంటెములు పసిఁడితేరుల్ పల్లకుల్
లోనుగా,నులుపాచేసె యయాతికిం దలఁపులో నుప్పొం
గుచుం గూర్మితోన్. 75

వ. మఱియును. 76

సీ. జేజేలదొరప్రోలు చెఱవట్టి తెచ్చిన
పొలివోని యచ్చరపువ్వుబోండ్లఁ

దామరచెలిపట్టి తావుగొల్లాడఁగాఁ
దగులుపడ్డట్టి యేనుఁగులగముల
నని గెల్చి నీటిరాయనివీడు చూఱాడి
వ్రాలి కైకొన్నట్టివారువముల
నిగుడి జక్కులతేని నెలవెల్ల దోచఁగాఁ
గలిగిన వేల్పురాకంటసరులఁ

తే. గోట్లకొలఁదులు బంగారుకొలువుసాల
ముంగలను నిల్పి మదిలోనఁ జెంగలించి
చేరి కానుకచేసినఁ జిత్తగించి
యుడుగరలనంది వృషపర్వు డిడిది కనిపి. 77

క. తేజీ డిగి తనయంతటి
రాజులు మే లప్ప యనుచు రాఁగాఁ జని తాఁ
దేజునను మేడలోపలి
జాజులచప్పరములో నెసంగుచు నుండెన్. 78

తే. అంత రక్కసియొజ్జ దానాసతిచ్చి
పంప వృషపర్వుఁ డప్పుడు సొంపుమెఱయఁ
బలుదెఱంగులఁ దనపారుపత్యకాండ్ర
చెలువు మీఱంగ వీడు గైసేయఁ బనుప. 79

చ. అలవలరాజుచేతి యలరమ్ము లనందగు ఛేమి చెల్వపుం
బొలఁతులమోముఁదామరలఁ బోలని సిగ్గున వీఁగి పెక్కు
రూపులఁ జని వారివాకిళులపొంతలఁ జేరిన నిండుఁ
జందమామ; మలవలె మీఱె రంగు లలమం దొగదోరణ
ముల్ బెడంగు లై. 80

క. గందపుమ్రాఁకుల కురుఁజుల
సందులనుం బూల చలువచప్పరములుగాఁ

బొందింపఁ గ్రమ్ముచీఁకటి
మందటి లేక మేలుకట్టుమానికములచేన్. 81

సీ. ఏదారిఁ జూచిన మేదించి జవ్వాది
బురదతో గోడలు పూయువారు
నేతావుఁ జూచినఁ బ్రాఁతతాలూడ్చి నె
త్తమ్మి కెంపుల గనెల్ దాల్చువారు
నేవీదిఁ జూచినఁ దావు లుప్పొంగఁగా
విరులచేఁ బందిళ్లు వేయువారు
నే తిన్నెఁ జూచిన నించుమిం చగుపట్ల
నించి కప్రంబు గ్రమ్మించువారు
తే. నెచటఁ జూచిన నాణిగా నేర్పరించి
పెద్దముత్యాల ముగ్గులు వెట్టువారు
నెందుఁ బొగడపుమేరువు లెత్తువారు
నైరి వీటను గలిగినవార లెల్ల. 82

వ. అప్పుడు. 83

దేవయానివివాహసన్నాహము.

ఉ. ఎల్లియ సోఁకుటొజ్జ యతఁ డేపునఁ జేయును గూఁతుపెండ్లి
యం, చల్లల పైఁడిపళ్లెరములందును గందముఁ బూలుఁ
బచ్చఁబ్రాల్, వెల్లుగ నించి పాల్తుకలు పేరఁటముల్ దగఁ
జెప్పి వీటిలో, నెల్లెడఁ ద్రిమ్మరం దొడఁగి రింపుగ వాయిద
ముల్ చెలంగఁగన్. 84

మ. వరుసన్ శుక్రుఁడు నాఁడు వేగఁ దనచెల్వన్ జూచి యీ
కన్నెకున్, దొరయూ రూపును బాయమ్ముం గలిగి చెన్నుం
గల్గు నీనేలతేఁ, డరుదై కల్గెఁ దలంచినట్ల యెడ సేయం

బోలునే యింక నేర్పరు లౌకొమ్మలఁ బంపుమా తగు
పనుల్ గావింప రాణింపఁగన్. 85

క. వివరింప నెడము లే దిఁక
నువిదకు సోబనపుజలక మొనరింపంగా
జవరాండ్రఁ బనుపు మనవుడుఁ
బువుఁబోఁడియు నలరి తగినపొలఁతులఁ బనిచెన్. 86

క. పనిచినఁ గొందఱు నెలఁతలు
పనిచినసంతసముతోడ నగవుదొలంకం
జని యుదిరిపైఁడికళుకుల
పని మెరవడి నలరు గరుడపచ్చలచవికెన్. 87

చ. కలికి యొకర్తు చేఁదుడువఁ గస్తురిచే నరఁ గల్కె నొక్కపై
దలి యొకకొమ్మ ముత్తెములు దార్చెను ముగ్గుగ నోర్తు
పెట్టెఁ గెం, పులపని పెండ్లిపీఁట యొకబోటియు బంగరుచేల
వైచె నో,ర్తు లలిని దేవయానిఁ దగఁ దోడ్కొని వచ్చెను
వేడ్కతో వెసన్. 88

సీ. కొప్పు మెల్లన విచ్చి కురులు చిక్కెడలించి
తలయంటె నేర్పుతోఁ బొలఁతి యోర్తు
పసుపుతోఁ గూడఁ గప్రము చాల మేదించి
నలుఁగు పెట్టెను గూర్మి మెలఁత యోర్తు
మించి తావులు గ్రమ్ము మంచిగంధమ్మున
నటకలి యుడిగెఁ దొయ్యలి యొకర్తు
బంగారుబిందెలఁ బన్నీరు గుల్కుచు
జలకమార్చిరి కొంద ఱలరుఁ బోండ్లు

తే. వలిపపావడఁ దలయొత్తెఁ జెలియొకర్తు
కదిసి చెంగావిదువ్వల్వ గట్టె నొకతె
నెరులు నేర్పునఁ దడియార్చె నెలఁత యోర్తు
చెలఁగి జాజులు వేనలిఁ జెరివె నొకతె. 89

సీ. మట్టెలు పిల్లాండ్లు మఱివీరమద్దియ
లెలమిని దొడిగెఁ దొయ్యలి యొకర్తు
గంటలు మొలనూలు కడిఁదియొడ్డాణంబు
నుంగరంబులు వెట్టె నువిద యోర్తు
ముత్యాలపేరులు మొగపుఁదీఁగెయు బన్న
సరములు గీలించె జాణ యోర్తు
పచ్చలకడియముల్ బంగారుగాజులుఁ
బదకముల్ సవరించె ముదిత యోర్తు
తే. తమ్మికెంపులపంజులకమ్మదోయి
చేరుచుక్కయు ముంగర చెవులపువులు
బవిరలును గొప్పవలయును బడఁతి యోర్తు
దిద్దెఁ గస్తురినామంబు దీర్చె నోర్తు. 90

క. పోలఁతి మొగముఁ బోలుదు నని
మలయంగా నిండుఁ జందమామను వడిఁ దొ
య్యలికడకుఁ బట్టి తెచ్చెనొ
యలరుచు నన నొకతె నిలువుటద్దము నిలిపెన్. 91

క. కారుమెఱుం గన మరుదే
వేరియుఁ దా ననఁగఁ బైఁడివిరిదం డన బం
గారపుబొమ్మనఁ గా సిం
గారంబున దేవయాని కడుఁ జెలువొందెన్. 92

వ. అంత నక్కడ. 93

సీ. పచ్చలపనినొప్పు పైఁడిముక్కాలిపీఁట
యిడియె వేడుకతోడ నింతి యొకతె
కైదండ లిచ్చి రాకలువరాయనిఁ దెచ్చి
యందుమీఁదట నుంచె నతివ యోర్తు
సవ తెచ్చుటను లేని చొకట్టుపోఁగులు
తిగిచెఁ గొల్కు లెడల్చి మగువయోర్తు
కదుమించు డాకేల గండపెండేరంబు
మెల్లన వదలించె మెలఁత యొకతె

తే. వచ్చి సికజాజిసరములు విచ్చె నొకతె
కంటసరులును ముత్యాలకడియములును
బదకములు లోనుగాఁగల బలుపుసొమ్ము
లొయ్య నొయ్యన సడలించె నువిద యోర్తు. 94

క. నెలవంటిమొగము చెమ్మట
మొలకలఁ దగఁ గొనువణఁక ముంగురు లాడన్
దలయంటె నొకతె తేనికిఁ
గలపంబునఁ జేసి తావిగట్టిననూనెన్. 95

క. సరి చేతోడవులు మ్రోయఁగ
సరగ నెఱులు దువ్వి దువ్వి సరసందముగా
సిరిగందపు టటకలి యిడె
విరిఁబోఁడి యొకర్తు రాచవేలుపుదొరకున్. 96

చ. జలకములందు లేవనుచు సందియమొప్పఁగ నూరకున్నఁబై
దలిని గికాకికన్ నగుచుఁ దామరకంటి యొకర్తు తేటవె
న్నెలపటికంపు బిందియల నించినగొజ్జఁగిపూవునీటిచేఁ

దలగడిగెన్ యయాతికి నెదం గడు సంతసముల్లసిల్లఁగన్.

వ. అప్పుడు. 98

క. ఎలనాఁగయొకతె దలిమపు
వలిపంబులు గట్టి నిచ్చె వడి నడుగులఁ బా
వలుదొడిగె నొకతె యొక్కతె
తలఁ బావడయొత్తి తిగిచి తడియార్చెఁ దగన్. 99

సీ. నిలువుటద్దం బొకనెలఁత చూపఁగ నొర్తు
కొన్నెలనామంబు గోరఁ దీర్చెఁ
గలికి యొక్కతె రాచకల్వరాయని మేనఁ
గలపంబు చేసినగంద మలఁదెఁ
జాన యొక్కర్తుక చనుపకంబులపరుల్
చింగులువారంగ సిక నమర్చెఁ
జెలువ యొక్కతె గప్పెఁ గలికిరాయంచంచు
బంగారు చెఱఁగులపచ్చడంబు

తే. పరఁగ వెలలేని చౌకట్లు బన్నసరులుఁ
బసిమినొప్పారు పచ్చలపతకములును
గండపెండేరములు లోనుగాఁగఁ గలుగు
సొమ్ము లొకయింతి గైచేసె సొంపు మెఱయ. 100

క. ఎడలేదు లగన మనుచున్
బడిబడిఁ బిలువంగ నపుడు బలువాయిదముల్
గడలుకొనంగా నచ్చర
పడఁతులదవళములు పెండ్లిపాటలు నెలఁగన్. 101

క. వెలియేనుఁగుపైఁ బన్నిన
యలరుంజప్పరములోన నతివలు వీచో

పులు వీవఱేఁడు రెండవ
వలరాయని పగిది వచ్చి వాకిట దిగియెన్. 102

తే. కలికి యొక్కతె మగమానికములగిండి
నించి పన్నీరు వోయఁగా నేలతేని
యడుగుఁదమ్ములు గడిగెఁ దొయ్యలి యొకర్తు
తుడిచె నెలగావిపయ్యెదతుదఁ జెలంగి. 103

ఉ. కారుమెఱుంగులం దెగడుకైపున నొప్పునెలంత లంత బం
గారపుఁ బళ్లెరంబుల వగ న్నునుముత్తెపుముగ్గులోన నిం
పారెడు కెంపుదివ్వియల నందపుఁ గెందొడవుల్వెలంగఁగా
నారతు లిచ్చి రప్పుడు యయాతికి లేనగ వొప్ప నర్మిలిన్.

వి వా హ ము.

ఉ తామరకెంపు లంతటను దాచినముక్కలిపీటమీఁదటం
గోమలులంతఁ బెండ్లికొడుకుం దగనుంచినఁ బొల్పుమీఱఁగా
బ్రామికుం దెఱంగుననురక్కసియొజ్జ యొసంగెఁగూఁతునున్
గోమునఁ బెంచుకోర్కి సమకూరుటకుం దనబాస మెచ్చఁగన్.

సీ. అలనాఁడు గజములు గెలిపించినను మెచ్చి
తారకుం డిచ్చినవారువములు
కని పైఁడికంటిరాకాసిఱేఁ డిచ్చిన
పాఁపమేపుడుపచ్చపతకములును
శివితోఁ గొడుకుపెండ్లికిఁ బిల్వ నరుదెంచి
బలి తెచ్చి యిచ్చినబన్నసరము
తనకు వేలుపుఱేఁడు తలఁకి కానుక సేయ
వృషపర్వుఁ డిచ్చిన వెలఁదిపిండు

తే. నేమిసేయించునో యని యెదఁ గలంగి
కడలి యంపిన బలుమానికములు మఱియు
మామ యల్లున కిచ్చె గారాము మెఱయ
హెచ్చుసొంపునఁ గూఁతును నిచ్చునపుడు. 106

వ. అంత నిట్లు కావించి తెరమఱుంగున నప్పుడమిఱేని నునిచి
ననుచుతమిం దనకూఁతుం దోడితేర శుక్రుండు వనుచు
టయు. 107

సీ. అడుగుఁదమ్ములచాయ పుడమియొత్తకయుండఁ
జిగురుమించినతీవిఁ జెలువ మమర
ముదిత యొకర్తు పయ్యెదచెఱంగున సారె
చెక్కుటద్దంబుల చెమట దుడువ
మోమువంపఁగ జాఱుముత్యాలపాపట
సకియోర్తు పలుమాఱు చక్కనిడఁగ
వావిచ్చఁ గప్పుపల్వరుస చీఁకటిగ్రమ్మ
మరియోర్తు తెలనాకు మడిచి యొసఁగఁ
తే. గలికికన్నుల చూపులు గ్రమ్మికొనుచు
నిగుడఁ బటికంపుఱాకట్టునేల యల్ల
నలరుకస్తురినాటిన యట్లుగాఁగ
దెలివిఁ జనుదెంచెఁ గడునాన దేవయాన.* 108

వ. ఇట్లు వచ్చినతెఱవం దెరమఱుంగున నడి తగుతెఱఁగులు
గావించినపిదప నత్తెర దిగిచినసమయంబున. 109

*భారతములో "వరుణేంద్రదేవియ, పోసిదాని దేవయానిఁ గనియె" ఇత్యాది దేవయాని యనియే యుండుటచే నిందంతట నాపాఠప్రకారమే యుంపఁబడినది. కడునాన దేవయాన" అని యిందున్నది.

తే. తాళి గట్టె నప్పుడె తలిరాకుఁబోఁడికిఁ
బుడమితేఁడు వేడ్క గడలుకొనఁగఁ
దనరు పెక్కువాయిదమ్ముల మ్రోఁతలు
చెలఁగి ముజ్జగములు చెవుడుపఱుప. 110

క. చెలి యొకతె యెత్తి పట్టినఁ
దలిరాకుంబోఁడి తేనితల ముత్తియపుం
దలఁబ్రాలు వోసినతుద
న్నెలఁతుక తలఁబ్రాలువోసె నేర్పుదలిర్పన్. 111

మ. నలిఁ గెందమ్ములచాయ కెంపులబలెన్ రంజిల్లు నమ్ముత్తియం
బులు రాపాడుచు దోయిలింపుచును మోముంజందురున్
నవ్వువెన్నెల లల్లల్లన సోఁకఁ గాను మిగుల న్నిక్కంగ
నొక్కమ్మడిం, దలఁబ్రాల్ వోసె నెలంత రాచనెలకుం
దారొక్కన్నకోర్కిం దగన్. 112

ఆ. మించుమీఁది పెద్దమంచుతుంపర లన
మగువమేనిమీఁద దగఁగ జాఱి
నలరి పుడమితేఁడునౌఁదల దగుముత్తి
యంపుఁబ్రాలు నించె సొంపు మెఱయ. 113

క. పోల్పఁ దొలిమిన్కు తెఱఁగున
వేల్పించిన పిదప రాచవిరివింటిదొరన్
వేల్పులకున్ మ్రొక్కించిరి
పాల్పడి యల పెండ్లికూఁతుపజ్జన కడఁకన్ 114

క. తగఁ బ్రాకెనయును దీఱిచి
నగవులపసుపైన వెనుక నాలవనాఁడో

ప్పొగ నాగవల్లి సేయఁగఁ
బగడపుటుప్పరిగలోనఁ బడఁతుకలెల్లన్. 115

సీ. చెలఁగు నుమంచిపచ్చలు దెచ్చి మేలేర్చి
దట్టంబుగాఁ గ్రుచ్చి తాచితాచి
వెన్నెలల్ వెదచల్లు వెండిముత్తియములు
నేర్పుతోఁ గ్రేవల నించి నించి
యచటెల్ల బలుగావి నద్దినట్లుగఁ జేయు
నెఱిమించుకెంపుల నెఱపి నెఱపి
చెంత దివ్వెలఁ బోని చీఁకట్లు వెదచల్లు
తెఱగంటి రాఁతాలఁ దీర్చితీర్చి
తే. రమణమీఱఁగ గోమేదికములు చాలఁ
జెలువ మొప్పార నంచులఁ జేర్చిచేర్చి
కొలఁపునైదువచిలుకలకొలుకు లపుడు
పొలుపుదీర్చిరి మదిలోనఁ బొదలుతమిని. 116

మ. చెలిచన్నుంగవ బోలఁ జాలు ననుచుం జెందమ్మిపూమొగ్గలం
జెలువల్ కిన్కనుగట్టివేసి రరఁగాఁ జెన్నొందుచు న్నాల్గువం
కల నుప్పొంగు చుఁబూజకుండ లలరెం గైపొంది యామీఁ
దుఁగాఁ, గలయంజుట్టిననూలితోడ దివియల్ గన్పట్టుచున్
జుట్టి రాన్. 117

చ. నెలఁతుక లిట్లు ప్రోలుతగ నేర్పు చెలంగఁగఁ జేర్చి తీర్చి రా
చలువవెలుంగు నింతిఁ దగుచందము లెల్ల నమర్చి పమ్మటం
గలువలచప్పరంబుకడఁ గట్టిన గొజ్జఁగిమేడలోపలన్
మలచిన కెంపుగోళ్ల సిరిమంచముపై నొగి నున్నన త్తఱిన్.

క. తెలనాకులు బాగాలును
నలమిన పెనిమిటులఁగూర్చి యొదువయెలనాఁ
గలకెల్ల నిడిరి విడ్య
ములు దగ నప్పుడమితేఁడు ముదితయుఁ గడఁకన్. 119

వ. అయ్యెడ. 120

సీ. బుగులుకొంచును డావి దగనామతించుక
స్తురిజీనివ్రాఁతలదుప్పటములుఁ
బసిమిమించులు మించు పదియాఱువన్నియ
బంగారు చెఱఁగులపచ్చడములు
ముంగొంగులను వ్రేలుముత్యాలకుచ్చుల
నలరెడు చెంగావివలిపములును
గజిమానికంబుల గములతేటలనుగూ
ర్చిన మేలిపట్టంచు రెంటెములును

తే. జెందిరపుఁగావు లంచలబందుకట్లు
జిలుఁగువన్నెలు మంజిళ్లు చిలుకచాలు
మొదలుగాఁగను జదివించి రదనువేచి
యనుఁగు లగునేలతేండ్లు యయాతికపుడు. 121

చ. పొసఁగెడు వేలుపున్మొదవుఁబోలినయావుల నొక్కవేయిటిం
బసిమిదనర్చు కుందనపుఁబల్లకులన్ వెలలేనిసొమ్ములన్
వెసఁ గడుఁగూర్మితోడఁ జదివించినపిమ్మట గారవంబుతోఁ
బసుపున కిచ్చె నంత వృషపర్వుఁడు కొన్ని *విలాతులింతికిన్.

వ. అప్పుడు శుక్రుండు 123

క. అల్లున కిచ్చెను బచ్చల
పల్లకియును దమ్మికెంపుఁబతకపుజోడుల్

* విలాతు లత్తఱిన్ - పా.

జల్లులసమకట్టలరన్
బల్లించినవారువమును బంగరుగొడుగుల్. 124

క. జాలుకొను పెంపుతోఁ దగ
నీలాగునఁ దగవునడిపి యింపు దలిర్పన్
లోలో నలరుచుఁ దనయి
ల్లాలిం గని శుక్రుఁ డనియె నర్మిలితోడన్. 125

క. ఇలువడియుఁ జెలువుఁ గలిమియుఁ
గలవానికిఁ గన్నె నొసఁగఁగాఁ గోరుదు ర
ట్లిలువడియుఁ జెలువుఁ గలిమియు
గలవానికిఁ గన్నె నొసఁగఁ గాంచితి మింతీ. 126

క. ఒండుకొఁద లేదు తూరుపు
కొండపయిం బ్రొద్దు వొడిచెఁ గొమ్మా యిఁక నే
డెండఁబడకుండఁ గూఁతుం
గొండిక యన కంపవలయుఁ గూరిమి ననుడున్. 127

వ. అమ్ముదిత యంపునదియై కూఁతుం గనుం గొని యిట్లనియె.

క. మగఁ డేకొలఁదిని నడపినఁ
దగ నట్లే నీరుకొలఁదితామర వై యే
పగిది న్నడచెదవో నీ
దగు నేరుపు చూత మింక నలరుంబోఁడీ. 129

క. మగఁ డేడుగడయు దేవర
మగువకు వే ఱొండు లేదు మఱిగావున న
మ్మగఁ డోఁగిరంబు గుడువక
తగ దింతికి నారగింపఁ దన కెట్టియెడన్. 130

చ. కినియక యర్మిలిన్ మగనికిం దగువైన యనుంగు లేగుదెం

చినఁ గడుఁ బెంపుసేయఁ దగుఁ జెచ్చెర నెమ్మది సంతసిల్లుచుం
దనబలఁగంబు నన్నలును దమ్ములు లోనుగ వచ్చి రేనియుం
బెనిమిటిపంపు పెంపునను బ్రేముడిఁ జేయుటపాటి చెల్వకున్.

క. చొచ్చినయింటికిఁ దగని
న్నిచ్చినయింటికిని వన్నె యేచందమునం
దెచ్చెదవో చూచెదఁ గా
నిచ్చలు మనవంగడంబు నిన్నుం బొగడన్. 132

తే. వినుము మగఁ డేరినేనియు మనుపఁగోరు
నలుగు నట్లనె చెలువయుఁ దలఁపవలయు
నన్న తమ్ముఁడు తండ్రి మామ మనుచుఁ గూర్మి
నొంటిపాటునఁ గూడి కూర్చుండఁ దగదు. 133

క. ఆవెన్నుఁడు లచ్చియు బలె
దేవియు దేవరయుఁ బోలెఁ దెలివి దలిర్పన్
నీవును మగఁడును బూవుం
దావియనం గూడి మనుఁడు తరలనికూర్మిన్. 134

చ. పెనిమిటి దండుదాడిఁ జని పెంపునఁ గ్రమ్మఱుదాఁక వీడి
యం,బును సిరిగందమున్ విరులు ముట్టక యుండఁదగుం
బొలంతి తే,జునఁ గడు నొప్పుమట్టసపుసొమ్ములతోఁ గుఱు
మాపుచీరతోఁ, దనకలికొప్పుతో మిగులఁ దార్కొను
ము త్తెపు నేసబొట్టుతోన్. 135

సీ. అది వేల్పురాయని యనుఁగు నెచ్చెలి సుమీ
బ త్తితోఁ గూర్చుక వత్తుగాని
ప్రొద్దుపట్టికి నిది బోనక త్తియసుమీ
పొదితోడుత నడపుదువుగాని

వైదలియది గాద్పుదాదికూఁతురుసుమీ
కూర్మియుప్పొంగ సాఁకుదువుగాని
యదిపైఁడిదోరరాణి యనుఁగుఁజెల్లెలుసుమీ
యువిద గారవము సేయుదువుగాని

తే. యనుచు శర్మిష్ఠయూడిగం బమరఁజేయు
నలరుఁబోండ్లను వేర్వేఱ నప్పగించి
చెంతఁ దలవంచుకొని తనచెలులనడుమ
విన్ననైయున్న రక్కసికన్నెఁ జూపి. 136

క. ఇది పుట్టుబోగి దీనికిఁ
గొదవేమియు లేకయుండఁ గూంర్చుక రమ్మీ
చెదరఁగఁ జూడక నీవలె
ముదితా! కడుఁగూఁడునీళ్లు మొదలగునెడలన్. 137

వ. అని పెక్కుచందంబులం గూఁతునకుం జెప్పి పయనంబు
సేయుటయును. 138

చ. దళముగఁ గల్వఱేకులతుదన్ దిగజాఱెడుమంచునట్లు కన్
గొలుకుల డిగ్గు నీరు గని గుండె దిగుల్లనఁ దల్లి యిట్లనుం
జెలువను గేలుదమ్ములను జెక్కులునొక్కుచుఁ గౌఁగిలించు
చున్, వెలవెలవాఱు మోముపయి విన్నదనంబు దొలంకు
చుండఁగన్. 139

క. ఉల్లమున వగవనేటికి
నెల్లుండియ పిల్వనంప నేతెంచెదు నా
తల్లివి గద నీతమ్ముఁడు
మల్లికయుం దోడు రాఁగ మది నడలేలా. 140

ఉ. లచ్చియు రూపు వంగడము లావును రాచతికంబు గారవం
బెచ్చుగఁ గల్గి యిజ్జగము నేలెడు పెన్మిటిఁ జెంది తర్మిలిం
బిచ్చిలుసొంపుతోడ నినుఁ బెంచినమచ్చికఁ బాయలేక కా
నొచ్చెము లేదుగా తలఁపనొక్కటియుం గన నీ తెఱంగునన్.

ఆ. అనుచు గారవించి యనుఁగుఁగూఁతును దోడు
కొనుచుఁ జెలులుఁ దాను గొంతవవ్వ
వచ్చి యంత నిల్చి పచ్చలపల్లకి
లోనఁ గొమ్మ నునిచి మేనునిమిరి. 142

క. ఉండు మనుమమ్మ క్రమ్మఱి
పొండను నీచెలులఁ దోడఁబుట్టువులగు నీ
చందుని మూర్కొని నవుపుము
నిండుగఁ దగనుండు నీవు నీపెనిమిటితోన్. 143

క. అని పల్కి కూఁతు రంపినఁ
జనియెన్ శుక్రునిపొలంతి చానలుఁ దానున్
నునుపైఁడిగావి చెఱఁగులఁ
బనుపడియెడి జీనితోడిపల్లకి గదలన్. 144

వ. ఇట్లు గదలుటయు శుక్రుండు వెంట నరిగి యటమున్న
వెడలి వీడువిడిసియున్న యయాతిం గనుంగొని యి
ట్లనియె 145

క. ఏదియు నెఱుఁగదు ప్రోదిన్
బోదునఁ బెరిగినది తేఁడ మొన్నటిదిసుమీ
పైదలి నేరము గలిగినఁ
గాదని తెలుపుదువు గాని కడు నలుగకుమీ. 146

వ. అని యప్పగించి శిరిష్టం జూపి యిట్లనియె. 147

క. చెలువున వృషపర్వుం డను
బలియునిగా రూపుఁబట్టి పసిబిడ్డసుమీ
వలరాచపనులు వెలిగాఁ
గలిగిన సొంపులను నడపఁగాఁ దగు దీనిన్. 148

వ. అని చెప్పి యతండు సేయుగారవంబున సంతసిల్లి. 149

చ. పుడమిని గల్గుతేండ్లు తగఁబూనికఁ గానుకలిచ్చి నిచ్చ నీ
యడుగుల వ్రాలఁగా జగము లన్నియు నేలుచు వెండి
పైఁడియుం, గొడుకులుఁ గూఁతులుం గలిగి గుత్తము లేనిక
పిండు పల్లకీల్,గొడుగులు నివ్వటిల్లఁగను గూరిమితో
మను పెక్కు లేండ్లొగిన్. 150

యయాతి తనపురంబున కేఁగుట.

మ. అని దీవింపుచు శుక్రుఁ డంతటను నెయ్యంబొప్పఁగాఁ
గ్రమ్మఱెం, జనియెన్ రాజును బేరులుం గడిఁదినిస్సానం
బులున్ లోనుగాఁ, గను బెక్కుల్ బలువాయిదంబులు
చెలంగన్ వీడుచేరంగ నం,తను దానం గలవార లెల్లఁ గడఁ
కల్ దైవాఱ నొక్కుమ్మడిన్. 151

క. కలపడగలెత్తి కస్తురి
కలయంపులు చల్లి యాణిగలముత్తెపుము
గ్గులువెట్టి వీదివీదులఁ
గలయంగా మేలుకట్లు గట్టిరి వేడ్కన్. 152

చ. అరు దటుచూడఁగా నమరె నందులఁ గ్రందుగఁ గుంద
నంపుఁ బెన్, గురుజులమీఁద దార్కొనిన క్రొత్తగు పుత్తడి
బొమ్మ లెల్లెడన్, సొరిదిని తేనిసోబనపుసొంపు గనుంగొన

వచ్చినట్టి యచ్చరపుఁబోండ్లచందమునఁ జక్కఁదనంబుల
సొంపు పెంపునన్. 153

సీ. ఎడలేక యుండంగ నిడినతోరణములు
పెల్లు పైఁబడెడు కరుళ్ళు గాఁగఁ
దలుచుగాఁ బెట్టిన తావి ధూపపుఁబొగల్
గుంపులై మెలఁగు మొగుళ్ళు గాఁగ
గములైన కలిమానికముల మేడలు లోనఁ
గలఁగిడాగినయట్టి మలలు గాఁగ
నెల్లప్పుడును బిక్కటిల్లు బేరులమ్రోఁత
రహిమించు తరఁగలరవలి గాఁగ
తే. మేలిపటికంపుగోడలడాలు చాలఁ
బెంపుతోఁ బర్వు తెలినీటిసొంపు గాఁగఁ
బుడమిలోపల వేఱొండుకడలి వోలె
నెసఁగు నవ్వీడు సిరిపుట్టినిల్లు గాఁగ 154

ఉ. మంది గుఱాలు నేనుఁగులు మావుతులున్ దొర లెన్నఁ
బెక్కురై, క్రందుగఁ గూర్మితో నెదురుగాఁ జని పొఁజులు
దీర్పఁ జూచుచుం, గొందఱు ముందటన్ బయిఁడికోలల
వెగ్గళు లెచ్చరింపఁగా,నిందనియామముచేఁ బొదలు నేనుఁగు
నెక్కి మదిం జెలంగుచున్. 155

వ. వీడు చొచ్చి యారాజు రాచవీదిం జనునప్పుడు. 156

ఉ. చూడఁగ నేగుదెంచి కడుఁజుక్కలతోడుత రాయుముత్తై
పున్, మేడలమీఁది కెక్కి యలమేనక గ్రేణియొనర్చు ప్రాయ
పుం, జేడియ లబ్బురం బయిన చెంగలువ ల్తగఁ జల్లి రంద
రున్, వేడుకతోడ రాకలువవిందుపయి న్మదికూర్మి లెచ్చఁ
గన్. 157

క. అంతట నాగసరంబుల
నింతులు తానములు మిగుల హెచ్చించుచు సా
మంతము పరవం బువులు వ
సంతములోనుగను గొనుచుఁ జనుదే మఱియున్. 158

సీ. వేలుపుపూఁబోండ్ల గేలిసేయు నొయ్యారి
చెలువలు తగ వీరమలహారియును
గ్రొక్కాఱుమెఱుఁగు లుక్కున స్రుక్కఁగాఁ జేయు
వెలఁదుల్ బంగారువీణెములు
వలరాజు పెంచినచిలుకలవలెఁ జాల
బెంపొందునెలఁతుకల్ పిల్లఁగ్రోళ్లు
బూఁదీఁగెలో యనఁ బొలుపొందుపడఁతుక
ల్పెల్లుగాఁ బైఁడితప్పెటలు మఱియుఁ
తే. గలిగినవి యెల్ల నేర్పుతోఁ దలిరుఁబోండ్లు
కడఁగి మ్రోయింప హెగ్గడికత్తె లరిది
పైఁడికోలలు పూని వే పదఁ డటంచుఁ
బల్లకీ ముందఱను బరాబరులు సేయ. 159

వ. అరుదెంచి. 160

క. ఆదట నేనుఁగు డిగి తన
పైదలియుం దాను బైఁడిపల్లకముల ము
త్తైదువ లారతు లీఁగాఁ
బ్రోదిం దననగరు సొచ్చెఁ బూనిక మెఱయన్. 161

వ. అనవుడు నటమీఁది తెఱం గెట్లుండె నని యడుగుటయు.

ఉ. లాలసరీగజాంకుశ తలంపులసొంపులతమ్మిచూలి యి
న్నేలయు నింగి పట్టముగ నిండ నమర్చిన నీయసంబుచేఁ

గాలి మెసంగుతేని రొుడికంబును జొక్కులసోయగంబు ము
త్యాలబెడంగు డిగ్గుపడునట్లుగఁ జేసినచాగపుంబలీ 163

క. పొలఁతులకు మేఁటిపగఱకుఁ
దలఁపులలో నుండు చక్కఁదనమునఁ గడుఁ జే
బలువుకడంకల నెన్నం
గలజాణలరాయ మేనుగలవలరాయా. 164

బంధురవృత్తము.—
అని మొన నెదిరెడు బలుపగతుర మూఁ
కను కడలింగని యేనిక పోఁ
జనియెడుఁ ఱఁగు నలతఱిమలచే
తందగఁ ద్రచ్చి మెలంకువ సం
తన గలిగిన గెలుపులసిరి నెలఁతం
దక్కం గైకొని యాయకతో
నెనరుగ నసపుంగలువలసైదో
డ్పెటుగఁ గూర్చిన నేరుపరీ. 165

గద్యము. ఇది శ్రీమదనగోపాలమంత్రప్రసాదలబ్ధసారస్వత సుకవిజనవర్ణనీయవచోవిభవ భావనామాత్యతనూభవ పొన్నికంటివంశ్య తెలగనార్యప్రణీతం బైన యయాతి చరిత్రం బనునచ్చతెనుఁగుకబ్బంబునందుఁ జతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

క. సిరి రాచవేల్పు! కడునీ
వరితనమున నీటిదాల్పు! వలమురిసుడివా
ల్దొరవంటి యొప్పుగల దే
వరజాణ యమీనుఖాన వలపుల తేఁడా. 1

వ. అటమీఁది తెఱంగు వినుం డిట్లు యయాతి దేవయానిం
బెండ్లియై వఱలుసిరులతో నుండునంత నక్కన్నియం దలి
మం బెక్కుడుం దలంచి తలియుంబోఁడ్లు. 2

సీ. నలఁచివైచినఁ జాలనలరుకప్రపుఁదావి
పొలుపొందు నెమ్మేన బుగులుకొనఁగ
వేవలిఁదుఱిమిన విరిసరంబులసొంపు
లలమి కేఁటుల నెల్లనామతింపఁ
దెలివికట్టాణిముత్తెముల పేరులరంగు
కలిమిఁ బాలింప వెన్నెలలు గాయ
వలపులచిఱునవ్వు కలయఁ బూఁజాలుగా
ముద్దుఁజెక్కులమీఁద మొలకలెత్త
తే. మోముఁదామర యింపైనమురువుతోడఁ
జెలువ మగుతియ్యఁదేనియ చేత నమరు
మరుని యాఱవతూపునాఁ బరఁగునట్టి
దేవయానిఁ గనుంగొని ఠీవి మెఱసి. 3

సీ. బంగారుకుండలఁ బగటు నీగబ్బిగు
బ్బలమీఁది కొక మేలు గలుగు నేఁడు
జగడాలఁబగడాలఁ దెగడునీమోవికిఁ
బొలుపైన యొకడాలు గలుగు నేఁడు
మెఱుఁగుచేఁ గ్రొమ్మించుమించు నీమేనికి
నలరింప నొకయింపు గలుగు నేఁడు
తళుక్కులై ముద్దులు గుల్కు నీచెక్కుల
కెలిమిగా నొకసొంపు గలుగు నేఁడు

తే. తాళుకో ప్రొద్దుగ్రుంకినదాఁక ననుచుఁ
బలుకఁ దనలోనికూరిమి బయలుపడఁగ
నీక కన్నుల జంకించి యేమొ గొణుగు
దేవయానిఁ గనుంగొని తెఱవయొకతె. 4

క. కని మది గలిగినతీరున
నిను మగనిన్ వ్రాసికొన్న నిలువుఁబటిమలం
గనుఁగొని యెఱుఁగక పలికిన
ననుఁబోఁడిం గినియఁ దగునె నవలా నీకున్. 5

తే. మగువ యెన్నఁడు సిగ్గున మగనిఁ జూడ
నట్టిగోలవు నిన్నన నగునె యైన
విదియనాఁ డేరుపడకున్నఁ దదియనాఁడు
కానఁబడియెడుపని కింత కనలనేల. 6

వ. అని నగుచుం బలుకునంత. 7

క. అఱిముఱిని గ్రుంకుమలపై
నెఱసంజను గ్రమ్మినట్టి యెరవలి సెగబి

ట్టఱిమినఁ జని వడిఁ గ్రుంకెం
బఱపున ననఁ బ్రొద్దు గ్రుంకెఁ బడమటికడలిన్. 8

వ. అప్పుడు. 9

తే. మెలఁత మగమానికంబుల మేడలోన
నెత్త మాడుద మరు దెమ్ము నీవటంచుఁ
గూర్మిఁ గైదండ యొసఁగి తోడ్కొనుచుఁ బోయి
చనుపకంబుల నొప్పెడు చవికయందు. 10

సీ. పలుకులఁ దేనియ లొలుకఁ గోఱొంకకంబు
చెలఁగి రాఁజేయు రాచిలుకగములు
నలరి వీనులపండువులు గాఁగ వలరాచ
ప్రామినుక్కు లాగినేర్చుపారువములు
నలరులవిలుకాని గెలుపుఁగబ్బంబులఁ
జదివెడుగోరువంకకొదమపదువు
వినఁ గూడ మరునిదే వేరిపైఁ బాటలు
వాడు లేఁబాయంపు బరితములును

తే. గలిగి పూఁదేరు రాయనికొలువు నెలవు
పగిది నొప్పారు పసిఁడియుప్పరిగలోనఁ
గెంపు నెఱమానికంపువాకిటికి వచ్చి
తమ్మికెంపులపలకలతలుపు దిగువ. 11

చ. బొగడలసాన రాచిలుక పుత్తడిపావలు తావిదూపపుం
బొగలు జవాది వంక తెలిముత్తెపుఁజిప్పపసిండిగిండియుం
బగడపుఁగోళ్లమంచము జమల్పఱపుం గపురంపుఁదిన్నె కెం
పుగముల జాలవల్లికయుఁబువ్వులు మించులనిల్వుటద్దముల్.

తే. కలిగి యొప్పారునందు బంగారుకోళ్ల
తూఁగుమంచముపై వేల్పుదొరయ పోలె
సొంపు పెంపున మిక్కిలి సోయగంబు
నలరఁ జెలువొందుచున్న యయాతిఁ జూచి. 13

చ. నడుము వడంక సిబ్బితి గనంబడ విప్పగు గొప్పకప్పు క్రొ
మ్ముడి విడ జాఱ నందియల మ్రోఁతకుఁ దోడుగఁ దమ్మికెం
పు పెం,దొడవులు మ్రోవఁ బయ్యెద చనుంగవ చక్కి
నొకింత చూపఁగా, వడి మగుడంగ నేగు చెలువం గని
నవ్వుచు నింతు లింపురన్. 14

క. ననఁబోఁడి యోరు కూడం
జని కేలు దెమల్చిపట్టి చనునే నీకుం
బెనిమిటిని జూచి క్రమ్మఱఁ
బెనఁగక చను దెమ్మటంచుఁ బేర్కొని తిగువన్. 15

తే. తెఱవ యాకొమ్మకేలు విదిర్చి వైచి
కేలఁ గంబంబు వట్టి జంకించి పెనఁగ
వెలఁది మమ్మేల వెఱ్ఱి నవ్వింప నీకు
బయిటి కెత్తినదివ్వె నీదయిననడక. 16

క. తక్కనకన్నెలవలె నీ
విక్కడ బూటకము సేయ నేటికి నీకున్
మ్రొక్కెద నిఁకఁ బెనఁగకు నా
యక్కపుగద రమ్మటంచు నడుగులఁ బడియెన్. 17

చ. నినిచినసిబ్బితిం దఱిమి నెమ్మదిఁ జేరి మరుండు నొంప నో
ర్వనిపని గట్టిపెట్టి చెలి రమ్మని కేలు దెమల్చి తివ్వఁగాఁ
జనియెఁ బెనంగుచున్మఱియు సన్నల వచ్చెదఁగాని మించి

పా, మ్మని యు బెడంకియు న్నగుడి యంతట నింతట నిల్చి
లాగుచున్. 18

వ. ఇట్లు వచ్చినం దోడ్కొని చని నెచ్చెలి యచ్చెల్వం జూపి
రాజున కిట్లనియె. 19

క. మును పెంతకూర్మి గలిగిన
ననఁబోఁడికి నిట్టి యెడల నానయ తగుఁ గా
వున మగువ తడవు నడిపెం
గనుఁగొనుఁడీ మీర లొండుగాఁ దలఁపకుఁడీ. 20

వ. అని విన్నవించి యామించుఁబోఁడి నా రాజు తేనిపాన్పుఁ
జేర్చె నంత 21

సీ. చిలుకకుఁ జదువు నేఁ జెప్పలే దాయెఁగా
యనుచు వేగిరపడి చనియె నొకతె
నెమ్మి యేమయ్యెనో నేఁ డాట గలపక
యరుగు దెంచితి నని సురిగె నొకతె
యీపరాకున మేఁత యిడనైతిఁ గా ప్రొద్ది
గోరువంక కనుచుఁ బా నరిగె నొకతె
నడ నేర్పలేదాయె ననుపు రాయంచకుఁ
దడవయ్యె ననుచుఁ దాఁ దారె నొకతె
తే. తనదు కనుసన్న చేనికిఁ దలిరుఁబోఁడి
నలముకొమ్మని చూపుచుఁ దలఁగె నొకతె
విడెము దేవైతి వని యొక్క వెలఁదిఁ దిట్టి
పూని యమ్మేడ విలికినిఁ బోయె నొకతె. 22

వ. అంత. 23

క. నను నెఱుఁగనిగోలవు బలె
ననయము ని ట్లనఁగి పెనఁగి యలసితివి గదా
యని మే నంతయు నిమురుచు
ననఁ బోడిఁ గారవించె నన లెత్తుతమిన్. 24

చ. పనుపడుకూర్మి నొక్కొక నెపంబునఁ జెక్కులుఁ గొప్పు
గుబ్బలుం, గనుఁగన యంటి సిబ్బితిఁ దగం దొలఁగించుచుఁ
బాన్పుఁజేర్చి నేర్పునఁ జెలిఁ గౌఁగిటం బొదివి పొందెఁ
గడుం గడు నేద దీర్చుచు, న్ననవిలుకాఁడు సంతసమునం
దనపూనిక యాట కుబ్బుచున్. 25

సీ. పుక్కిళ్ల విడియంబు లక్కపూవపుఁదావిఁ
బొదలెడు సన్నయూర్పులు నెలంగఁ
గౌఁగిళ్ల బిగ్గరఁ గదియించి మేనుల
నిరువుర చేతుల నెలమి నలమఁ
దలిరుపైఁ దెంపులు దాచిన చందాన
మునిపళ్లనొక్కుల మోవు లలరఁ
జెలఁగి పెనంగఁగూర్చిన క్రొవ్విరులు జాఱి
చిక్కైన కొప్పునఁ జిన్నెలమరఁ
తే. గ్రమ్ము చెమరున నొకకొంత గరఁగి నెఱసి
బుగులుకొని జాఱుకస్తురిబొట్టు దనర
నిదురమంపునఁ దగిలి రన్నెలజోడుఁ
బడఁతి యును నంత వలరాచపనుల నలసి. 26

వ. అప్పుడు. 27

చ. తెలతెలవాఱినన్ దొరలదేవర తామరకంటివాతెఱన్
బలుమొన లొత్తి మేల్కొలుపఁ బైదలి గేస్తునిమోము

చెక్కుచే, నలముచుఁ జేతదువ్వలువ నంత మొలకఁ సవ
రించి లేచి తా, నలయక వీడె మిచ్చె నతఁ డప్పటి కప్పనిపైఁ
దలంపిడన్. 28

వ. ఇట్లు వీడెం బొసంగి క్రమ్మఱ నారాచకొమరుకోర్కి దీర్చి
నేర్చుతమి నలరునంత. 29

చ. పెనిమిటి యైన వెన్నుఁ డొగిఁ బ్రేముడి నిచ్చినఁ బుట్టు
గ్రొంకుగ,ట్లను తన రెండుచేతుల నొయారము మీఱఁగ
నేలకొమ్మ దాల్చిన పవడంపుఁజొట్టలుఁగుఁ జిందమునుంబలెఁ
జూడనొప్పె నం,తను దగఁదూర్పునఁ వెనుకఁ దమ్ముల
విందును జందమామయున్. 30

వ. అప్పు డప్పడంతి యొప్పులకుప్ప యగు పసిండి యుప్పరిగ
లోనికిం జని తగుపనులు గావించి యున్నంతం జెలులువచ్చి.

తే. రహిని వలపుల రాయని రాచలచ్చి
కరణి నొకవింత యగుసోయగమున మెఱయు
నిన్నుఁ గనుఁ గొనఁగాఁ గల్గెఁ గన్నులారఁ
గోర్కు లెల్లను మాకుఁ జేకూడె నేఁడు. 32

వ. అని పలుకం గినుకం బలె జంకించు దేవయానిం గని యొక్క
తొయ్యలి యిట్లనియె. 33

సీ. అదలించితివి కొమ్మ నవియే మెఱుంగుఁ బ
యొద జాఱనీకువే యిగురుఁబోఁడి
యొఱుఁగ కన్నది దాని నేల జంకించెదు
వెలఁదిరో యిం కొక్క విడెము సేయు
మఱచి పల్కినది మోముగువ యామెలనాఁగ
మెడఁ బచ్చికస్తురి మెదిచి యలఁదు

నగుచు నన్నది దీని దగుతప్పుఁ జూడక
సందిళ్ళఁ బూయవే గంద మతివ
తే. కనల నేటికి వీడ్వడఁ గప్పుకొన్న
మగని దుప్పటి యిచ్చి రా మగుడ ననిః
నతివ బంగారు వరలోని కరిగి మిగులఁ
బెరుఁగు సిబ్బితిచే గడెఁ బెట్టుకొనియె. 34

తే. ఇట్లు లరలోనఁ జొచ్చిన యిగురుఁబోఁడిఁ
గల్లఁజేసితి మని చాల గారవించి
పిలుచుకొని వచ్చి సకియలు పెంపుసేయ
నలరె నీతివిఁ గొన్నినా ళ్ళరుగునంత. 35

క. వెలవెలఁబాఱె న్మొగ మూ
ర్పులు మిక్కిలి సందడించెఁ బొక్కిలి విరిసెన్
నలుపెక్కెఁ జన్ను మొనలన్
న్నెలకొని యప్పొలికికిని నెలమసలంగన్. 36

చ. కడు బలు పయ్యె నెన్నడుము గ్రందుగ వాచవు లుప్ప
తిల్లె నున్, దోడవులు ప్రేఁకమయ్యె మదిఁ దోఁచెను
గోర్కులు పాటలాటలున్, గుడుపులు నించవయ్యె మఱి
కూర్కులు దప్పియుఁ జాలఁ బుట్టెనె, న్నడలు దడంబడం
దోణఁగె నాతికిఁ దొమ్మిదినెల్లు నిండఁగన్. 37

వ. అంత. 38

లటి నానెలఁతకు యదువనఁ
క. గలిగెం గొమరుండు కలిమికలికికి మరుఁడున్
బలె రూపుసొంపునన్ రా
కలిమియు బలిమియును దనదుకై వడిఁ దోఁపన్. 39

వ. ఇట్లు గలిగిన యక్కొమరుండు పెరుఁగు చున్నయెడ. 40

తే. కలిమిద్రై వాఱ నయ్యింతి గనియె మఱియు
నలరి దుర్వాసుఁడను రాచకలువ తేని
గట్టుదొరపట్టి కూరిమిగడలుకొనఁగ
నాలుమొగములు గలిగిన యతనిబలెను. 41

యయాతి పుష్పవనమున కేగుట.

వ. ఇవ్విధంబునం బెడిదంపుఁ గడిమిమగఁటిమినిం గడు నమరు కొమరులం గాంచి మించిన సిరులం గొఱలు దేవయానిం జూచి శర్మిష్ఠ తనలోన. 42

క. పెనిమిటినిఁ జెంది కొడుకులఁ
గన మగువలు గోరు టెందుఁ గల దటువలెనే
పెనిమిటినిఁ జెంది కొడుకులఁ
గనియెను గదె దేవయాని కణఁకెట్టిదియో. 43

క. ఏమనుకొనఁగల దిఁక నే
గోమున రాకాసితేనిసూఁతురఁగా నే
నోములు నోఁచితినో యీ
బాములఁ బడవలసె ననుచుఁ బనువుచునుండన. 44

క. అంతట నొకనాఁ డింతులు
సంతసమునఁ గొల్వఁ బైఁడిజగ్గిలెపైఁ జే
మంతులనూడువులో విరి
కొంతపువే ల్పనఁగ రాజు కొలువున్నయెడన్. 45

మ. కుసుమం బద్దిన వల్పెపయ్యెదచెఱంగు న్మంగలం జెక్కి వె
క్కసమై యొప్పెడు గబ్బిగుబ్బచనుప్రేఁకం బానఁగా లేక కా
నసియాడ న్మొలనూలిగంట లొగిమ్రోయం గొమ్మ యొక్కర్తు

వచ్చి సుమాళంబున మ్రొక్కి కాను కొసఁగెం జెంగల్వ
లాతేనికిన్. 46

ఉ. ఆవిరులట్లొసంగి కడునర్మిలితోడుతఁ గొమ్మమోమునం
దావికి వ్రాలుతుమ్మెదలఁ దాఁ బలుమాఱును జోఁపుకొంచు
నే, దేవరతోఁటఁ గాచుపాలఁతి న్వీను మచ్చుట సొంపు
మీఱు ప్రాఁదీవెలు విన్నవింపఁ జనుదెంచితి నిచ్చటి కంచు
ని ట్లనున్. 47

మ. సురపొన్నల్కలిగొట్లుచిందుగలుకర్జూరంబులబ్బెందలు
న్గురువెందల్పొగడల్మొగళ్లువిరుగల్గోరంటలున్సంపెఁగ
ల్గరుగుల్జిన్నులుదాడినిమ్మలుమొదల్గామ్రాఁకులొక్కమ్మడి
న్వీరులంగన్నులపండువైతనరెడిన్వోంచేసిచూడందగున్. 48

క. అని విన్నవించుపలుకులు
విని సంతసమొప్ప రాజు వెలఁదుకలెల్ల
న్మనువడి యాడిగములతోఁ
జనుదేరం గదలి తోఁటచక్కికి నరిగెన్. 49

తే. ఇట్టు లరిగినరాజుతో నేగుదెంచు
కొమ్మ లెల్లను బూవులుగోయఁ గడఁగి
మొత్తములు గూడుకొనుచు నువ్వెత్తుగాఁగఁ
గడలమ్రాకుల వేత్వేరఁ గ్రమ్ముకొనఁగ. 50

సీ. కొమ్మ యీపొన్నపూగుత్తు లంటితివేని
గొమరైనసీగబ్బిగుబ్బలాన
చెలువ యీమానిలేఁజిగు రంటితేని నె
త్తావినింపొందు నీమోవియాన

వెలఁది యీపూఁదీవియల నంటితేని ను
న్దొడవులతోడి నీయొడలియౌని
కలికి యీకొలనిలోఁ గలువలంటితివేని
గడునొప్పు నీవాలుఁగన్నులౌన
తే. యతివ యీమెట్టదామర లంటితేని
నొడివి చాలెద నేను నీయడుగులౌన
యనుచుఁ బూఁబోఁడ్లనెల్లఁ దా నానవెట్టి
తోఁటతొయ్యలి యారాజుతోడ ననియె. 51

ఉ. వన్నెగ మీఁదబ్రాఁకి దిగవ్రాలెడు తీవలచేత నొప్పెడుం
బొన్నలు తేఁడ చూచితివె పూలబెడంగున నాల్గువంకలం
జెన్నుగ వ్రేలుచున్ జడలచేఁ గడుమీఱుచుఁ బెక్కు
రూపులౌ, క్రొన్నెలఁదాల్పువేలుపులొకో యని చూపఱు
చూచి మెచ్చఁగన్. 52

క. బలువగుసొంపున వ్రేఁగగు
తలిరులచే మావిగములు తద్దయు మించె
న్వలరాయనితామరకెం
పులమేడలు వోలెఁ జిల్కబోదల కిరవై. 53

చ. పరువములైనక్రొవ్విరులఁ బాయక కెంపగు దాడినిష్మలం
దిరముగఁ గ్రమ్మునట్టి పువుఁదేనియ లానఁగ వచ్చి క్రమ్మఱన్
దిరుగుచుఁ జల్పులైనమగతేఁటులు మీఱెడు తేఁడచూచితే
విరివిలుకాఁడొనర్చువలవేలిమిమంటలపైఁ బొగల్వలెన్. 54

క. పనసలు కెమ్మోకలఁ దగుఁ
గనుఁగొనఁగా గాడ్పుబల్మిఁ గారఁకు పెక

ల్చినచోటఁ గ్రమ్మునెత్తురు
లనఁ జూపఱమదులకెల్ల నబ్బుర మొదవన్. 55

చ. అరుదుగఁ బువ్వుఁదేనె కడుపారఁగఁ గ్రోలుడు నన్నుచూ
పినం, బరువున దవ్వుగా నెగసి పాదిరిమీఁదికి మాటి
మాటికిం, దిరిగెడుతుమ్మెద ల్వలపుదేవర పచ్చలమేడయెక్కి
య,చ్చెరువుగఁ దుంటవింట వడిఁ జిమ్మెడు కస్తురియుం
డలో యనన్. 56

తే. సన్నగరువలిఁ దొడిమలు సారె సడలి
పొగడక్రిందట రాలినపువ్వు లమరెఁ
దెరువరులమీఁదికినుఁక వేగిరమె రాఁగఁ
దొరుఁగుమరుతేజిసెలవులనురువు లనఁగ. 57

క. కంగొదవఁగఁ బూచిన యా
ముంగలిసంపెంగ లవిగొ మొగి నామని దాఁ
బొంగుచుఁ బఱపించిన మరు
బంగారుగుడారు లనఁగఁ బరఁగెడుఁ గంటే. 58

ఉ. అల్లవె కోయిల ల్చిగురుటాకునునంజుడు నంజి నల్గడం
ద్రుళ్లెడునామతోఁ దెరువరుల్ దమయుల్కుడు విన్న
గుండియల్, జల్లని త్రెళ్లఁ గన్నులను జాజు దగ న్వల
రాచబూతపుం,బిల్లులువోలె నచ్చకటి మేనులచాయలుబీతు
కొల్పఁగన్. 59

తే. పడఁతి యీలాగు విన్నవింపంగ వినుచు
నరుగుదేరంగ నంతట నలరుఁదేనె
కాల్వలోఁ గొన్న లేమావిగములనడుమ
మెఱయు పొదరింటిలోన శర్మిష్ఠ దనరి. 60

తే. అడుగుఁదామర లాకకొవ్వ తొడలమీఁదఁ
జూఁచి పూఁబాన్పుపై నొక్కసకియ మేన
నత్తమిలి మోఁపుతానికి నలము తేంట్లఁ
జూచి నెత్తమ్మికొవ్విరిఁ జోఁపుకొనుచు. 61

క. గరగరికనుండి రెండవ
మరుఁడుం బలె వచ్చు తేనిమైపొల్పు మదిఁ
బొరిపొరిఁ గలఁగఁగఁ గూరిమి
కర మెలమిఁ మొలకలెత్తఁ గనుఁగొని తనలోఁ 62

శా. ఈరా వేలుపుతేఁడు తా మగఁడుగా నేనోముల నోఁ
చెనో, కా రాకాసులయొజ్జకూఁతు రనుచుఁ గార్కొన్న
కోర్కుల్ మదిఁ, జెరల్ వేట్టఁగ లోనఁ బూవిలుతుఁడుం
బ్రేరేపఁగా నంతటం, జేరం గాఁ జనుదెంచు రాజుఁ గని
లేచెం బాన్పుపై డిగ్గుచుఁ. 63

ఆ. ఇట్లు లేచి తేని కెదురేగి తనచేతి
కమ్మదమ్మిఁ గూర్మిఁ గానుకిచ్చి
కౌఁదలఁ దనరు కెంపుఁదోడవుల కెంజాయ
నిక్కఁ బుడమిఁ జాఁగి మ్రొక్కె నపుడు. 64

వ. ఇట్లు మ్రొక్కి తేని నమ్ముద్దియ గద్దెపైనుంచి తద్దయు నుద్దవిడి నతనిమీఁదితమకంబు గమకంబై పర్వ నతని మదియుఁ దనపయిం దగులుటం దెలిసి కలికి చిలుకలు గులుకు కిలకిల కులుకులు దొలఁకు నెలపొలుపుల నెలవుకొలుపు పలువలు కులు బెళుక మెలఁకువ నయ్యయాతి కిట్లనియె. 65

క. విను నన్నేలిన నెలఁతకుఁ
చెనిమిటివైనపుడె నాకుఁ జెనిమిటి వగుదె

ట్లన నాలుఁ గొడుకు వరవుడు
సనునవి పాయనివి చదువులందును వినవె. 66

క. అదిగాన దేవయానిన్
మదిఁ గైకొనినట్ల నన్ను మన్ననమీఱం
గొదలేక యుండ నేలుము
వదలక వలతేనిబారి వడిఁ బడకుండన్ 67

తే. అనుడుఁ దొయ్యలి కిట్లను నయ్యయాతి
కొమ్మ నిను నిచ్చునాఁడు శుక్రుండు నాకు
నప్పగించుచు నొక్కటి యానతిచ్చెఁ
బడక వెలిగాఁగ దీనిని నడుపు మనుచు 68

వ. అని పలికి యతనియానతికి వెఱచి మిగుల నమ్మగువపయిం
దగిలినతనమది మగిడించి నగరికిం జనియె నంత శర్మిష్ఠ
మరుబారికి లోనై. 69

ఉ. చెక్కిటఁ జెయ్యిచేర్చి సెగచిం దెడియూర్పుల వేఁడిమోవి కాఁ
బొక్కఁగఁ గంటినీటి తెలిబొట్లు చనుంగవ మీఁద రాలతేఁ
డిక్కడి కేలవచ్చె నను నేటికి నెవ్వగ పాలుచేసె నే
నెక్కడ నివ్విరాలి దరియింతుఁ దలంచఁగ మించు కాఁకలన్.

సీ. తావులు నెఱసి యేతావులు నిండంగఁ
బొదిలి యిమ్మాకులు పూయనేల
పూచెఁ బో యీతోఁట గాచు తామరకంటి
పోయి విన్నపముఁ దాఁ జేయనేలఁ
జేసెఁబో యిది గుఱిచేసి యారావేల్పు
తెఱవలు గొల్వ నేతెరనేల

యేతెంచెఁబో వేడ్క నింతయుఁ గనిపోక
చెలువుఁ డియ్యెడకు వేంచేయనేల
తే. కోరి వేంచేసెఁబో లోని గుట్టు విడిచి
మించుకూరిమి నేనె పైకొంచు వేడఁ
గొసరి డాసిన నతఁ డియ్యకొనక చనఁగ
వలపు బలియించుకొని యిట్లు కలఁగనేల. 71

క. అనుచు న్మిక్కిలి మదిలో
ననలెత్తెడు కోర్కెచేత నలఁగుచుఁ జెలులె
ల్లను జేరి వేఁడుకొనినం
గినియుచు విడె మొల్ల కారగింపక వగతోఁ. 72

లయగ్రాహి.
అంచ యొలబోద నడపించ కలచిల్క
జదివించక నెమల్కదను నెంచఁ దగఁగానా
డించకొగిఁ బారువపుటించు గులుకుబ్బి
న దలంచక జవాది మెయినించక ననల్ గో
యించక కురుల్ విరులనించి జడనీటు సవ
రించకవిజె మొరయించక కొలంకుల్
గాంచక తలంగి కడు నించువిలుకానిసెగ
ముంచుకొని వేఁడిమి గలంచుమది నుండెన్. 73

మ. జిగిమై సొంపును దమ్మిమై మఱుఁగు రాచెంగల్వ చేకత్తి
యున్, సిగపూ మొగ్గలతామెతుల్ చిగురు కాసెం జెక్కనం
జాలఁ బోఁ,ల్పగు నున్ గేదఁగి రేకువంకియునుఁ జాయల్
మీఱఁగాఁ బుష్పవతిఁ, గెగు దెం దావలరాచయొంటరి కడుం
గేడింపుచుం జిమ్మినన్. 74

ఉ. కన్నులనీరు గ్రుక్కుకొని కాఁకలమైఁ వెగలంగ గుత్తపుఁ
జన్నుల మీఁదిముత్తియఁపుజాయలు వేఱొకజాడ గాఁగనె
క్కొన్నవి గాలిచేఁ దలఁకు కూరిమి నెచ్చెలిఁ జూచి విన్ననై
కన్నియలందఱుం దమకుఁ గన్నుల నీరొలుకం గలంగుచున్.

క. కంటిరె చెలువలు వాలుం
గంటిని బూవింటిదంట కాఁకలు తనమై
నంటిన నోర్వక పొరలెడి
వింటిరె చలిపనులు సేయువెర విఁక వలయున్. 76

రగడ. అని పల్కి చెలు లంత నలరుఁదేనియవాకఁ
గనుఁ గ్రోవులలోని కప్రపంటుల మోక
నడుమఁ జెన్నొందు పొన్నలలోన లేమావి
కడనొప్పు గొజ్జంగికమ్మక్రొవ్విరితావి
తిలకించు నెలగాల తిన్నెమీఁదటఁ జాలఁ
బొలుపొందు మంచికప్పురపుఁబల్కుల మేడఁ
గావించి యందుఁ జెంగల్వరేకులు నించి
యావెలందుకఁ దెచ్చి యందుపైఁ దగనుంచి
మంచిగందము మేన మాటిమాటికిఁ బూసి
మించుముత్తెపుసరుల్ మెడక్రిందుగా వేసి
తమ్మిమొగ్గలు దెచ్చి తలగడల్ గాఁ బెట్టి
క్రమ్ముకో లేఁదూండ్లు కడియముల్గాఁ జుట్టి
కరమొప్పు చీనిచెంగావి వల్వెముగప్పి
విరులతేనులఁ జాలవెలఁది మీఁదను విప్పి
తలిరాకుఁ దగ వెట్ట దమ్ములం గీలించి
పలుమాఱు మూఁగికొని పైదలిని లాలించి

చలిపనుల్ గావింప జాలిమానుట లేక
బలియంగ లోగి యప్పడంతు లెల్లను మూఁక
లగుచుం దాళిగజాల దక్కటా యీకొమ్మ
వగ గ్రాఁగుచున్న దెవ్వరు మాన్పఁగలరమ్మ
యనుచు నెమ్మగిఁ దాల్మి యలరించుకొని చేరి
ననవిల్తు దూఱ నందఱు మనంబునఁ గోరి. 77

ఉపాలంభనములు.

చ. వలపుల రాయ యిచ్చిగురువాతెఱకొమ్మ నలంచు ఔల్ల న
ప్పొలసులబోనపుందొరకుఁ బుట్టిన గాదిలిసూఁతురంచునో
సొలయక యాఁడుదానిఁ దెగఁజూచిన రోయరె నిన్ను
నయ్యయో, తెలియవు నీకుఁ దంద్రిపగతీఱునె దీనిఁ గలంచి
నంతటన్. 78

క. పగచాటదు నీయెడ న
ట్లగుట యెఱింగియును బలియునామ కతన ని
మ్మగువం జెనకెద వి...
తగునే వలరాజ దానిఁ దలపోయవుగా. 79

ఉ. వలపుల రాజ నీవు దళవాయుల జాబిలి చిల్కతేజి తూ
పులు నవలెంచ విల్ చెఱకు పొందుగఁ దేఁటులు నారి
బొందడీ, తలి రెలమావి యంపపొది తారెడు తెమ్మెర
చుట్ట మిట్టి నీ, కలవడు ఔట్లు మొక్కలపుటందము లబ్బెర
మెంచి చూచినన్. 80

సీ. నిగిడి తెర్వరుల గుండెలు జల్లురనఁ బేర్చి
పెళపెళనార్చు కోవెలకుఁదోడు

పలుకు పల్కునను నింగలఁపు వేఁడిమి చిల్క-
గలకిలల్ గుల్కు చిల్కలకుఁదోడు
మొనసి మేనులు చుఱుక్కని పొక్కఁగా దూఱి
మెఱుముచు విసరు తెమ్మెఱకుఁదోడు
వీనులఁ గ్రొవ్వాఁడి వేఁడిసూదులు సొన్పు
లాగున మ్రోయు తేంట్లకునుదోడు
తే సీవు పగవాఁడవుం బలె నెలఁతమీఁద
సెగలు వెదచల్లు వెన్నెలల్ దగులవైచి
నెగులు సేయంగ నీకును దగునె యకట
చనదె యిఁకనైనఁ జెలినోమఁ జందమామ. 81

వ. అని వలరాయనిం గలువరాయనిం దూఱి పలికి యచ్చెలువలు వెండియుఁ జలువలు గావింపం దలంచినం జూచి యాచిగురుఁబోఁడి మెల్లన నిట్లనియె. 82

క. కడలేనిజాలి యొక్కెడ
గడపట్టును వట్టిచల్వ గావించెద రీ
యడియాస లేల యింకను
విడువుఁడు నామీఁదికూర్మి వెలఁదుక లెల్లన్. 83

వ. అని పల్కునెడ. 84

తే. సకియయ క్కెల్లఁ దడియఁగా జాఱి నెఱయు
చున్నకన్నీళ్లు మిక్కిలి నొనరెఁ జూడ
నలిగి వలరాయఁ డేసిన యలరుఁదూపు
లపుడు దాఁకినమంట చల్లార్చునట్లు. 85

క. ఈ దగునో కావో యని
కూడన్ హత్తించునట్ల జోటియడుగులం

జేడియ లొత్తిరి కెంజిగు
రోడకు నాయక్క తాళ్ళు మొక్కం తనుచున్. 86

మ. దళ మై మించు విరాలికాఁకల గడుం దాళంగఁ బూఁ
బోఁడి మై, కలయం జల్లిన కప్పురం బమరె నీఁకఁ రేసి
పూవింటివాఁ, డలుకం బల్మఱుఁ దూపుఁ గ్రొవ్విరుల నే
య్యఁ, రాలుపుప్పొళ్లనుం, బలె నెత్తావులుఁ జల్వలోని
మిసుముల్ పైపైఁ గడుం బర్వఁగన్. 87

తే. ఇంతి యొక్కడ నీడేత దిట్టజాలి
నక్కటా యని మేనెల్ల నలమి నిమిరి
కడిఁది తమ్ములనవ్వేడు కన్నుదోయి
నెలఁత యొక్కతె తేట పన్నీటఁ దుడిచె. 88

వ. ఇత్తెఱంగునం జెలువ లెల్లం జలిపనులు చేయుచుండి రంత
నక్కడ యయాతియుశర్మిష్ఠం జూచినయది మొదలు తన
మది బొదలువలరాచవేఁడిమివాఁడిమిం బొక్కుచు నొక్క
యెడఁ జూడం గూడిన మేడలో నేకతంబున నుండి
తనలోన. 89

సీ. ఆకొమ్మ వేనలి యడుగుఁదమ్ములు నొసల్
చిఱునొడల్ బొమలును మెఱుఁగుఁదొడలు
కన్నులు పిఱుఁదు మొగంబు నెన్నడుము లేఁ
జెక్కుళ్ళుఁ బొక్కిలి చెవులు నారు
తెలినవ్వు గబ్బిగుబ్బలు మోవి వొడయుఁ బ
ల్వరుస చేతులు ప్రేళ్ళు వాఁడిగోళ్ళుఁ
బలుమఱుఁ దేనియ లొలుకుపల్కులు చెన్ను
మించుల గేరునెమ్మేనియొఱపుఁ

తే. దగిలి మదిలోన నిలిచి యొంతయుఁ గలంప
నావిదఁ బలుమాఱుఁ దలఁపుచు నుస్సురనుచు
మోసపోయితి నంచును మోము వాంచి
చెయ్యి చెక్కిటఁ జేర్చి తాఁ జిన్నఁబోయి. 90

వ. అంతకంతకు వింతయై యొంతయుం బలియు వలరాచకాఁక
వ్రేఁకంబునం బ్రొద్దు గడపుచున్నంత. 91

సీ. అలమి నెమ్మది నున్న యతివ లేనవ్వుచే
బలె నొడలెల్ల వెల్వెలుకఁ బాఱె
నాచాన పైరంగు లను తేనెసోనచేఁ
దిలకించె ననఁ గోర్కి తీఁగె సాఁగె
నానెలంతుక మొగం బనునిండునెల తెల్వి
బలెఁ గన్నుఁదమ్ములు సొలవఁ దొణఁగె
నాలేమచనుగొండ లానలేమినిఁ బోలె
సాఁగి నిట్టూర్పులు సందడించెఁ
తే. బూని తనలోన నిల్చిన పొలఁతి నెపుడు
మఱి తలంపేమియును లేక మదికి మగుడ
నిగుడుచూపులఁ గనుఁగొంచు జగము రిత్త
చూపులనె చూచు మరుమరుల్ సోఁకికలప. 92

క. తనమదిలోపల రాఁజెడు
ననవిల్తునికాఁకచేత నలినలి యగుచుఁ
మునుకొన్న సెగల కోర్వక
నును బొన్నున నున్న రాజునుం గని చెల్వల్ 93

క. తాలిమి గలరాజగుటం
దాళుచు నున్నాఁడుగాక తర మగునా యీ

జాలింబడఁగా నిప్పులు
రాలెడు మైకాఁక నిల్వరా దెవ్వరికిన్. 94

క. ఈరాజున కిపుడుగ నొక
తీరునఁ గావించి సేదఁ దీర్పమి దగునా
మోరుచునా మైసెగలకుఁ
జేరఁగ రా దనుచు నెడము సేయందగునే. 95

వ. అని పలికి. 96

క. సింగారపుఁదోఁటకుఁ జని
చెంగల్వల కొలనిపొంత జిన్నలకడ సం
పంగియల నడిమి యనఁటుల
చెంగట లేమావిదండ సేమంతులలోన్. 97

సీ. గందంపుఁబోడిమై చి గట్టించి యందుపై
నెలరాలఁగట్టిన నెలవుచందుఁ
గల్వరేకులమిద్దెఁ గావించి యాచుట్టు
కురువేరుదడిగట్టి విరుల తేనెఁ
బూసి ముత్యాల కీలొత్తుబొమ్మలు లేఁదూఁడు
జిమ్మనగ్రోవులఁ జిమ్మ నెగయు
పన్నీట జొబ్బిల్లు పచ్చకప్రపుఁదీనె
మీఁదఁ బుప్పొడిరవ పాదుకొల్పి
తే. గడితపడునట్టి వెన్నెలకళుకు లమర
మెఱయు వడగండ్లబొమ్మల మేటిపగలు
చూచియుం బలె గరఁగఁగఁ జొదుకువనరు
నందుమీఁదటఁ దెచ్చి యయాతి నునిచి. 98

తే. మించు కార్చిచ్చు నేత నడంచఁబోవు
తెగువ నారాజుపైసెగల్ దీర్చఁబూని
చలువ లొనరింప సమకట్టి చెలువ లెల్లఁ
గదిసి యమ్మేటిమేని కాఁకలకు గాక. 99

సీ. పొరవారనిండఁ గప్పురముప్పతిల్లెడు
విరిసరుల్ కొప్పులఁ గరముఁజెరివి
చినుఁగని యనఁటిలేఁజిగురు గుబ్బలమీఁద
గదియంగఁజేర్చి పయ్యెద లొనర్చి
జిలుఁగుఁజేలలమీఁదఁ జెంగల్వవిరిరేకు
లెలమిగాఁ గూర్చి యింపలరఁ గట్టి
గములుగా నెలసూడిగములుగాఁ జేతులఁ
దలముగాఁ దూండ్లు గుత్తములు చేసి
తే. మఱియు నందఱుఁ దమ్మునేమఱకవచ్చి
తెఱవ లెల్లను మిగుల వాతెఱలువాడ
విరులతేనియనించి వావిరిని గంద
మసలుగావించి మేనుల నలఁదుకొనుచు. 100

సీ. కురులలోఁ గదియంగఁ గ్రొత్తపుప్పొడిఁ దెచ్చి
మేదించి నించెను మెలఁత యొకతె
యువముగా వట్టివేళ్ళడనొప్ప పూదెన
యొడలిమీఁదను జల్లె నువిద యొకతె
చేలరేఁగి యసుఁకైన సిరిగంధమున ముంచి
విరులవీచోపుల విసరె నొకతె
పదనిచ్చి పచ్చికప్రంబునఁ గావించి
కడియముల్ దొడిగెను గలికి యొకతె

తే. కలయఁ బన్నీటఁ దడిపిన తలిరుఁ దెచ్చి
యడుగుఁదమ్ముల నొత్తెఁ దొయ్యలి యొకర్తుఁ
చాల చెల్వగు నాణిముత్యాలపేరు
లతనియక్కునఁ గీలించె నతివియోర్తు. 101

క. అప్పుడు తేనికి నలఁదిన
కప్పురపుం గందమలరెఁ గస్తురియు బలెం
గప్పారుచాయలం దగి
ముప్పిరిగొను మేనికాఁక ముంచుకొనంగన్. 102

క. చెలు లందఱు నీకరణిం
బలుదెఱఁగులఁ గలుగు చలువపను లొనరింపన్
వలరాచకాఁక మిక్కిలి
తలచూపి యొకింతయైనఁ దరలక బలియన్. 103

లయవిభాతి:—
చెలువ లొనరించుబలుచలువలకుఁ బైనలము
కలువలకుఁ దేఁటులను తులువలకు లేఁబూ
ములుకులకు రాచిలుక పలుకులకుఁ దెమ్మెరల
బెళుకులకుఁ గ్రొన్ననల తళుకులకు నెమ్మే
యలపులకుఁ బారువపు సొలపులకుఁ గ్రమ్ముకొను
తలఁపులకు ముమ్మరపు వలపులకుఁ దెల్వె
న్నెలలకును గొమ్మగనుకలలకును జెంతఁదగు
మలలకును గోర్కులను వలలకును లోఁగున్ 104

వ. ఇట్లు వలరాచ సెగల మిగుల నొగులు రాజుం గని పగలం
దగిలి మగువ లిట్లనిరి. 105

క. మరుఁడా యెవ్వరి తోడం
బురుడా వడివేడివాఁడి పూదూఁపులవే
మరు డాసి నొంప నక్కట
యొరుఁడా యీ రాజు నీకు నోగిఁ దలఁపంగన్. 106

క. వలరాయా వేఁడిన నీ
తలరాయా యించుకైనఁ దలఁపవు మదిలోఁ
గలరా యీరాజున కెన
కొలరా నేలయ్య తిట్టుకుడువఁగ నీకున్. 107

వ. అని పల్కునంత 108

శా. ఆసంబెట్టి మరుండు నొంప వగతో నానేలతేఁ డిమ్మెయిం
గాసిం బొందఁగఁ జూడలే కరుగు వీఁక న్బ్రొద్దు వేఁగ్రుం
కినం, బానెఁ జక్కవ లిర్లుచాలబలిసెఁ బైఁ జందురుం
డొప్పుగాఁ, గానెఁ వెన్నెల పిండి చల్లిన కడంకం గల్వ
పూపందు వై. 109

వ. అప్పుడు. 110

క. వెడవిల్తుఁ డలరుపంటను
గడువడి విరిదూపు లేర్చి కదియింపుచు న
ప్పుడఁతిఁ రాచందురునిం
గుడియెడమల నేసియేసి కోయని యార్చెన్. 111

తే. అందు శర్మిష్ఠ మిక్కిలి యలముకొనుచు
మించు వెన్నెలవేఁడిచే మేనువాక్క
బుప్వఁ బానుపుమీఁదటఁ బొరలి పొరలి
వలఁపురాయని చేఁతచేఁ దెలివి దఱిగి. 112

చ. వెడవెడఁ గన్ను మూయుఁ బలవించుఁ గనుంగవ లిచ్చి రా
జనక్, విడువఁగఁ బాడియే యను గనింగని యేచెదు మేని
వేఁడి నే, మిడుకఁగ నీకు నాఁడుకొల మేలటవే యను నల్గి
పోవ నా, యెడ నొకనేరమైనఁ గలదే యను నన్నిటఁ
జూడవే యనున్. 113

వ. ఇట్లు పలికి మరునిపూములుకుల కులుకు నక్కలికిం గ్రమ్ము
కొని క్రమ్మఱ ముమ్మరంబగు తెమ్మలు గావింపం గొమ్మలు
గడంగి. 114

సీ. అతివ మిక్కిలి తూలె నాలసింపఁగ నేల
చల్లఁగాఁ బన్నీరు చల్లరమ్మ
చేడియ మైసెగ న్వాడె నీచిగురాకు
పరువంపుఁ గ్రొవ్విరుల్ పఱవరమ్మ
పొలఁతికి నివముగాఁ బూఁదేనెలో ముంచి
విరులవీచోపులు వీవరమ్మ
నెలఁతకు గొజ్జంగినీట మేదించిన
యలరు కప్రము మేన నలఁదరమ్మ

తే. తెరలుచున్నవి తొంటిముత్తెములు దిగిచి
క్రొత్తలుగఁ దెచ్చి పాలిండ్లఁ గూర్పరమ్మ
మరునివేఁడిమి యెంతయు మలసెనమ్మ
వెలఁదికడుసోలె నేమి గావింతమమ్మ. 115

తే. అనుచు వేవచ్చి చలిపను లొనరఁజేసి
యలసి వేగింపఁ జాలక యతివ లెల్లఁ
గన్నుఁదమ్ములు మోడ్ప నక్కలికి యంతఁ
దనదుదండకు రాజు రాఁ దలఁచి లేచి. 116

క. వడిఁగేలువట్టుకొనినన్
విడువిడుమని పోవునట్టి వెరవైనను వెం
బడినేగెడు తలఁపున గ్రొ
మ్ముడి యొఃచేఁ దుడుముకొనుచు మోమలరంగన్. 117

సీ. వేఁడిమి వెదచల్లు వెన్నెలవడకునై
చెయ్యి మోమున మాటుచేసికొనుచు
నుడికినట్లున్న పుప్పొడి మెట్టఁగాఁ బొక్కు
నడుగుఁదమ్ములు కేలనలముకొనుచు
గట్టులవలె నొప్పు కపురంపుఁదిప్పలఁ
గడునెక్కి నిట్టూర్పు విడిచికొనుచుఁ
జిలువలవలె నడుగుల యడుగునఁ బడు
నెలదీఁగియల ద్రొక్కి యులికిపడుచుఁ
తే. బూని తెకతెకమనియెడు పువ్వుఁదేనె
యొడలిపైఁ గాఱి చుఱ్ఱన నూఁదికొనుచు
నాలిగాడుపు సోఁకినఁ గిలుకొన్న
సెగకుఁ జిగురాకు మేనిపైఁ జేర్చుకొనుచు. 118

క. మరుఁ డార్చి పోకుపో కని
విరిదూపులఁ గదుముకొనుచు వెదనేయంగా
నరిగి పొదరింటికడ వా
విరిఁ జెలి తనుఁ బ్రోచుతేని వెదకుచు నుండెన్. 119

వ. అంత నక్కడ. 120

ఉ. వేనలిక్రొవ్విరుల్ దొరఁగ వీనులఁ గమ్మలడాలు పర్వఁగాఁ
గౌనసి యాడఁగాఁ గలికికన్నుల చూపువిరాలిఁ గొల్పఁగా

మేను తళుక్కనన్ మెఱయ మించును బోలె నెలంత వచ్చిక
న్నాన యయాతిపుట్టు నడియాసల దిగ్గన లేచి యిట్లనున్.

క. మగువా యిచ్చోనిట్టిది
నగవా సెగపాలుచేసి నను నేఁచంగాఁ
దగవా యొఱపున నీకుం
దగువాఁడను గానె యనుచుఁ దహతహఁ జనుచోన్.

సీ. కడుమించు ననఁటినున్గంబముల్ తొయ్యాలి
తొడలంచుఁ బలుమాఱుఁ దడవిచూచు
జిగిమీఱు మావికెంజిగురాకు పూఁబోఁడి
మోవియంచును ఒంటిమొనఁ దవర్చుఁ
బొలుపైన జిగినొప్పు నలరుగుత్తులఁ గొమ్మ
గబ్బిగుబ్బలటంచుఁ గౌఁగిలించు
మెట్టదామర లింతి మెట్టదమ్ములటంచుఁ
దక్కను మని సాఁగి మ్రొక్కఁబోవుఁ
తే. జిలికి తేనియ లొలుకంగఁ గలవరించుఁ
గలికి చిలుకలపలుకులు కలికియెలుఁగు
లనుచు వేమాఱుఁ జెవియొగ్గి యాలకించుఁ
గుండెజల్లన నేమేమొ కొసరిపలుకు. 123

వ. మఱియును. 124

చ. చెలువట నిల్చినట్లయినఁ జేతులఁ జన్గవ యప్పళించు వే
నలి తగదువ్వ మోముగను నవ్వఁబిఱుందునఁ గేలమర్చుఁ
జెక్కిలిపుణుకున్ గవుంగిటనుఁ గీల్కొలుపున్ బిగియించి
యంతలోఁ, దెలియు నయోయనున్ మగుడఁ దివ్వఁగఁబోవు
నెఱుంగుఁ గ్రమ్మఱన్. 125

తే. అరిగి యాచందమునను నెయ్యంబెలర్పఁ
గౌఁగిలింపుచుఁ గూరిమి గదిసి తేనె
మోవియానుచుఁ జెక్కిలి ముద్దువెట్టు
కొనుచు లోలోనఁ గన్నీళ్లు గ్రుక్కుకొనుచు. 126

వ. చనిచని యచ్చటికిం దనయట్లు మున్న వచ్చియున్న శర్మిష్ఠం
గాంచి. 127

క. మరుఁడు తమి రేఁచఁగా ద
గ్గరి యంతట మిగులఁ జెలఁగు కాఁకలచే నొం
డొరులం గౌఁగిటఁ జేర్చుచుఁ
బరికింపుచుఁ గల్ల యనుచుఁ బాయుచు మగుడన్. 128

క. కదియుచుఁ బాయుచుఁ గ్రమ్మఱఁ
గదియుచుఁ బాయుచును మిగుల గరకరితోఁ బూఁ
బొదరింటిలోనికిం జని
వదలుచు దిగజాఱు జిలుఁగువల్వలతోడన్. 129

చ. మునుపుగ నాలిగాడ్పు వడిముంద రెఱింగియు రాల్పనొప్పు
క్రొన్ననల యరంగుపై నలరి నవ్వుచు వాతెఱలాని యా
నుచున్, దనివోక క్రిందుమీఁదగుచుఁ దార్చి కవుంగిటం
జేర్చుచుం గడుం, బెనఁగిరి చిల్కతేజిదొరబీరము వాఱఁగ
వార లిద్దఱున్. 130

క. ఈచందమునం దగ వల
రాచపనుల్ దీర్చికొనుచు రహిమీఱంగా
నాచెల్వయు రాజును మది
నీచెయ్వులు నిక్కమనుచు నెఱిఁగిరి తమలోన్. 131

వ. చెలువుఁడు మిక్కిలిం దెలివిఁజెందముకన్న నెలంతయొక్క చే
వలువ చెఱంగువట్టికొని వావిరిఁ దక్కినచేల చన్నులం
దలముచు మోముదమ్మితనయక్కునఁజేర్చ నెఱింగి ఱేఁడు వే
నలి దగఁబట్టి యొత్తుటయునవ్వుచుఁ బెన్మిటిఁదేల్చెనింపులన్.

వ ఇట్లు వలరాచకలయికల బలియికలసొలపువలపులు గొలుపు
తలంపుల నబ్బలియుండునుం జెల్వయు నలరుచున్నంత. 133

చ. చెలువలు మేలుకాంచి తమచెంగట రాజును గాన కయ్య
యో, నెలకొను కాఁకకోరువక నేఁడెటువోయెనో మించి
కాయు వెన్నెలవడదాఁకి పూఁబొదల నీడకు నేగెనో
మావిచూచెనో, కలువలవిందుఁ గన్గొనెనో కాఁగినక్రొవ్విరి
తేనె మెట్టెనో. 134

క. మానముంకఱ మిన్నొరిదిన్
వనరంగాఁ దగునె వెఱ్ఱివారమె యకటా
పనిపూని తేనివెనకం
జనవలదే యంచు నొక్కజవరాలు పడిన్. 135

గీ. అతని చొప్పునఁ జనుదేర నటకమున్ను
వెడలి చనుదెంచి శరిష్ఠ వెదకఁ దలఁచి
యున్న పూఁబోఁడి యలరి యయ్యువిదఁ గాంచి
తమనెలంతుకయంచు నెంతయుఁ దలంచి. 136

క. ఒక్కతెవు నిటకువత్తురె
యక్కట రే యొండలోన నడుగుం దమ్ముల్
పొక్కఁగఁ జెఱుతవె నిన్నుం
జెక్కలిగొట్టంగ నేమి సేయుదుఁ దల్లీ. 137

క. మింటిసికవేల్పు మిక్కిలి
కంటిసెకన్ నొచ్చి పుట్టుగానక సోఁకున్
వెంటఁబడి మరుఁడు వాలుం
గంటీ రాఁదగునె యెంతగండము గడచెన్. 138

వ. అనుటయు నక్కొమ్మ యిట్లనియె. 139

క. అమ్మా నిన్నేలిననీయ
మ్ముద్దియఁగాను బుషమినసము దలిర్పన్
ద్రిమ్మరు యయాతియుడిగపుఁ
గొమ్మన్ మారాజు మరుఁడు గొల్పువిరాలిర్పన్. 140

క. బడలినఁ గని మేమెల్లం
గడుఁజల్వలుచేసి యలసి కనుమోడ్చిన నె
క్కుడికిం బోయెనొ యడుగీ
యెడకుం బొదరింటిదాఁక నేతెంచె ననన్. 141

క. విని యక్కొమ్మయు దానికిఁ
దనరాకయు నట్లచెప్పి తలిరుంబోఁడీ
మన మిప్పొదవెదుకుదమా
యన విని శర్మిష్ఠ లేచి యరుదెంచుటయున్. 142

చ. వలువనిజాలిఁ బెట్టి కడవారిబలె న్నెనరుం దలంప క
ప్పొలఁతుల నందఱున్ని దురపుచ్చి హళాహళిగాఁగ నొంచున
వ్వెలపుల రాజుగూర్ప నిటవచ్చి పెనంగితి తేని గూడి యో
మెలఁతుక మార్తుచేఁ దగిన మిన్నతి గొంట గదమ్మ నేరుపుల్.

తే. అనుడుఁ గన్నుల జంకించి యతివమీఁద
లేని వాకయల్క యప్పుడే పూని పల్క

నలరుఁబోఁడిఁ గనుంగొని యయ్యయాతి
యుడగపుంగొమ్మ నవ్వుచుఁ బడఁతిఁ జూచి. 144

క. మొగముం బోలిన యంతనె
పగఁ గొండలమీఁదఁ జాలఁ బదిలంబుగ నీ
తొగఱేకొమరుల నునిచితి
మగువా నినుఁ జెనకఁదరమె మాబోఁటులకున్. 145

తే. అనిన మోమూరవంచి యయ్యలరుఁబోఁడి
తనదుపయ్యెద యొక్కింత తలఁగఁ జూచి
సిగ్గుచే నిండునెలసొచ్చు చిన్ని మెఱపుఁ
బోలెఁ బూఁబొదసొచ్చె మైపొలుపుదనర. 146

తే. ఇట్లు పొదసొచ్చి రాజుతో నెసకమెసఁగ
నరమరలులేని వలపుల నవఁగి పెనఁగి
యలసి చాలించి మఱియు నయ్యలరుఁబోఁడి
చిట్టకంబులు సేయుచుఁ జెలఁగునంత. 147

క. తలఁపులు సమకూఱెం దగ
వెలితేమియు లేక యింక వేంచేయుఁ దగున్
దెలతెలవాఱె నటంచును
నెలఁతుక లెఱిఁగింప లేచి నెరవగు వేడ్కన్. 148

చ. చెదరినముంగురుల్ నగవుచిందెడు మోములుఁ జిట్లు గండ-
ముల్, పెదవులకెంపులున్ నుదుటఁ జేరినకప్రము సొల్పుఁ
జూపులున్, నిదురలులేమిఁ గన్గొనలనిండిన జాజు లెలర్వ
చుండఁ గాఁ, బొదరిలువెల్లి వచ్చె వలపుల్ దగ నింతియు
రాచవేల్పుతోన్. 149

లయగ్రాహి.—

ఇప్పగిది వచ్చి చెలి చిప్పిలుతమిఁ దగిలి
చెప్పఁదగుకోరికలు గప్పుకొనుచుండన్
గొప్పలగు పుష్పాదుల తిప్పలను గ్రొన్నల
కుప్పలను జెన్నలరు నిప్పలనుజాలన్
దెప్పరముగానిడినకప్పురపు దిన్నెఁదగి
యుప్పరములైన విరిచప్పరములందున్
ముప్పిరిగొనం దనిపె నప్పువులవింటిదొర
నప్పుడు యయాతి తనచొప్పు గొనియాడన్. 150

చ. వలపులతేఁడు సేయుకొదవం బడ కెంతయు రాజు మీఁట
లో,నలరుచుఁ జూడ వచ్చినన నంతటఁ బుట్టుగు గట్టుమీఁ
దటన్, దెలివిదలిర్పఁ దామరలదేవర తోఁచిన తేఁడుఁ
గొప్పయున్, సొలపులతోడుతన్ నగరుఁ జొచ్చిరి లోపలి
దిడ్డిత్రోవచేన్. 151

క. ఇది రే యిదిపగ లనుచున్
మది నెఱుఁగక చాలఁబొదలు మరుపోడుములన్
సదమద మగుచుండిరి య
మ్ముదితయు రాతేఁడుఁ గూర్మి ముంచుకొనంగన్. 152

ఆ. సరవితోడ నంత శర్మిష్ఠయందు య
యాతి గాంచె ద్రుహ్యుననునిఁ బూరు
దారు నెదిగి పుడమిలో రాజులెల్లను
గొలువఁ దమరు తండ్రిఁ గొలుతు రెపుడు. 153

వ. ఇట్లు యయాతి దేవయానియందు యదువును దుర్వసుం

డును ననువారి నిర్వరను శర్మిష్ఠయందు ద్రుహ్యుండును
ననుండును బూరుండును ననువారిమువ్వురం గాంచి. 154

సీ. మునుకొన్న బీతుతో మొనసి వేల్పులతేడు
తనసొమ్ము లెల్ల నప్పనము లిడఁగఁ
దమకుఁగల్గిన యట్టితమిఁ జూపి కిన్నరుల్
దండిపాటకుల చందమునఁ గొల్వఁ
బేరోలగంబున్నఁ జేర్చు కైపులతోడ
నచ్చర పూఁబోఁడు లరుగుదేర
తముఁ గావు మనుచు సంద్రముల యావల నేలు
నేలతేండ్లెల్లఁ గానికలు వనుప
తే. యదువు దుర్వసుఁడును ద్రుహ్యుఁ డల్లపూరుఁ
డెపుడు నెనలేని కూర్మితో హెచ్చి పొదలి
నేమ మగు తీవిఁ దనయానలో మెలంగఁ
గడిమితోడ యయాతి యిప్పుడమి నేలె. 155

సీ. ఈకబ్బ మర్మిలి నెవ్వారు చదివిన
విన్నను వ్రాసిన నెన్నఁదగిన
విడిముడిచేఁ బొంగి వెడియుఁ బైఁడియు
ద్రవ్వితండముగాఁగఁ దవిలిమెఱసి
కొడుకులుఁ గోడండ్రుఁ గూఁతులు మనుమలు
మనుమరాండ్రును మేలిమగువ పిండు
పాఁడియుఁ బంటయుఁ బల్లకీ లేనుఁగుల్
సాలలగుఱ్ఱముల్ చాలఁగలిగి
తే. ప్రొద్దు కల్వలతేఁడును బుడమి మిన్ను
బలెను దిరమైన యునికిచేఁ జెలఁగి యోగి

పెంపు వేల్పులరాయనిసొంపు నొనర
మనుచు నుండును తవరుసేమముల నెపుడు. 156

చ. బవరపువేఁటలోఁ బొదలి పైకొని వేరపుఁబుల్గుమూఁకఁగ్రై
దువయనుచోఁపుఁగోల నెగఁదోలుచునొప్పెడు రాయపక్షి
సా,ళువుఁ డిభరాముశౌ తలఁపులోఁ గడుమెచ్చి యొసంగు
మన్ననం,దవిలి యసంబు లెల్లెడలఁ దార్క్ష్యనఁ జేసిన రాచ
జాబిలీ. 157

క. పెనఁకువ నందఱు జగములఁ
గొనియాడఁగఁ గోరినట్టి కోరిక లొందువఁ
మనుకుతుబుశాహు కూరిమి
గని సిరులొందెడు నమీనుఖానా జాణా. 158

మణిగణనికరము —
కలువలచెలి సెగకనుగలిగిన య
బ్బలియుని బలుకుల పడఁతుకఁ దెలిగ్రొ
త్తలకుల వలమురి నసమున నగుచుఁ
బలువునఁ దగు విడుపరితనపు బలీ. 159

గద్య. ఇది శ్రీమదన గోపాలమంత్ర వరప్రసాదలబ్ధ సారస్వత
సుకవిజనహితవచో వైభవ భావనామాత్య తనూభవసా
జన్యవినయధుర్య పొన్నికంటి తెలగనార్య ప్రణీతంబైన
యయాతిచరిత్రం బను నచ్చతెనుఁగుఁ గబ్బంబునందు
సర్వంబును బంచమాశ్వాసము.

సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1930.

తప్పొప్పులపట్టిక.

పు.	బంతి.	తప్పు.	ఒప్పు.
2	20	చీఁకటినెల	చీఁకటినెల్ల
6	7	కందుఁ దలంచు	కందు నవల్చు
11	12	గట్నంబె	గట్నంబు
12	7	నెఱపుట నే	నెఱపుల నే
15	13	మార్తులాహేండ్ల	మార్తురాహేండ్ల
20	11	గెందామార	గందామర
25	24	ముతాలసోరనమ్యులు	ముత్యాలసోరనములు
27	17	దీఁగెలపండు	దీఁగెలపెంపు
	19	నిరుకుఁబోర	నిఱుకుబోర
	23	వెలగపంపు	వెలఁగపంపు
29	13	ఁకట్లు	ఁకట్ల
	15	వేటవలలు	తేఁటివలలు
39	17	ఱేఁడలుక	ఱేఁడలుక
43	12	నగరు వేగిన	నగరు లేగిన
44	1	బాలుం	ఁబాలుం
	3	తె వెయుం	తెలెయుం
	4	దఱదఁగఁ	దరువఁగఁ
49	20	లోపలి	లోపల
	22	పల్ల	పిల్ల
50	6	కరమరుతై	కరమరుదై
51	5-6	రుజ్జాతా	మజ్జా తా
57	22	నిమైన	నిమ్మైన
59	3	యిలమాళి	యలమాళి
	17	నగర	పరగ
	21	బలుకు	పలుకు
63	9	బ, బల్లిద	బ, ల్లిద
64	3	దొడపు	దొడవు
65	13	దదలి	దవవి
67	7	పుడసిలించి	పుడిసిలించి
75	13	ఓలవిడి	ఓలలిడి

పు.	బంతి.	తప్పు.	ఒప్పు.
83	10	సీనడికి	పీసడికి
86	23	వెల్పుల	వేల్పుల
87	6	పిలుకుదూరి	పిలుకుమారి
	14	పెనుదీపు	పెనుదీవు
	22	కలుదోసంబున	కలుదోసంబును
90	13	లోపుల	లోవుల
91	14	టదీనకు	టదినీకు
95	13	వేగుం	లేగుం
	14	రాచవదువు	రాచపదువు
	23	లేవపాతర	తీవపాతర
97	18	మొదలెడు	మెదలెడు
98	6	సీట	సీటు
109	Footnote	నీరజపుత్రు	నీరజమిత్రు
112	4	వ్రాలి	వాలి
113	17	చల్లల	చల్లన
118	15	గజములు	జగములు
135	22	విలికిని	వెలికిని
136	6	గనుఁగన	గనుఁగవ
141	20	దిరుగుచుఁజల్వు	దిరుగుచుఁజాల్వు
144	21,22	నేలఁజేసె	నేలచేసె
145	17	రించకవీణె	రించకయవీణె
149	21	వోఁడయుం	మెడయుం
153	4	నతివి	నతివ
155	1	లిచ్చిరా	విచ్చిరా
157	10	ఒంటి	బంటి
159	20	వత్తురె	వత్తువె
160	9	విరాలిర్పక	విరాలిక
160	6-7	అమ్మానిన్నేలినసీ య	అమ్మానేనిన్నేలిన యమ్ముద్దియ
161		చతుర్థాశ్వాసము	పంచమాశ్వాసము

ఆంధ్ర గ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
చ్చ తెనుగు రామాయణము, శుద్ధప్రతి ...	1	4
డిటో కాలికోబైండు ...	1	10
ధ్యాత్మరామాయణము, క్రొత్తకూర్పు ...	1	8
నంతునిఛందము, ఛందోదర్పణము ...	0	14
నిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము ...	0	8
ప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారి విమర్శతో నున్నది ...	2	8
ంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతము) ...	0	4
ంజనేయదండకము, హనుమద్దండకము ...	0	2
ంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది ...	5	8
డిటో రెండుసంపుటములు ...	7	8
డిటో మూడుసంపుటములు ...	9	0

మదాంధ్రభారతము-పద్యకావ్యము—

అనేకవ్రాతప్రతుల సహాయమున చిరకాలమునుండి సంపూర్ణపరిశ్రమముతోఁ బరిష్కరింపఁబడినది. మేలుకాగితములపై స్పష్టముగ అచ్చొత్తించి మంచి కాలికోబైండు చేయఁబడియున్నది.

7 సంపుటముల ప్రతి ...	14	0
3 సంపుటముల ప్రతి ...	13	0
ది, సభాపర్వములుగల సంపుటము ...	2	0
రణ్యపర్వము ,, ...	2	0
రాటోద్యోగపర్వములు ,, ...	2	0
ష్మద్రోణపర్వములు ,, ...	2	0
శల్యసౌప్తిక స్త్రీపర్వములు ...	2	0
ంతిపర్వము ...	2	0

		ప్రతి 1-కి రూ.	అ.
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము	...	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	5	8
యుద్ధపంచకము స్త్రీపర్వము	...	3	12
శాంతిసప్తకము ,,	...	3	12
ఆదిపర్వముమాత్రము, పెద్దచ్చు, చిన్నసైజు	...	1	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిది		0	8
ఆనందరంగరాట్ఛందము, కాలికోబైండు	...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్యస్మృతితీర్థ జనమంచి శేషాద్రిశర్మకృతము, 3 సంపుటములు	...	12	0
డిటో 7 సంపుటములు	...	14	0
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రభాషార్ణవము	...	0	12
,, కాలికోబైండు	...	1	2
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	...	0	12
డిటో కాలికోబైండు	...	1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	8
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు గిల్టుబైండు	...	2	0
ఉత్తరహరివంశము, నాచనసోమనాథకృతము	...	1	8
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవిది	...	0	6
కవికర్ణరసాయనము (మాంధాతచరిత్ర)	...	1	8
డిటో మేలుప్రతి కాలికో	...	1	14
కళాపూర్ణోదయము, దళసరికాగితములు	...	2	4
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు	...	1	8
డిటో కాలికోబైండు	...	1	12

		ప్రతి 1-కి రూ.	అ.
కుచేలోపాఖ్యానము, సటీక (భాగవతము)	...	0	4
డిటో గట్టుప్రభుకృతము	...	0	6
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము	...	0	8
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0	6
డిటో కాలికోబైండు	...	0	8
గరుడాచలము. యక్షగానము, పెద్దచ్చు	...	0	2
గోపీనాధరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలిసొంపు; పీఠిక అతివిపులము	...	7	8
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు ప్రథమభాగము	...	1	4
డిటో రెండవభాగము, సాధారణప్రతి	...	1	6
డిటో మేలుప్రతి గ్లేజు కాకితములది	...	1	10
చెన్నబసవపురాణము, పావకవికృతము	...	1	2
ఛందోదర్పణము, (అనంతునిఛందము)	...	0	14
జైమినిభారతము, అశ్వమేధపర్వము	...	1	0
డిటో కాలికోబైండు	...	1	6
తెనుఁగుసమస్యలు	...	0	2
దశకుమారచరిత్రము. పద్యకావ్యము, కేతనకవికృతము	...	1	8
డిటో కాలికోబైండు	...	1	12
దశావతారచరిత్ర, నూతనముద్రితము	...	2	0
దశరాపద్యములు	...	0	2
నరసభూపాలీయము, అట్టబైండు	...	0	10
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు	...	0	6
నలచరిత్ర, ద్విపద	...	0	14
నిర్వచనోత్తరరామాయణము, మేలుప్రతి	...	1	0
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	...	0	6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...	0	4
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	...	0	4

	ప్రతి 1-కి రూ.	అ.
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రగడ, క్రొత్తకూర్పు ...	1	6
డిటో కాలికోబైండు ...	1	5
పంచతంత్రము, నారాయణకృతము ...	0	12
డిటో కాలికోబైండు ...	1	2
డిటో వేంకటనాథరాజకవికృతము ...	1	4
డిటో కాలికోబైండు ...	1	10
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	10
పారిజాతాపహరణము, చిన్నసైజు, క్రొత్తకూర్పు ...	0	8
బసవపురాణము, పిడుపర్తి సోమనాథ ప్రణీతము ...	2	4
బ్రహ్మోత్తరఖండము, శ్రీధరమల్లె వేంకటరామకవి ...	1	0
భాస్కరరామాయణము, చక్కని క్రొత్తకూర్పు ...	4	0
భోగినీదండకము, బమ్మెరపోతనకవి ...	0	1
భోజరాజీయము, అనంతామాత్యకృతము ...	1	2
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
మొల్లరామాయణము, చిన్నసైజు, పెద్దక్షరములు ...	0	10
డిటో కాలికోబైండు ...	0	14
రసికజనమనోభిరామము, కూచిమంచితిమ్మకవి ...	0	12
డిటో కాలికోబైండు ...	1	0
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనికూర్పు ...	2	8
డిటో మేలుప్రతి ...	3	0
రంగరాయచరిత్రము, దిట్టకవి నారాయణకవిప్రణీతము ...	0	8
డిటో కాలికోబైండు ...	0	12
రత్నపరీక్ష, సాంధ్రతాత్పర్యము ...	0	3
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	2	0
రాజశేఖరవిలాసము. కూచిమంచి తిమ్మకవి ...	0	8
డిటో కాలికో ...	0	12

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.